LGTV
# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్
ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,241 | పేజీలు -12 | బుధరం -01 - జులై - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

## గ్రీస్‌లో భారత యూపీఐ సేవలు..
## వాణిజ్య బంధం బలోపేతమే లక్ష్యం




- గ్రీస్‌లో అధికారికంగా ప్రారంభమైన యూపీఐ సేవలు
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో ఏథెన్స్‌లో ప్రత్యక్ష ప్రదర్శన
- తక్కువ ఖర్చుతో తక్షణమే నగదు బదిలీ చేసుకునే వెసులుబాటు

## ఓటు పోతే ప్రభుత్వ పథకాలూ పోవచ్చు..

- 'సర్'పై డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు
- ఓటు హక్కు కోల్పోవద్దని డీకే శివకుమార్ సూచన
- ఓటు లేకపోతే పథకాలపై ప్రభావం ఉంటుందని హెచ్చరిక
- కర్ణాటకలో మంగళవారం నుంచి ప్రత్యేక ఓటరు సవరణ ప్రారంభం
- జులై 29 వరకు ఇంటింటి సర్వే
- అక్టోబర్ 7న తుది ఓటరు జాబితా విడుదల



అమరావతి: ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియపై కర్ణాటక సీఎం డి.కె.శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో 'సర్' ప్రారంభమైన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని మిగతా 2 లో

## ఫడ్నవిస్ ను కలిసిన పవన్ కల్యాణ్..
## రెండు ఆడ పులులు ఇచ్చేందుకు అంగీకారం

**ఏపీకి రెండు ఆడ పులులు ఇచ్చేందుకు ఫడ్నవిస్ ప్రభుత్వం అంగీకరించిందని వెల్లడి**

- తూర్పు కనుమల్లో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్న పవన్
- ఫడ్నవిస్‌కు ధన్యవాదాలు తెలిపిన పవన్



అమరావతి: ప్రస్తుతం ముంబైలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... మహారాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా 2 లో

## కాంగ్రెస్ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారు

**ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ చేసి చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కునేలకు రాయాలి**

- సభల పేరిట కాంగ్రెస్ నేతలు నాటకాలు ఆడుతున్నారు
- ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగసభా?
- రూ.కోట్ల ఖర్చును ఆదా చేసి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం దక్కేది



హైదరాబాద్: రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట మిగతా 2 లో

## దేశాలు గనుక స్టాక్స్ అయితే.. నేను కళ్లు మూసుకుని ఇండియానే కొంటా: యూఎస్ సెనేటర్




- ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌పై స్టీవ్ డైన్స్ ప్రశంస
- అయితే ఇరుదేశాల సంబంధాలు 30 ఏళ్ల కనిష్ఠానికి పడిపోయాయన్న డెమోక్రాట్ నేత రో ఖన్నా
- ట్రంప్ ప్రభుత్వ చర్యలకు, సెనెటర్ ప్రశంసలకు మధ్య కనిపిస్తున్న వైరుధ్యాలు




## తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు: హరీశ్ రావు

- సిగాచి పరిశ్రమలో 54 మంది కార్మికులు సజీవదహనమైన ఘటనను గుర్తు చేసుకున్న హరీశ్
- 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నా రేవంత్ రెడ్డి రాలేదని విమర్శ
- మృతి చెందిన కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు




## జోరందుకోనున్న వర్షాలు
## విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు..

- సముద్ర తీర ప్రాంతాల్లో హై అలర్ట్!
- దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల విస్తరణ
- ఏకకాలంలో రెండు అల్పపీడన ద్రోణులు
- పశ్చిమ తీరంలో భారీ వర్షాలు
- పలు రాష్ట్రాలకు అత్యవసర హెచ్చరికలు
- జులై మొదటి వారంలో తీవ్రతరం

# 30 నెలల్లో రైతు సంక్షేమానికి రూ.1.75 లక్షల కోట్ల వ్యయం వెచ్చించ్చాం

**-- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

గచ్చిబౌలిలోని శిల్పకళా వేదికలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి




అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 నెలల కాలంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాలకు రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియను ప్రారంభించామన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని వ్యవసాయ రంగాన్ని మిగతా 10 లో

## తిరుమలకు పోటెత్తిన భక్తులు...
## శ్రీవారి హుండీకి భారీ ఆదాయం

- తిరుమల శ్రీవారికి నిన్న రూ.5.63 కోట్ల హుండీ ఆదాయం




- స్వామివారిని దర్శించుకున్న 95,498 మంది భక్తులు
- సర్వదర్శనానికి సుమారు 10 నుంచి 12 గంటల సమయం
- 21 కంపార్ట్‌మెంట్లలో దర్శనం కోసం వేచి ఉన్న యాత్రికులు




## విశాఖలో ఘనంగా గిరిజన వర్సిటీ స్నాతకోత్సవం...

- రాష్ట్రపతికి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్
- విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- 373 మంది విద్యార్థులకు పట్టాలు, 13 మందికి స్వర్ణ పతకాలు
- పాల్గొన్న కేంద్ర మంత్రి ప్రధాన్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత
- రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, స్పీకర్, మంత్రులు



## రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు కు శుభాకాంక్షలు తెలిపిన లోకల్ గైడ్ రిపోర్టర్ దయాకర్ ..

హైదరాబాద్ (లోకల్ గైడ్ ): తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ( చీఫ్ సెక్రటరీ ) గా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజు కు లోకల్ గైడ్ దిన పత్రిక సచివాలయం రిపోర్టర్ దయాకర్ పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం చీఫ్ సెక్రటరీ కార్యాలయానికి వెళ్లిన రిపోర్టర్ దయాకర్ మర్యాద పూర్వకంగా చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజును కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

# వాతావరణం అనుకూలిస్తే.. జులై తొలి వారంలో రైతు ఆశీర్వాద సభ

**రైతుభరోసా నిధుల పంపిణీ పూర్తయిన అనంతరం త్వరలో 'రైతు ఆశీర్వాద సభ'**

- ★ రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని సీఎం సభను వాయిదా వేశాం
- ★ పదేళ్లు అధికారంలో ఉండి వ్యవస్థలను నాశనం చేసి.. అందినకాడికి దోచుకున్నారు
- ★ ధనిక రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పులోకి నెట్టారు. ఫోన్లు ట్యాప్ చేసి స్వేచ్ఛకు భంగం కలిగించారు.



హైదరాబాద్: తీవ్ర వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లా చింతకాని మండలం మత్కేపల్లిలో మంగళవారం నిర్వహించ తలపెట్టిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేసినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆయన సభ, పార్కింగ్ ప్రాంతాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ దివాకర, సీపీ సునీల్‌దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ, అంతకుముందు మిగతా 2 లో

### తిరుమలకు పోటెత్తిన భక్తులు...

## శ్రీవారి హుండీకి భారీ ఆదాయం

తిరుపతి: తిరుమల శ్రీవారికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా భారీ ఆదాయం లభించింది. సోమవారం ఒక్కరోజే శ్రీవారి హుండీకి రూ.5.63 కోట్ల ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. నిన్న శ్రీవారిని మొత్తం 95,498 మంది భక్తులు దర్శించుకున్నారు. తిరుమల గిరులపై భక్తుల రద్దీ కొనసాగుతోంది. ప్రస్తుతం 21 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని టీటీడీ తెలిపింది. వారాంతం ముగిసినా రద్దీ తగ్గకపోవడంతో కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. సోమవారం నాడు 30,231 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. టీటీడీ నిన్న మొత్తం 4.34 లక్షల లడ్డూ ప్రసాదాలను విక్రయించింది. అదేవిధంగా, 2.58 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించగా, 3,172 మందికి వైద్య సేవలు అందజేశారు.

## సీఎం విజయ్ కీలక నిర్ణయం..
## తమిళనాడులో ఇక అన్నీ ఏసీ బస్సులే

తమిళనాడు: తమిళనాడులో ఇకపై ప్రభుత్వం కొనుగోలు చేసే కొత్త బస్సులన్నీ ఎయిర్ కండిషనింగ్ సౌకర్యంతోనే ఉండనున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి విజయ్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విజయ్ తమిళన్ పార్థిబన్ తెలిపారు. ప్రజలు సౌకర్యంగా ప్రయాణించేలా ప్రజారవాణా వ్యవస్థను ఆధునికీకరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పార్థిబన్ తెలిపారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం చేరాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. ప్రతి కొత్త బస్సులో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు ఉండాలని, ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రయాణించే అవకాశం కల్పించాలని సూచించినట్లు వెల్లడించారు. ఇటీవల విజయ్ ప్రభుత్వ బస్సులో ప్రయాణించిన విషయం తెలిసిందే. ఇటీవలే ముఖ్యమంత్రి విజయ్ 300 కొత్త ప్రభుత్వ బస్సులను ప్రారంభించారు. రూ.127.21 కోట్ల వ్యయంతో వీటిని కొనుగోలు చేశారు. ఇందులో 164 డీజిల్ బస్సులు, 136 బీఎస్-6 ప్రమాణాలకు అనుగుణంగా తయారైన సీఎన్‌జీ బస్సులు ఉన్నాయి. ప్రజారవాణాను మరింత ఆధునికంగా మార్చడంతో పాటు ప్రతి ప్రాంతానికి మెరుగైన బస్సు సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

## విశాఖలో ఘనంగా గిరిజన వర్సిటీ స్నాతకోత్సవం...

అమరావతి: విశాఖపట్నంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ) తొలి స్నాతకోత్సవం మంగళవారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. మొత్తం 373 మంది డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 13 మంది విద్యార్థులకు స్వర్ణ పతకాలను బహూకరించారు. ఈ స్నాతకోత్సవంలో రాష్ట్రపతితో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. వీరితో పాటు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కట్టమణి, రిజిస్ట్రార్ జితేంద్ర మోహన్ తదితరులు హాజరయ్యారు. అంతకుముందు, ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, అనిత ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు. "రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి విశాఖపట్నంలో స్వాగతం పలకడం గౌరవంగా భావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన మీకు హృదయపూర్వక స్వాగతం" అని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## జోరందుకోనున్న వర్షాలు
## విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు..

ఢిల్లీ: దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు ఊపందుకున్నాయి. వాతావరణ వ్యవస్థలో ఏర్పడిన రెండు అనుకూల పరిస్థితుల కారణంగా రానున్న రోజుల్లో దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. జులై మొదటి వారంలో ఈ వర్షాల తీవ్రత మరింత పెరగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాస్త్రవేత్తల సమాచారం ప్రకారం.. ప్రస్తుతం దేశంలో రెండు వేర్వేరు అల్పపీడన ద్రోణులు క్రియాశీలకంగా ఉన్నాయి. అందులో మొదటిది గుజరాత్ తీరం నుంచి కేరళ తీరం వరకు పశ్చిమ తీరప్రాంతం వెంబడి విస్తరించి ఉంది. దీని ప్రభావంతో అరేబియా సముద్రం నుంచి వీస్తున్న బలమైన గాలులు పశ్చిమ తీరప్రాంత రాష్ట్రాలలో భారీ వర్షాలకు కారణమవుతున్నాయి. ఇక రెండోది రాజస్థాన్ నుంచి ఈశాన్య బంగాళాఖాతాన్ని దాటుతూ దేశంలోని మధ్య, తూర్పు ప్రాంతాల గుండా వెళ్తోంది. ఈ రెండు వ్యవస్థల కలయిక వల్ల దేశవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా పెరగనుంది. ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో కొంకణ్ తీరం, గోవా, కర్ణాటక సముద్ర తీర ప్రాంతాలతో పాటు కేరళలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ప్రాంతాలకు ఇప్పటికే అత్యవసర (రెడ్), ముందస్తు (ఆరెంజ్) హెచ్చరికలను జారీ చేశారు. అలాగే జులై 1 నుంచి 4వ తేదీల మధ్య మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా తదితర మధ్య భారత ప్రాంతాలలో కూడా విస్తారంగా వర్షాలు కురుస్తాయని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్‌లతో పాటు పశ్చిమ బెంగాల్, సిక్కింలలో రాబోయే మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయవ్య భారతంలోని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలలో కూడా రుతుపవనాల కదలికలు మెరుగయ్యాయని, అక్కడ కూడా వర్షాలు ఊపందుకుంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## గ్రీస్‌లో భారత యూపీఐ సేవలు..
## వాణిజ్య బంధం బలోపేతమే లక్ష్యం

ఢిల్లీ: భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ 'యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్' (యూపీఐ) తన ప్రపంచవ్యాప్త విస్తరణలో మరో కీలక మైలురాయిని చేరుకుంది. తాజాగా యూరప్ దేశమైన గ్రీస్‌లో యూపీఐ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. ఏథెన్స్‌లోని యూరోబ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూపీఐ ద్వారా లావాదేవీని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. గ్రీస్‌లో యూపీఐ సేవలు అందుబాటులోకి రావడంతో అర్హులైన వినియోగదారులు తక్షణమే, అత్యంత సురక్షితంగా నగదు బదిలీ చేసుకోవచ్చని తెలిపారు. సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే లావాదేవీల ఖర్చు దాదాపు నామమాత్రంగా ఉంటుందని ఆయన వివరించారు. సరిహద్దులు దాటి విలువను సృష్టించడం, ఉమ్మడి వృద్ధి కోసం భాగస్వామ్యాలను పెంపొందించడం లక్ష్యంగా సాంకేతిక పరిష్కారాలను నిర్మించాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు ప్రపంచవ్యాప్తంగా యూపీఐకి లభిస్తున్న ఆదరణ నిదర్శనమని గోయల్ తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. తన గ్రీస్ పర్యటనలో భాగంగా గోయల్ యూరోబ్యాంక్ సీఈఓ ఫోకియోన్ కరావియాస్‌తో సమావేశమయ్యారు. భారత్-గ్రీస్ ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించడంపై ఫలవంతమైన చర్చలు జరిపారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని గ్రీక్ వ్యాపారవేత్తలను ప్రోత్సహించిన ఆయన, గ్రీస్‌లో తయారీ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో సహకారానికి ఉన్న అవకాశాలను అన్వేషించారు. యూరోబ్యాంక్, ఎన్‌ఐపీఎల్ భాగస్వామ్యంతో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఫెయిర్‌ఫాక్స్ డిజిటల్ సర్వీసెస్ సీఈఓ సంజయ్ తుగ్నైత్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు పీయూష్ గోయల్ గ్రీస్ డిప్యూటీ విదేశాంగ మంత్రి హ్యారీ థియోహారిస్‌తో కలిసి 'ఇండియా-గ్రీస్ బిజినెస్ ఫోరమ్'లో ప్రసంగించారు. భారతదేశ అద్భుతమైన వృద్ధి, బలమైన స్థూల ఆర్థిక పునాదులు గ్రీస్‌కు అపూర్వమైన అవకాశాలను అందిస్తున్నాయని ఆయన నొక్కిచెప్పారు. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సహకారంలో కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కీలక రంగాల్లో కలిసి పనిచేసేందుకు అపారమైన అవకాశాలున్నాయని భారత కంపెనీలతో చేతులు కలపాలని గ్రీక్ వ్యాపార వర్గాలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య బలమైన వ్యాపార సంబంధాలకు, ఉమ్మడి శ్రేయస్సుకు మార్గం సుగమం చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో
## 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు

హైదరాబాద్: తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో కూలి కోసం వలస వచ్చిన 54 మంది పేద కార్మికులు సజీవదహనమైన ఘోర ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ వైఫల్యం, సిగాచి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. ఘటన జరిగిన రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఉన్నా 20 కి.మీ దూరంలోని ఘటన స్థలానికి సీఎం రేవంత్ రాకపోవడం, బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవకపోవడం హృదయవిదారకమన్నారు. విమర్శలు రావడంతో మరుసటి రోజు వచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మృతదేహాల సాక్షిగా ప్రతి కుటుంబానికి రూ.1 కోటి ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం తరపున కేవలం రూ.1 లక్ష మాత్రమే ఇచ్చింది. కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్స్యూరెన్స్, వైద్య ఖర్చులను కూడా పరిహారంలో చేర్చి మోసం చేశారని ఆరోపించారు. డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పడం, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, క్షతగాత్రులకు సహాయం చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఈ ఘటన సామూహిక హత్య అని, 818 న్యూకి అనుమతి తీసుకుని 1777 న్యూ నడపడం, సేఫ్టీ గార్డ్స్, ఫైర్ ఖీూజ, డస్ట్ కంట్రోల్ వ్యవస్థ లేకపోవడం వంటి నిర్లక్ష్యాలు విచారణలో తేలాయన్నారు. ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం, ఎండీని అరెస్టు చేసి వెంటనే బెయిల్‌పై విడుదల చేయడం లోపాయికారీ ఒప్పందాన్ని సూచిస్తుందని విమర్శించారు. సిగాచి డైరెక్టర్ల ఆస్తులను అటాచ్ చేసి కోటి రూపాయల పరిహారం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. "మాట తప్పడం మీకు అలవాటే కానీ, ప్రాణాలు కోల్పోయిన పేద కార్మికుల కుటుంబాలను మోసం చేయవద్దు" అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

# ఏపీలో విద్యా సంస్కరణలు భేష్..

ఏపీ మోడల్ స్కూల్‌ను మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా పాఠశాలలో అమలు చేస్తున్న ఆధునిక విద్యాబోధన పద్ధతులు, మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి. పార్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులు, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మంత్రులు పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగారు.

టెక్నాలజీ, సంప్రదాయాల మేళవింపు

పర్యటనలో భాగంగా, విద్యాబోధనలో వినియోగిస్తున్న పలు ఆధునిక ఉపకరణాలను మంత్రులు పరిశీలించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థుల కోసం రూపొందించిన 'జాదూ పిటారా' కిట్‌ను కేంద్ర మంత్రి ఆసక్తిగా గమనించగా, దాని పనితీరును మంత్రి లోకేశ్, సిబ్బంది వివరించారు. విద్యార్థుల ప్రగతిని నమోదు చేసే ప్రోగ్రెస్ కార్డులు, అసెస్‌మెంట్ బుక్‌లెట్లను లోకేశ్ కేంద్ర మంత్రికి చూపించారు. విలువలతో కూడిన విద్య కోసం ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలతో ముద్రించిన పుస్తకాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్'లోని టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫాం, షూ, స్కూల్ బ్యాగ్ వంటి వస్తువులను ప్రధాన్ పరిశీలించారు.

లీప్ డ్యాష్‌బోర్డుపై ప్రత్యేక ఆసక్తి

రాష్ట్ర విద్యాశాఖ పనితీరును పర్యవేక్షించేందుకు రూపొందించిన 'లీప్' డ్యాష్‌బోర్డును కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆసక్తిగా తిలకించారు. ఈ డ్యాష్‌బోర్డు ద్వారా విద్యార్థుల నమోదు, హాజరు, అభ్యసన ఫలితాలు, మధ్యాహ్న భోజన పథకం, డ్రాపౌట్లు, అధికారుల తనిఖీలు వంటి అనేక అంశాలను రియల్ టైంలో పర్యవేక్షించవచ్చని మంత్రి లోకేశ్ వివరించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న స్మార్ట్ కిచెన్ల వ్యవస్థపై రూపొందించిన వీడియోను మంత్రులు వీక్షించారు. కడపలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన స్మార్ట్ కిచెన్ గురించి కేంద్ర మంత్రికి లోకేశ్ విశదీకరించారు. అనంతరం స్పోర్ట్స్ రూమ్, స్కిల్ ల్యాబ్‌లను సందర్శించి, అక్కడ విద్యార్థులు పైథాన్ లాంగ్వేజ్‌తో రూపొందించిన ఒక అప్లికేషన్‌ను పరిశీలించి అభినందించారు.

విద్యార్థులతో సరదాగా ముచ్చట్లు

అనంతరం మంత్రులిద్దరూ 9వ తరగతి గదికి వెళ్లి విద్యార్థుల మధ్య కూర్చున్నారు. 'ఫిజియోగ్రాఫిక్ డివిజన్ ఆఫ్ ఇండియా' అనే పాఠ్యాంశంపై రూపొందించిన క్లిక్కర్ వీడియోను వీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి విద్యార్థులతో సరదాగా సంభాషించారు. చాణక్య అనే విద్యార్థిని "చాణక్యుడు కింగా? కింగ్ మేకరా?" అని ప్రశ్నించగా, ఆ విద్యార్థి 'కింగ్ మేకర్' అని చురుగ్గా సమాధానమిచ్చాడు. మరో విద్యార్థిని పాఠ్యాంశాల్లో సందేహాలు వస్తే ఎవరిని అడుగుతావని ప్రశ్నించగా, తన సోదరుడిని అడుగుతానని చెప్పాడు. ఈ నేపథ్యంలో, విద్యార్థుల సౌలభ్యం కోసం బైలింగ్యువల్ టెక్స్ట్ బుక్స్‌ను ప్రవేశపెట్టామని మంత్రి లోకేశ్ వివరించారు. విద్యార్థి స్థాయి ఆధారంగా బోధించే 'పాల్' ల్యాబ్‌ను కూడా మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా తమ పేర్లతో 3డీ ప్రింటింగ్‌తో రూపొందించిన బహుమతులను ఓ విద్యార్థి మంత్రులకు అందజేశాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి. శ్రీనివాసరావు, ఇతర ఉన్నతాధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## వాతావరణం అనుకూలిస్తే..
## జులై తొలి వారంలో రైతు ఆశీర్వాద సభ

మొదటి పేజి తరువాయి

అనంతరం అక్కడ, అంతకుముందు ఎర్రుపాలెం మండలం జమలాపురంలో విలేకర్లతో భట్టి మాట్లాడుతూ... 'వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సభా ప్రాంగణం పూర్తిగా బురదమయంగా మారింది. రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని సీఎం సభను వాయిదా వేశాం. రైతుభరోసా నిధుల పంపిణీ పూర్తయిన అనంతరం త్వరలో 'రైతు ఆశీర్వాద సభ' పేరుతో ముగింపు కార్యక్రమం నిర్వహిస్తాం. వాతావరణం అనుకూలిస్తే ఇదే ప్రాంతంలో జులై 6 నుంచి 8 తేదీల మధ్య సభను నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం. పదేళ్లు అధికారంలో ఉండి వ్యవస్థలను నాశనం చేసి.. అందినకాడికి దోచుకుని మళ్లీ వస్తామంటూ జిల్లాల్లో హరీశ్‌రావు, కేటీఆర్ తిరుగుతున్నారు. ధనిక రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పులోకి నెట్టారు. ఫోన్లు ట్యాప్ చేసి స్వేచ్ఛకు భంగం కలిగించారు. వారిద్దరినీ గ్రామాల్లోకి రానివ్వద్దు' అని పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 'రైతు భరోసా నిధులను హైదరాబాద్ శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం విడుదల చేయనున్నారు. రైతు భరోసా, రుణమాఫీపై ప్రతిపక్ష పార్టీలు అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాయి' అని విమర్శించారు.

## ఫడ్నవిస్ ను కలిసిన పవన్ కల్యాణ్..
## రెండు ఆడ పులులు ఇచ్చేందుకు అంగీకారం

అమరావతి: ప్రస్తుతం ముంబైలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో సమావేశమయ్యారు. సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా తూర్పు కనుమల్లో పులుల సంరక్షణతో పాటు ఇరు రాష్ట్రాల పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడం వల్ల సంతానోత్పత్తి వంటి జన్యుపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. ఈ సమస్యను అధిగమించి, పులుల సంఖ్యను పెంచేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఏపీకి రెండు ఆడ పులులను ఇచ్చేందుకు అంగీకరించిందని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దమనసుతో సహకారం అందిస్తున్న మహారాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల తూర్పు కనుమల్లో జన్యు వైవిధ్యం పెరిగి, దీర్ఘకాలిక స్థిరత్వంతో కూడిన ఆరోగ్యకరమైన, స్వయం సమృద్ధి గల పులుల ఆవాస వ్యవస్థ ఏర్పడుతుందని పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. వన్యప్రాణి సంరక్షణలో తమకు నిరంతరం మార్గదర్శకత్వం వహిస్తున్న కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌కు కూడా ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శాస్త్రీయ విధానాలతో జీవ వైవిధ్య పరిరక్షణకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉన్నాయని, భవిష్యత్తులోనూ కేంద్ర, మహారాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి మరింత సమన్వయంతో ముందుకు సాగుతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## దేశాలు గనుక స్టాక్స్ అయితే.. నేను కళ్లు మూసుకుని
## ఇండియానే కొంటా: యూఎస్ సెనేటర్

ఢిల్లీ: "దేశాలను స్టాక్ మార్కెట్లో షేర్లలా చూస్తే, తాను కచ్చితంగా భారత్ షేరునే కొనుగోలు చేస్తాను" అంటూ అమెరికాకు చెందిన రిపబ్లికన్ సెనేటర్ స్టీవ్ డైన్స్ భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో భారత్ వేగంగా ఎదుగుతోందని, అమెరికాతో ఆ దేశ సంబంధాలు అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఎన్డీటీవీ' కథనం ప్రకారం.. వాషింగ్టన్ డీసీలో జరుగుతున్న యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ (యూఎస్ఐఎస్‌పీఎఫ్) సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీ అయిన రిపబ్లికన్ పార్టీ సెనేట్ ఎన్నికల ప్రచార విభాగానికి స్టీవ్ డైన్స్ అధిపతిగా ఉన్నారు. దీంతో ఆయన ట్రంప్ పార్టీ నాయకత్వానికి అత్యంత సన్నిహితుడిగా, రాజకీయంగా కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. భారత్ ఆర్థిక వృద్ధిని ఉటంకిస్తూ ఆయన తన ప్రశంసలకు కారణాలను వివరించారు. "జీడీపీ దృష్ట్యా చూస్తే ప్రపంచంలోని టాప్ 20 ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఐదో స్థానంలో ఉంది. త్వరలోనే జపాన్‌ను అధిగమించి నాలుగో స్థానానికి చేరుకోనుంది. అంతేకాదు, ఈ టాప్ 20 దేశాలలో ఈ ఏడాది, వచ్చే ఏడాది కూడా అత్యధిక జీడీపీ వృద్ధి రేటును నమోదు చేయబోయేది భారతే. అందుకే భారత్ ఎదుగుదల స్పష్టంగా కనిపిస్తోంది" అని డైన్స్ పేర్కొన్నారు. అయితే, ఇదే సదస్సులో మరో సందర్భంలో మాట్లాడిన డెమోక్రాటిక్ పార్టీకి చెందిన భారత సంతతి నేత రో ఖన్నా మాత్రం ఇందుకు పూర్తి భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లలో భారత్-అమెరికా సంబంధాలు అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయని ఆయన ఆరోపించారు. "ఇరాన్‌తో యుద్ధానికి దిగాలన్న ట్రంప్ విధానాలు పూర్తిగా విధ్వంసకరమైనవి. ఆ ప్రభావంతో భారత్‌లో గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. నమ్మకం లేకపోతే భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌ను అడగండి" అని 'ఏఎన్ఐ'ని ఉటంకిస్తూ రో ఖన్నా అన్నారు. ఒకవైపు డైన్స్ భారత్‌ను నమ్మకమైన భాగస్వామి అని, ప్రధాని నరేంద్ర మోదీతో సంబంధాలను బలోపేతం చేయడానికి ట్రంప్ కట్టుబడి ఉన్నారని చెబుతున్నప్పటికీ, ట్రంప్ ప్రభుత్వ చర్యలు మాత్రం అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. గత ఏడాది భారత్ నుంచి దిగుమతయ్యే వస్తువులపై ట్రంప్ ప్రభుత్వం 50 శాతం వరకు సుంకాలు విధించింది. ఈ సుంకాల వల్ల 2025 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధికి ఒక శాతం వరకు గండి పడవచ్చని ఆర్థికవేత్తలు అప్పట్లో అంచనా వేశారు. ప్రస్తుతం ఈ సుంకాలు 18 శాతానికి తగ్గినా, ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే ఇది ఇంకా ఎక్కువే. అదేవిధంగా అమెరికాకు భారతీయ విద్యార్థులు, నైపుణ్యం ఉన్న ఉద్యోగులు అవసరమని డైన్స్ చెబుతున్నప్పటికీ, ట్రంప్ ప్రభుత్వం మాత్రం విద్యార్థి వీసాలు, హెచ్-1బీ వర్క్ పర్మిట్లపై కఠిన నిబంధనలు విధించింది. ఫారిన్ స్టూడెంట్స్ కోసం ఉద్దేశించిన ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ)ను తొలగించడం, హెచ్-1బీ వీసా దరఖాస్తు రుసుమును ఒక లక్ష డాలర్లకు పెంచడం వంటి చర్యలు భారత విద్యార్థులు, నిపుణులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. భారతీయ అమెరికన్లపై పెరుగుతున్న ద్వేషపూరిత దాడుల గురించి ప్రశ్నించగా, "ద్వేషం ఏ రూపంలో ఉన్నా దానిని ఎదుర్కోవాలి. ఇక్కడ భారతీయ అమెరికన్లు చాలా సురక్షితంగానే ఉన్నారు" అని డైన్స్ సమాధానమిచ్చారు. అయితే, ఎఫ్‌బీఐ డేటాను విశ్లేషిస్తూ ఈ ఏడాది ఏప్రిల్‌లో యాక్సియోస్ ప్రచురించిన నివేదిక ప్రకారం, 2015 నుంచి 2025 మధ్య ఆసియన్లపై ద్వేషపూరిత నేరాలు 195 శాతం పెరిగాయని తేలింది. ఈ నేపథ్యంలో సెనేటర్ వ్యాఖ్యలు, క్షేత్రస్థాయి వాస్తవాల మధ్య వైరుధ్యం స్పష్టంగా కనిపిస్తోంది.

## కాంగ్రెస్ పీఆర్ స్టంట్లు చూసి
## రైతులు అసహ్యించుకుంటున్నారు

హైదరాబాద్: రైతుభరోసా ఎగ్గొట్టడమే కాకుండా మళ్లీ సభల పేరిట కాంగ్రెస్ నేతలు నాటకాలు ఆడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఒక్క బటన్ నొక్కి వేయాల్సిన రైతుభరోసాకు కూడా బహిరంగసభా? అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ని ఉద్దేశిస్తూ 'ఎక్స్'లో కేటీఆర్ పోస్ట్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వ పీఆర్ స్టంట్లు చూసి రైతులు అసహ్యించుకుంటున్నారు. ప్రతి ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తానని గ్యారెంటీల గారడీ చేసి చివరికి ఉన్నది ఊడగొట్టే దుస్థితి తెచ్చినందుకు ముందు ముక్కునేలకు రాయాలి. ఇప్పటికే రూ.50 వేల కోట్లతో చేయాల్సిన రూ.2లక్షల రుణమాఫీని చారాణా కూడా చేయకుండా అధికారంలోకి రాగానే అన్నదాత గొంతుకోశారు. దిల్లీ టూర్లు, పబ్లిక్ మీటింగ్‌లకు పెడుతున్న రూ.కోట్ల ఖర్చును ఆదా చేసి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం దక్కేది. రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరకక అల్లాడుతున్న అన్నదాతల కష్టాల నుంచి దృష్టి మళ్లించేందుకు చేపట్టే చర్యలు ఏమాత్రం పనిచేయవు. కేసీఆర్ ఠంచనుగా 11 సార్లు రూ.73 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో వేసి రాష్ట్రంలో వ్యవసాయ విప్లవానికి నాంది పలికారు. రైతుకు వెన్నుపోటు పొడుస్తున్న మీ దుర్మార్గాన్ని అన్నదాతలు ఎన్నటికీ క్షమించే ప్రసక్తే లేదు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఓటు పోతే ప్రభుత్వ
## పథకాలూ పోవచ్చు..

మొదటి పేజి తరువాయి

తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని ప్రజలను కోరారు. ఓటు హక్కు కోల్పోతే భవిష్యత్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా కోల్పోయే పరిస్థితి రావచ్చని హెచ్చరించారు. కర్ణాటకలో మంగళవారం నుంచి సర్ ప్రారంభమైంది. జులై 29 వరకు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించే ప్రక్రియ కొనసాగనుంది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ "ఓటు హక్కు అంటే జీవించే హక్కు" అని వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్‌లో 'సర్' ఆధారంగా అర్హత లేని రేషన్ కార్డుదారులను తొలగించే చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఇదే దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. అందుకే ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ఈ ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని నిర్ణయించింది. దీన్ని ఆన్‌లైన్‌తో పాటు సేవా కేంద్రాల ద్వారా కూడా పొందే అవకాశం కల్పించింది. ఓటరు వివరాల ధ్రువీకరణలో ఇది నివాస ఆధారంగా ఉపయోగపడనుంది. ఈ దశలో ఎలాంటి పత్రాలు తీసుకోబోమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఫారం పూర్తిగా నింపి సంతకం చేసి అధికారులకు అందజేయాలని ఓటర్లను కోరింది. మొత్తం ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే జరుగుతుందని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని అధికారులు తెలిపారు. ఆగస్టు 5న ముసాయిదా ఓటరు జాబితా విడుదల కానుంది. సెప్టెంబర్ 4 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 7న ప్రకటించనున్నారు.

## హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ విస్తరించండి..
## సునీల్ మిట్టల్‌కు సీఎం రేవంత్ ఆహ్వానం

హైదరాబాద్: తెలంగాణలో డిజిటల్ రంగంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని భారతి ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ రంగాల్లో కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధీ పెవిలియన్‌లో రేవంత్ రెడ్డిని మంగళవారం సునీల్ భారతి మిట్టల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడులకు అనుకూలంగా తీసుకొచ్చిన సంస్కరణలపై సీఎం వివరించారు. రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా మారుతోందని పేర్కొన్న సీఎం విద్యా రంగంలో చేపడుతున్న మార్పులను కూడా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. పారిశ్రామిక రంగ అవసరాలకు తగ్గట్టుగా యువతకు నైపుణ్యాలు అందించేందుకు ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి కూడా సునీల్ మిట్టల్‌కు వివరించారు. అలాగే ఐటీఐలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీలు) మారుస్తున్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునికీకరిస్తున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో సాంకేతిక రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఎయిర్‌టెల్ కూడా తన కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు.

## మూసీ పరిహారం..
## పునరావాసంలో రాజీపడం

హైదరాబాద్: మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భూములు కోల్పోయే వారికి చట్టబద్ధంగా పరిహారం, అవసరమైన పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం రాజీ పడబోదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు రెండు పడక గదుల ఇళ్లు కేటాయించేందుకు కార్యాచరణ రూపొందించి తక్షణమే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. మూసీ భూసేకరణ, పునరావాసంపై సచివాలయంలో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేసినట్లు... మూసీ ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అభివృద్ధి కార్యక్రమాల కారణంగా ఎవరి జీవితాలూ దెబ్బతినకుండా ప్రతి నిర్ణయాన్ని మానవీయ కోణంలోనే తీసుకుంటాం. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. పర్యాటక, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి కేంద్రంగా దీన్ని మార్చాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యం. మూసీ కాలుష్యంతో ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వరదల సమయంలో పరీవాహక ప్రాంతాల వారు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. వరద నియంత్రణ, నీటిశుద్ధి, పచ్చదనం పెంపు, రోడ్లు, పార్కులు, వినోద కేంద్రాల ఏర్పాటు ద్వారా పరీవాహక ప్రాంతాలను సరికొత్త జీవన కేంద్రాలుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది' అని వివరించారు. సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్లు ప్రియాంక, నారాయణరెడ్డి, మనుచౌదరి పాల్గొన్నారు.

## మంగళగిరిలో ఓడిపోయాక ఎంతో బాధపడ్డా..
## దేవాన్ష్‌తో చెస్ ఆడితే పరువు పోయింది

అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు దేవాన్ష్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధం, తన రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులపై చేసిన కొన్ని ఆసక్తికరమైన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఇటీవల టెన్త్, ఇంటర్ పరీక్షల్లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చిన ప్రభుత్వ స్కూళ్ల టాప్ స్టూడెంట్స్ అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో లోకేశ్ తన కుటుంబానికి చెందిన విషయాలతో పాటు రాజకీయ, విద్యా వ్యవస్థకు సంబంధించిన ఎన్నో విషయాలను ఓపెన్‌గా షేర్ చేసుకున్నారు. ఇంట్లో తాను, తన కుమారుడు దేవాన్ష్ ఇద్దరం తండ్రీకొడుకుల్లా కాకుండా ఎప్పుడూ అన్నదమ్ముల్లా కొట్టుకుంటూ ఉంటామని లోకేశ్ సరదాగా నవ్వించేశారు. సాధారణంగా పిల్లలకు తండ్రులు సలహాలు ఇస్తుంటారు కానీ, తాను మాత్రం దేవాన్ష్‌కు ఎలాంటి సలహాలు ఇవ్వనని.. ఆ హోమ్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలను తన భార్య బ్రాహ్మణియే పక్కాగా చూసుకుంటుందని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో ఒకసారి దేవాన్ష్‌తో తాను చెస్ గేమ్ ఆడి ఘోరంగా ఓడిపోయానని.. ఆ దెబ్బతో కొడుకు ముందు తన పరువంతా పోయిందంటూ ఆయన చెప్పడంతో... అక్కడ ఉన్న స్టూడెంట్స్, పేరెంట్స్ అందరూ నవ్వుకున్నారు. 2019 ఎన్నికల్లో తాను మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓడిపోయినప్పుడు తీవ్రమైన మానసిక ఒత్తిడికి, బాధకు గురయ్యానని గుర్తుచేసుకున్నారు. కానీ ఆ ఓటమితో కుంగిపోకుండా, పట్టువదలకుండా ఐదేళ్ల పాటు గ్రౌండ్ లెవెల్‌లో జనం మధ్యే ఉండి నిరంతరం కష్టపడటం వల్లే.. మొన్నటి ఎన్నికల్లో ఏకంగా 91 వేల భారీ మెజారిటీతో పబ్లిక్ తనను గెలిపించారని చెప్పారు. పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని లేదా ఫెయిల్ అయ్యామని స్టూడెంట్స్ ఎవరూ సూసైడ్స్ లాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని..'FAIL' అంటే 'First Attempt In Learning' (నేర్చుకోవడంలో మొదటి ప్రయత్నం) అంటూ విద్యార్థుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. తాను కూడా భారతీయ విద్యా వ్యవస్థ కంటే అమెరికా ఎడ్యుకేషన్ సిస్టమ్‌లోనే ఎక్కువగా సక్సెస్ అయ్యానని తన స్వీయ అనుభవాన్ని పంచుకున్నారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వంద రోజుల్లోనే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తెచ్చేలా 'వన్ క్లాస్, వన్ టీచర్' లాంటి ఎన్నో సంస్కరణలు తెచ్చామని లోకేశ్ గర్వంగా చెప్పుకొచ్చారు. ఒకప్పుడు ప్రభుత్వ స్కూళ్లు అంటే చిన్నచూపు ఉండేదని.. కానీ ఈరోజు ప్రైవేట్ స్కూళ్లను మించి గవర్నమెంట్ స్టూడెంట్స్ రికార్డులు క్రియేట్ చేయడం వెనుక టీచర్లు, తల్లిదండ్రుల కష్టం ఉందని ప్రశంసించారు.

## బలపాల గ్రామంలోని నివాసంలో రజనీకాంత్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



మహబూబాబాద్ జిల్లా, లోకల్ గైడ్ :కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గొల్లపెల్లి రజనీకాంత్ గారు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు బలపాల గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, కురవి మండల ప్రధాన కార్యదర్శి అవీరే మోహన్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబటి వెంకటనారాయణ, కురవి టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేంద్ర కుమార్, కురవి ఉప సర్పంచ్ ఎర్ర నాగేశ్వర్ రావు, బలపాల సర్పంచ్ బిక్కు నాయక్, తట్టుపల్లి సర్పంచ్ మంగీలాల్ నాయక్, కురవి వార్డు సభ్యుడు దైద భద్రయ్య, కురవి మాజీ సర్పంచ్ బానోత్ తుకారం నాయక్, జిల్లా యువ నాయకుడు గార్లపాటి భరద్వాజ్, రేకుల తండా (కె) గ్రామ అధ్యక్షుడు బానోత్ లాల నాయక్, మండల నాయకులు మాలోత్ రాజ్‌పుత్, మాడూరి వీరభద్రం, మిరియాల లచ్చయ్య, చేబెల్లి సురేష్, తిర్లపురం మాజీ సర్పంచ్ కొర్ని రాంబాబు, బీఎల్ఏ కళ్లెపు వీరన్న, బలపాల సీనియర్ నాయకులు ఎం. నాగేశ్వరావు, వీరన్న, రుద్రారపు శ్రీనివాస్, చెరుకుపల్లి మోహన్, బండారి రమేష్, నల్లెల్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి మల్లయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి బండి ఉప్పలయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు బండి సుధాకర్, రెంటాల వెంకన్న, వికలాంగుల సంఘం నాయకుడు ఎస్.డి. కాజా, మీసాల వెంకన్న తదితరులతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సినీ నటుడు సుమన్ గౌడ్‌కు మోకుదెబ్బ నాయకుల ఘన సన్మానం

శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో శాలువాతో సత్కారం



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ డైరెక్టర్, సినీ నటుడు తల్వార్ సుమన్ గౌడ్‌కు గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి దర్శనం కోసం వచ్చారు. ఈ నేపథ్యంలో సుమన్ గౌడ్‌ను మోకుదెబ్బ నాయకులు,నల్లబెల్లి గ్రామ గౌడ సంఘం సభ్యులు శాలువా,బొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గొపగాని వెంకటేష్ గౌడ్,నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సాధానందం గౌడ్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు తడుక కొమురయ్య గౌడ్, చెన్నారావుపేటకు చెందిన గోడిశాల మల్లయ్య గౌడ్, శనిగరం సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్ తో పాటు పలువురు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

కలెక్టర్ పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నిక ప్రక్రియ

ఎక్స్ అఫిషియో ఓటును వినియోగించుకున్న ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 30 : బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను మంగళవారం కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. బోధన్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యవేక్షణలో కొనసాగింది. ఎక్స్ అఫిషియో సభ్యుని హోదాలో ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో పాల్గొన్నారు. సరిపడా కోరంను నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. ఎక్స్ అఫిషియోను కలుపుకుని మొత్తం 39 మందికి గాను, పూర్తి స్థాయిలో 39 మంది సభ్యులు హాజరయ్యారు. ఆయా కేటగిరీల వారీగా కో ఆప్షన్ పదవి కోసం వచ్చిన ప్రతిపాదనల మేరకు పేర్లను చదువుతూ, చేతులు ఎత్తే పద్ధతి ద్వారా నలుగురు సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నిక ప్రక్రియను ప్రిసైడింగ్ ఆఫీసర్ ప్రకటించిన తదుపరి 12 మంది ఎంఐఎం కౌన్సిలర్లు ఎన్నికను బహిష్కరిస్తున్నామని ప్రకటించి సమావేశం హాల్ నుండి




బయటకు వెళ్లిపోయారు. మిగతా సభ్యులతో ఎన్నిక ప్రక్రియను కొనసాగించారు. నాలుగు కోఆప్షన్ పదవులకు గాను మొత్తం 35 దరఖాస్తులు రాగా, పేర్లను చదువుతూ, చేతులు ఎత్తే పద్ధతి ద్వారా కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా నిబంధనలను పక్కాగా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ మధ్య పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నిక ప్రక్రియ జరిపించారు.మెజారిటీ సభ్యుల (19 మంది) మద్దతు మేరకు దండు సంగ్రామ్, మాసుల లక్ష్మి, మహమ్మద్ ఇమ్రాన్, రఫీయా బేగంలు కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ జాదవ్ కృష్ణ ప్రకటించారు. నూతనంగా కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారికి నియామక ధృవీకరణ పత్రాలు అందజేశారు. కో ఆప్షన్ ఎన్నికను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందలు తెలియజేశారు. ఈ ఎన్నిక ప్రక్రియలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గర్భిణులు, డయాలసిస్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ...

--- ఎంసీహెచ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ...



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూన్ 30 :ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, మెరుగైన సౌకర్యాలు అందించడం లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి (ఎంసీహెచ్), జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లను ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ముందుగా ఎంసీహెచ్‌లోని ఏఎన్‌సీ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, ప్రతిరోజూ ఎంతమంది గర్భిణులు వైద్య పరీక్షల కోసం వస్తున్నారనే విషయాన్ని రిజిస్టర్ల ద్వారా తెలుసుకున్నారు. గర్భిణుల ఆరోగ్య నివేదికలను పరిశీలించి, వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.



### టిఫా స్కానింగ్ కేంద్రాన్ని సద్వినియోగపరచాలి....

టిఫ్ఫా స్కానింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి, స్కానింగ్ సేవలను ఎంతమంది గర్భిణులు వినియోగిస్తున్నారో రికార్డులను పరిశీలించారు. పేద గర్భిణులకు ఈ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి, వారు ప్రైవేటు ఆసుపత్రుల్లో అధిక ఖర్చు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. తదనంతరం వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రక్తహీనత (అనీమియా)తో బాధపడుతున్న గర్భిణులను గుర్తించి, వారికి ప్రత్యేక చికిత్స, పోషకాహారం, ఐరన్ మందులు అందించి రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో రక్తహీనత సమస్యను తగ్గించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. అలాగే ఎంసీహెచ్‌లోని టిఫ్ఫా స్కానింగ్ యంత్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ప్రతిరోజూ కనీసం ఐదుగురు గర్భిణులకు స్కానింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

### డయాలసిస్ రోగులకు నాణ్యమైన సేవలు అందించాలి ....

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని డయాలసిస్ వార్డును తనిఖీ చేసిన కలెక్టర్, ప్రతిరోజూ చికిత్స పొందుతున్న రోగుల వివరాలను తెలుసుకుని వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. డయాలసిస్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులు వార్డును గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చాలని కోరగా, క్రిటికల్ కేర్ యూనిట్‌లో మరో డయాలసిస్ వార్డును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే ప్రస్తుతం ఉన్న సేవలను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు ప్రయత్నిస్తామని, రోగుల అవసరాల కోసం అదనపు వీల్‌చైర్లు కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరాలపై ప్రతిపాదనలు సమర్పించాలని, వాటికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, మెరుగైన సౌకర్యాలు అందించడం లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జి జి హెచ్ సూపరిండెంట్ శివప్రసాద్, ఇతర వైద్య అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మైనార్టీ మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 30: నిజామాబాద్ పట్టణంలోని న్యాక్ సెంటర్‌లో మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో, తెలంగాణ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ కుటుంబాలకు అండగా నిలిచి, గౌరవప్రదమైన జీవనం సాగించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.నిజామాబాద్ జిల్లాలో రూ.1.02 కోట్ల వ్యయంతో మొత్తం 1,700 కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్నామని, అందులో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 500 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందించడం సంతోషకరమని తెలిపారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని రంగాల్లో మైనార్టీల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.కుట్టు మిషన్లు పొందిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న పరిశ్రమలుగా అభివృద్ధి చెందాలని, మరికొందరికి కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్ , జావిద్ అక్రమ్ , ఎం. ఏ.పహీం , యీామ్, కరీం, పాప ఖాన్, హఫీస్ లయాక్ ఖాన్ , హరూన్ ఖాన్,మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా లబ్ధిదారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 30: నిజామాబాద్ పట్టణంలోని ఆర్ ౘ బి గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్



చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు. ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకోలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలవడం కాంగ్రెస్ ప్రభుత్వ మానవతా దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి అవసరమైన సమయంలో సహాయం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించే సీఎంఆర్ఎఫ్ పథకం అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని తెలిపారు.నిజామాబాద్ పట్టణంలోని పలు డివిజన్లకు చెందిన మొత్తం 42 మంది లబ్ధిదారులకు రూ.28 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యేలా తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి పారదర్శకంగా అమలవుతోందని పేర్కొన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేదా ఖర్చులు లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకే చెక్కులు అందజేస్తున్నామని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి నిజమైన అర్హులకు ఈ పథకం ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నూడ చైర్మన్ కేశ వేణు , గీత పారిశ్రామిక శాఖ సహకార సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలిరామకృష్ణ , జావిద్ అక్రమ్, కరీం, రత్నాకర్, ఫహీం, హరుణ్ ఖాన్, హాఫిజ్ లైక్ ఖాన్,అహ్మద్, నయీామ్ షహరాన్,పాపా ఖాన్, జాఫర్ హుస్సేన్, వహీద్, ముజాహిద్ ఖాన్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ బుక్స్ గోడౌన్ల సీజ్...

మమతా రోడ్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యాశాఖ అధికారుల ఆకస్మిక దాడులు....

విద్యార్థి సంఘాల ఫిర్యాదుతో వెంటనే స్పందించిన అడిషనల్ కలెక్టర్, డీఈవో....

ఎంఈవో శైలజ ఆధ్వర్యంలో రెండు పుస్తకాల గోడౌన్లను సీజ్ చేసిన అధికారులు.....



ఖమ్మం :లోకల్ గైడ్ :స్కూల్ లోగోలతో అధిక ధరలకు పుస్తకాలు, నోట్ బుక్స్ విక్రయిస్తున్నారంటూ విద్యార్థి సంఘాల భారీ ధర్నా.....నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోనే పుస్తకాల దందా.. తల్లిదండ్రుల నుంచి వేల రూపాయల దోపిడీ.....విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రైవేట్ స్కూళ్ల విద్యా వ్యాపారం సాగుతోందంటూ విద్యార్థి సంఘాల ఆగ్రహం.....ఆందోళనలో పాల్గొన్న పిడిఎస్ , ఏ ఎస్ ఎఫ్ , ఎమ్మెస్ పి , బీఎస్పీ తదితర విద్యార్థి సంఘాల నాయకులు.....

## వైరా శాఖ గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా.



లోకల్ గైడ్. వైరా.వైరా జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మర్యాదపూర్వకంగా కలిసి, వైరా శాఖ గ్రంథాలయానికి నూతన భవన నిర్మాణం కోసం రూ.80 లక్షలు మంజూరు చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నూతన గ్రంథాలయ భవనం నిర్మాణంతో వైరా ప్రాంత విద్యార్థులు, యువత, పాఠకులకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గ్రంథాలయ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా వైరా మున్సిపల్ వైస్ చైర్మన్,కట్లం సంతోష్, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లా గంగారావు , వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట్ నర్సిరెడ్డి , వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యజ్ఞనూరు సీతారాముడు , జిల్లా కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డా. కప్పా మురళీకృష్ణ , జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీ పమ్మి అశోక్ , సీనియర్ నాయకులు పాలేటి నరసింహారావు కలిసి వైరా శాఖ గ్రంథాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పాఠకులు, విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠకుల అభిరుచులకు అనుగుణంగా వారు కోరిన పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా పోటీ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు, సాహిత్యం, విజ్ఞాన శాస్త్రం, సమకాలీన అంశాలకు సంబంధించిన నూతన పుస్తకాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అలాగే గ్రంథాలయ అభివృద్ధికి సంబంధించి భవన మరమ్మత్తులు చేపట్టడం, మున్సిపల్ తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయడం, వాష్‌రూమ్‌లకు కొత్త తలుపులు అమర్చడం, విద్యుత్ లైటింగ్ పనులు చేపట్టడం, నూతన గ్రంథాలయ నేమ్‌బోర్డు ఏర్పాటు చేయడం వంటి మౌలిక సదుపాయాలను తక్షణమే కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్లం సంతోష్ గ్రంథాలయానికి మున్సిపల్ తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఖమ్మం చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చివరగా వైరా శాఖ గ్రంథాలయాన్ని ఆదర్శవంతమైన గ్రంథాలయంగా తీర్చిదిద్ది, విద్యార్థులు, యువతకు మెరుగైన అధ్యయన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా తెలిపారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.




లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ : పేద ప్రజల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తుందని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లిలోని తన నివాసంలో లబ్ధిదారులకు అయన ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ఆపదలో ఉండి ప్రైవేట్ ఆసుపత్రులలో ఖరీదైన వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. పేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో గతంలో కంటే ఈ ప్రభుత్వంలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. అందుకోసం పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయివేట్ ఆసుపత్రుల్లోకి వెళ్లి ఇబ్బందులు పడొద్దన్నారు. రాజేంద్ర నగర్, మైలర్ దేవ్ పల్లి, అత్తా పూర్ డివిజన్లకు చెందిన పలువురు బాదితులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రేమ్ గౌడ్, ఎన్. ధనుంజయ్, బాస శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, సాయి మాలిక్, శరణమ్మ, లక్ష్మారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంపై తల్లాడ మండల బ్లాక్ లకు అవగాహన సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ..

– కార్యక్రమంలో ఓటరు అవగాహనపై బ్లాక్ లకు దిశానిర్దేశం చేశారు.



తల్లాడ మండలం – మిట్టపల్లి :లోకల్ గైడ్ :తల్లాడ మేజర్ పంచాయతీ మరియు తల్లాడ మండల స్థాయిలో సర్ కార్యక్రమం పై బ్లాక్ లకు అవగాహన కార్యక్రమం మిట్టపల్లి గ్రామం లో నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటరు నమోదు మరియు ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మ్యాపింగ్ ఫార్మ్స్ విషయంలో బ్లాక్ లు అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తరఫున బ్లాక్ లు పాటించాల్సిన విధానాలు, బాధ్యతలపై వివరంగా మాట్లాడారు. సెక్రటరీ లు, బ్లాక్ లకు పలు సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి, తల్లాడ మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలో డ్రైడే -ఫ్రైడే కార్యక్రమం

సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూన్ 30 : మండలంలోని గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గాదెపాడు , ఒడ్డుగూడం , చర్లపల్లి గ్రామాలలో వర్షాకాలం స్టార్ట్ అయినా సందర్భంగా గ్రామ వీధుల్లో వర్షం కారణంగా మురికి నీరు ఆగిన ప్రదేశాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా డ్రైడే – ఫ్రైడే కార్యక్రమం లో భాగంగా బ్లీచింగ్ పౌడర్ ప్రతి ఒక్క వీధుల్లో సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ప్రత్యేక చొర్వతీసుకొని వర్కర్స్ వెంట ఉండి చల్లించడం జరిగింది. అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా తమ వంతు భాద్యత్తాయూతంగా ఉండాలని గ్రామపంచాయతీ, పాలకవర్గం తరపున పంచాయతీ ప్రజలకు విన్నవించుకోవడం జరిగింది. అలాగే చెత్తను ట్రాక్టర్లలో వేసే విధంగా ప్రతి ఒక్క గృహిణి తడి చేత్తను, పొడి చెత్తను వేరుచేసి చెత్తబుట్టలో వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లో వెయ్యాలని ప్రతీ రోజు ఉదయం చెత్త బండి ట్రాక్టర్ 7 గంటలకే ప్రతి ఒక్క వీధిలో విధిగా రావడం జరుగుతుంది అన్నారు . ఈ మూడు నెలల వర్షాకాలం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి ఒక్కళ్ళు సహకరించవలసిందిగా పాలకవర్గం తరుపున సర్పంచ్ రంజిత్ కుమార్ కోరడం జరిగింది.

## తెలంగాణ లో పోలీస్ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ జేబు సంస్థలా మారింది.




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 30: కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో కాంగ్రెస్ పార్టీ జెండాకు ఎస్ ఐ సెల్యూట్ చేసిన ఘటనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో అక్షేపన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులను అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరించే పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన కార్యక్రమానికి హాజరైన గాంధారి ఎస్ఐ మహేందర్ ఆ కాంగ్రెస్ జెండాకు సెల్యూట్ చేయడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన పోలీసు అధికారి ఒక రాజకీయ పార్టీ జెండాకు సెల్యూట్ చేయడం కాంగ్రెస్ పార్టీ పోలీస్ వ్యవస్థను వారికీ అనుకూలంగా మలచుకొని ఎంతగా నిర్వీర్యం చేసిందో స్పష్టం అయింది అన్నారు. ఇటువంటి చర్యలు పోలీసు వ్యవస్థ నిష్పాక్షికత పై ప్రజల్లో అనుమానాలు కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులపై,ఇతరులపై అధికార పార్టీ ఆదేశాల మేరకు అక్రమ కేసులు పెడుతూ పోలీసులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే విధంగా పోలీసులు వ్యవహరించడం బాధాకరమని,పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారనేందుకు కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో జరిగిన ఘటన నిదర్శనమని ఆయన అన్నారు. ఈ ఘటన పై రాష్ట్ర డీజీపీ వెంటనే విచారణ జరిపించి,ఎస్ ఐ మహేందర్ పై తగిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రైతంగాన్ని సంక్షోభంలోకి నేటెస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మొబైల్ యాప్ ను రద్దు చేయాలి , రైతులకు యూరియా కట్టాలు కొరత లేకుండా పంపిణీ చేయాలి

అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్ డిమాండ్

మండల తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారులకు మెమోరాండం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూన్ 30 : సింగరేణి మండల కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ సింగరేణి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మండలం తాహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు , వ్యవసాయ శాఖ (ఏ వో) బట్టు అశోక్ కుమార్ కు మెమోరాండం అందేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూగుల్ తేజ నాయక్ , సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ మాట్లాడుతూ యూరియా మందు కట్టాలా మొబైల్ యాప్ ను రద్దు చేయాలి, ఏజెన్సీలో భూములకు పట్టాలు లేని రైతుల కు యూరియా ఎరువులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టాలి ఎరువులు విత్తనాలు అధిక ధరలను తగ్గించాలని కోరుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం భారతదేశ ఆర్థిక వ్యవస్థ నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని మోడీ పాలన గొప్పలు చెప్పుకుంటుంది అలాంటప్పుడు పెట్రోల్ , డీజిల్ సీసిఎ ను జి ధరలను ఎందుకు పెంచుతున్నది అలాగే నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో రైతు వ్యతిరేక విధానాలను తీసుకొచ్చి కార్పొరేట్ అనుకూల, గ్రామీణ సంపన్న వర్గాల అనుకూల విధానాలను తక్షణమేఉపసంహరించుకోవాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతాంగానికి పండించిన పంటలకు కనీస మద్దతు ధర , (ఎం ఎస్ పి ) అందడం లేదు ,వ్యవసాయ ఉత్పాదకాల ఇను (ఇనుపుడస్ ) ధరలు నిరంతరం పెరుగుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు సెల్ ఫోన్ లేకపోవవం, సెల్ ఫోను ఉన్న వాడడం తెలవకపోవడం , సిగ్నల్ సరిగా లేకపోవడంతో యూరియా యాప్ తో ఇబ్బంది పడుతున్న రైతుల తరఫున అఖిలభారత ఐక్య రైతు సంఘం గుండాల మండల కమిటి ద్వారా అధికారులకు మెమోరాండం అందిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలను డిమాండ్ చేసినారు . ఈ కార్యక్రమంలో మండలం నాయకులు , కోడెం సీతారాములు, పాయం రవి, గొగ్గిల రాము ,ముక్తి రామారావు , గుమ్మడి ప్రసాద్, దోమల రమేష్ , చింత విష్ణు,గోగ్గిల సమ్మయ్య , గొగ్గిల రామారావు , అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కమిటీ సభ్యులు పుల్ల కాని సత్తిరెడ్డి , అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ సభ్యులు రావుల నాగేశ్వరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోలియాకు నివాళి అర్పించి, ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ దండు ప్రవీణ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ): లోకల్ గైడ్, జూన్ 30 : సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని భిక్య తండా గ్రామంలో మరణించిన జర్పుల గోలియా నివాసానికి వెళ్లి వారి భౌతిక కాయానికి నివాళులర్పించి , కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని చేకూర్చిన సర్పంచ్ దండు ప్రవీణ్. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్ సంత్వన నిధి క్రింద రూ.5,000 / వేల రూపాయల ఆర్థిక సహాయం దహన సంస్కారాల నిమిత్తం పంచాయతీ తరఫున అందించడం జరిగింది. అలాగే స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రధాన అనుచరుడు ఎస్ఎన్ నాయక్ ఎమ్మెల్యే అదేనుసారం దశ దిన కార్యక్రమం కోసం 75 కిలోల బియ్యం అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్ , ఎమ్మెల్యే ముఖ్య అనుచరులు, గ్రామ పెద్దలు , స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డికి పి ఆర్ టి యు ఘన నివాళి



నారాయణపేట జూన్ 30 లోకల్ గైడ్, : పి ఆర్ టి యు టి ఎస్ మాజీ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని ఉట్కూర్ మండల కేంద్రంలో బాలికల ప్రాథమిక పాఠశాల ఆవరణలో పి ఆర్ టి యు ఉట్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి ,కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయురాలు కుసుమ కుమారి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఉట్కూరు మండలంలో ఉపాధ్యాయుల సేవలో నిరంతరం లక్ష్మారెడ్డి ఉండేవారని ఎవరు వచ్చినా వారి సమస్యల పరిష్కారం కోసము కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ప్రస్తుతము ఉన్న నాయక త్వం వారు చూపిన బాట లోనే పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదివే బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సర్వతో ముఖ అభివృద్ధికి మన మందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అలాగే ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంఘం పాటుపడు తుందని అన్నారు. వర్ధంతి సమావేశంలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి గౌరవ అధ్యక్షులు ఫజల్,జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ సీనియర్ ఉపాధ్యాయులు గుర్నాథ్,నారాయణ,లక్ష్మారెడ్డి, ఆనంద్ సుజాత,పద్మావతి, శ్రీవిద్య, శశిరేఖ రాజేశ్వరి,సత్యపాల్,ఆనంద్,భాస్కర్ గోపాల్, ఆంజనేయులు,శివరాజ్,సలాం మహేష్,వెంకటప్ప, బన్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన కాంప్లెక్స్ చెరువుల ధరలు తగ్గించాలి కలెక్టర్ కు వినతి



నారాయణపేట జూన్ 30: లోకల్ గైడ్, పంచిన కాంప్లెక్స్ ఎరువుల ధ్రలింతగించాలని,యూరియా యాప్ రద్దు చేయాలని కోరుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా అఖిల భారత ఐక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, సహాయ కార్యదర్శి కొండ నరసింహులు మాట్లాడుతూ పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించాలని, అవసరమైన ఎరువులు, నకిలీ విత్తనాలు, పురుగు మందులను అరికట్టి సకాలంలో అందించాలన్నరు. యూరియా యాప్ ను రద్దుచేసి పాత పద్ధతిలోనే యూరియ అటవీ ప్రాంతానికి తరలించ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిమితులు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు సంబంధించిన తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనియెడను రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ బాలకృష్ణ, జిల్లా నాయకులు తాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, మండల కార్యదర్శి సాయిలు, పి వై ఎల్ జిల్లా నాయకులు డి భాస్కర్, వెంకటప్ప, భగవంతు, లక్ష్మప్ప, దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల భూ పోరాటాన్ని విజయవంతం చేయాలి:టి ఆర్ ఎస్



నారాయణపేట జూన్ 30: లోకల్ గైడ్, జూలై 02న నిర్వహించే ఉద్యమకారుల భూ పోరాటానికి ఉద్యమకారు లు,ప్రజలు,యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని నారాయణపేట జిల్లా టి ఆర్ ఎస్ యూత్ నాయకులు మనోజ్ గౌడ్, ఉద్యమ నాయకుడు శివశంకర్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని , ఉద్యమ కారుల సమస్యలను ప్రభు త్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ఉద్యమకారులకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు, పెన్షన్,ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తరహాలోనే తెలంగాణలో కూడా ఉద్యమకారులను గుర్తించాలని అన్నారు. 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 20 లక్షల ఆర్థిక సహాయం,గుర్తింపు కార్డులు, నెలవారీ పెన్షన్ తో పాటు ప్రభుత్వ రంగాల్లో తగిన రిజర్వేషన్లు కల్పించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల కోసం పోరాటం చేస్తున్న కవితక్క కు మద్దతు ఇచ్చి ఉద్యమకారులు భూ పోరాటాన్ని విజయవంతం చేద్దాం అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ నాయకులు మార్కెట్ రవి కుమార్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి పశువుల సంత పున ప్రారంభం ను విజయవంతం చేయాలి

మార్కెట్ చైర్మెన్ శివారెడ్డి



నారాయణపేట జూన్ 30 లోకల్ గైడ్, : నారాయణపేట మార్కెట్ లో నిలిచిపోయిన పశువుల సంత కు ఈ నెల 1న పున ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సంత ను పున ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ఈ సంత ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంత ఏర్పాటుకు స్థలాన్ని చదును చేసి అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కోణంగేరి హన్మంతు,కార్యదర్శి బాలమణి,డైరెక్టర్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వ్యాఖ్యలు అర్థరహితం.మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



లోకల్ గెడ్ మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గిరిజనుల కోసం బీజేపీ ప్రభుత్వం చేసినది శూన్యమని, కేసీఆర్‌పై విమర్శలు చేసే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదని అన్నారు తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజనుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారుకేసీఆర్ హయాంలో తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం, 10 శాతం గిరిజన రిజర్వేషన్ అమలు చేయడం, గురుకుల విద్యాసంస్థలను విస్తరించడం, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం, సేవాలాల్ భవన్, కొమరం భీమ్ భవన్‌ల నిర్మాణం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారుఒక గిరిజన మహిళకు పార్టీ సభ్యత్వం ఇవ్వడం వల్ల గిరిజన అభివృద్ధి జరిగినట్లు కాదని, కేంద్రంలో పన్నెండేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ గిరిజనుల కోసం చేసిన ఒక్క గొప్ప పని చెప్పాలని సవాల్ విసిరారుబయ్యారం ఉక్కు పరిశ్రమ హామీని నెరవేర్చకుండా గిరిజన సంక్షేమం గురించి మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో గిరిజనులకు తగిన ప్రాధాన్యం కల్పించాలని, జీవో--3 అంశంపై వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోని పున ప్రారంభించాలని డిమాండ్ చేశారుకాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని, ఎన్నికల సమయంలో ప్రేమ చూపించి తర్వాత పూర్తిగా విస్మరిస్తున్నాయని మండిపడ్డారు,లంబాడీల ఎస్టీ హక్కుల విషయంలో రాజకీయాలు మానేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులంబాడీలను ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలని కేసు వేసికాంగ్రెస్ నాయకులు యాత్రలు చేయడం సిగ్గుచేటుదేశవ్యాప్తంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ, కేసీఆర్‌పై విమర్శలు చేసే ముందు గిరిజనుల కోసం ఆయన చేసిన సేవలను తెలుసుకుని మాట్లాడాలని బీజేపీ నాయకులకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ హితవు పలికారుకార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు,మన్యు ప్యాట్నీ,బొడ శ్రీను నాయక్,అల్లూరి కిషోర్ వర్మ,తుమ్మ వెంకట రెడ్డి,తదితరరాలు

## శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి..

దేవస్థానాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూన్ 30:వనపర్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వ రస్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సందర్శించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. దేవస్థాన ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ డీఈని పనుల పురోగతిపై ఆరా తీసిన కలెక్టర్, నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ రఘునాథాచార్యులు ఆలయ అభివృద్ధిలో భాగంగా అదనపు భవనాల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌కు కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ప్రతిపాదిత నిర్మాణాలకు సంబంధించి అంచనాలు, ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అయ్యాలూరి రఘునాథాచార్యులు, ప్రధాన అర్చకులు సత్యం, పంచాయతీరాజ్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు ఉన్నారు.



## గురుకులాలను తనిఖీ చేసిన కలెక్టర్



నారాయణపేట జూన్ 30(లోకల్ గైడ్):పేద విద్యార్థులకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. మంగళవారంతెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజీ బాలురు దామరాగిద్ద పాఠశాల సింగారం గెట్ సమీపన గల పాఠశాల ను కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల్లో అదనంగా నిర్మించిన గదులను పరిశీలించారు. పాఠశాల్లో ఇంకా అవసరమైన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ గోడ, కిటికీలు ఇంకా మౌలిక సదుపాయల పై అరతీశారు. ఇంటర్మీడియట్ మరియు ఎస్.ఎస్.సి విద్యార్థులతో మాట్లాడి, వారి భవిష్యత్ విజయాల కోసం కొన్ని సూచనలు చేశారు. ఎస్.ఎస్.సి తరగతిలో గణితం తరగతిని విని, పిల్లలను కొన్ని ప్రశ్నలు అడిగారు తెలుసుకున్నారు. విద్యార్థుల ద్వారా వచ్చిన జవాబుల పై సంతృప్తి చెందారు. అనంతరం స్నానాల గది, భోజనశాల, వంటగదిని సందర్శించారు. పాఠశాలకు గదులు వసతుల పై అడిగి తెలుసుకున్నారు.

## బాలకార్మిక వ్యవస్థపై ఉక్కుపాదం మోపాలి: జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట జూన్ 30(లోకల్ గైడ్):బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అధికారులు ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ వినీత్ అధికారులను ఆదేశించారు.నారాయణపేట జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించి బాల కార్మిక వ్యవస్థపై ఉక్కు పాదం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అధికారులను ఆదేశించారు.జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్-- కార్యక్రమం నేపథ్యంలో మంగళవారం జిల్లా పోలీసు కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ బృందంతో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను బాలకార్మికులుగా పనిచేయించడం చట్టవిరుద్ధమని తెలిపారు. బాలకార్మికులుగా పనిచేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి, తిరిగి పాఠశాలల్లో చేర్పించడం లేదా అవసరమైతే ప్రభుత్వ సంరక్షణ గృహాలకు తరలించడం జరుగుతుందని చెప్పారు.బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అదే నేరాన్ని పునరావృతం చేసిన వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.తల్లిదండ్రులు తాత్కాలిక ప్రయోజనాల కోసం పిల్లలను పనులకు పంపించి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని సూచించారు. పిల్లలను చదువు మాన్పించి పనులకు వినియోగిస్తున్న తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు, బలవంతంగా పని చేయిస్తున్న పిల్లలు, భిక్షాటన చేస్తున్న చిన్నారులు, ఆశ్రయం అవసరమైన బాలలు లేదా తప్పిపోయిన వీధి బాలలు కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ లేదా డయల్--100కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ సమావేశంలో డీఎస్పీలు మహేష్, నల్లపు లింగయ్య, ఆపరేషన్ ముస్కాన్ టీమ్ ఎస్సై బాలరాజు, పోలీసు సిబ్బంది, డాక్టర్ లక్ష్మీకాంత్, డీసీపీఓ కరిష్మా, ఎన్‌జీఓ నరేష్, లేబర్ ఆఫీసర్ భాసిత్, ఎంఈఓ బాలాజీ, చైల్డ్ హెల్ప్‌లైన్ నరసింహ, సోషల్ వర్కర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసిన బీజేపీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్‌రావు



లోకల్ గెడ్ హైదరాబాద్, జూన్ 30:భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్‌రావు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు రాజకీయ, ప్రజా సమస్యలతో పాటు పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై చర్చించినట్లు సమాచారం. అలాగే తెలంగాణలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు.కేంద్ర మంత్రిని కలిసిన సందర్భంగా కప్పర ప్రసాద్‌రావు శుభాకాంక్షలు తెలియజేయగా, ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బండి సంజయ్ పేర్కొన్నట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అప్పని శంకర్‌రావు.




లోకల్ గైడ్. ఖమ్మంఉద్యోగ భద్రత కల్పించి, పనికి తగ్గ వేతనం చెల్లించాలిటిపియుఎస్ జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్‌ఖమ్మం, జూన్ 30 :తెలంగాణ ప్రయివేట్ ఉద్యోగ సంఘం(టిపియుఎస్) జిల్లా అధ్యక్షుడిగా అప్పని శంకర్‌రావును నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌ఛార్జి మారేపల్లి వెంకట్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయ్నన మాట్లాడుతూ శంకర్‌రావు నియామకం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు సమక్షంలోజరిగినట్లు తెలిపారు. ప్రయివేట్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కోసం తమ సంఘం పోరాడుత్నందన్నారు. జిల్లా అధ్యక్షులు అప్పని శంకర్‌రావు మాట్లాడుతూ ప్రయివేట్ ఉద్యోగుల పనిగంటలు తగ్గించాలని, అదనపు గంటలు పని చేస్తే దానికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. ఈఎస్‌ఐ, పిఎఫ్, మహిళా ఉద్యోగులకు రవాణాసౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రయివేట ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ సంఘంకృషి చేస్తుందన్నారు. త్వరలోనే సంఘ సభ్యత్వాన్ని ప్రారంభించి పూర్తి స్థాయి కమిటీనిఎన్నకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కోటి, సెక్రటరీరామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ రాజా రత్నం, పట్టణ కార్యదర్శి షేక్ రాజిఖ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

– హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు లేదు:

– పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్



మహబూబ్ నగర్ జూన్ 30 లోకల్ గైడ్ ప్రతినిధి జీ.వి.గౌడ్

రైతుల పేరుతో రాజకీయాలు చేసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని, రైతులను మోసం చేసిన చరిత్ర ఆ పార్టీదేనని జడ్చర్ల పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన ఆయన, "ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుని మాట్లాడండి. రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా?" అని ప్రశ్నించారు.రైతులకు రుణమాఫీ కాలేదంటూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీష్ రావు, బీఆర్ఎస్ పాలనలో ఎంతమంది రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేశారో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. పదేళ్లు అధికారంలో ఉండి రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.జడ్చర్లలో నిర్వహించిన ఫంక్షన్ హాల్ సమావేశానికి వచ్చిన జనాన్ని చూసి "బీఆర్ఎస్ గెలుస్తుంది" అని చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. సభలకు జనాలు రావడం ఒకటి, ప్రజల తీర్పు మరోటి అని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని, చెప్పిన హామీల అమలు దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.ముఖ్యమంత్రి గౌరవం గురించి మాట్లాడే ముందు మీ మామ కేసీఆర్ పాలన ఎలా సాగిందో గుర్తు చేసుకోవాలని హరీష్ రావుకు సూచించారు. ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసి ప్రజలకు దూరంగా ఉన్న నాయకులు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత హరీష్ రావుకు లేదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు రోడ్లపై ధాన్యం కుప్పలు వేసుకుని రోజుల తరబడి ఎదురుచూసిన సంఘటనలను తెలంగాణ ప్రజలు మర్చిపోలేదన్నారు. రైతులు వర్షంలో తడుస్తూ, కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడిన పరిస్థితులు బీఆర్ఎస్ పాలనలోనే జరిగాయని గుర్తు చేశారు.ఎస్ఐఆర్ పేరుతో సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. ఆ పార్టీలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ముగ్గురే ప్రచార ముఖచిత్రాలుగా మిగిలిపోయారని, ఇతర నేతలకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. "బీఆర్ఎస్‌లో మిగతా నాయకులు లేరా? ప్రతి సభకు అదే ముగ్గురే ఎందుకు ముఖ్య అతిథులు అవుతున్నారు?"అని నిలదీశారు.ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకుని, గత పదేళ్ల పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులకు సుదర్శన్ గౌడ్ సూచించారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు నిజానిజాలను గమనిస్తున్నారని ఆయన అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనుప కృష్ణయ్య, మండల అధ్యక్షుడు ఎడ్ల చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ నాయకుడు బాలు యాదవ్,అన్మన్గండ్ల వెంకటేష్,కిష్టారం చిరంజీవి,సుతారి ఆంజనేయులు, పండ్ల శ్రీనివాసులు,కావలి పవన్,బూర్గుపల్లి పోలెశివ బండమీది భరత్, కిష్టారం బాగం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు లేదు: పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ జడ్చర్ల: రైతుల పేరుతో రాజకీయాలు చేసే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని, రైతులను మోసం చేసిన చరిత్ర ఆ పార్టీదేనని జడ్చర్ల పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన ఆయన, "ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుని మాట్లాడండి. రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా?" అని ప్రశ్నించారు.రైతులకు రుణమాఫీ కాలేదంటూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీష్ రావు, బీఆర్ఎస్ పాలనలో ఎంతమంది రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేశారో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. పదేళ్లు అధికారంలో ఉండి రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.జడ్చర్లలో నిర్వహించిన ఫంక్షన్ హాల్ సమావేశానికి వచ్చిన జనాన్ని చూసి "బీఆర్ఎస్ గెలుస్తుంది" అని చెప్పడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. సభలకు జనాలు రావడం ఒకటి, ప్రజల తీర్పు మరోటి అని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని, చెప్పిన హామీల అమలు దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.ముఖ్యమంత్రి గౌరవం గురించి మాట్లాడే ముందు మీ మామ కేసీఆర్ పాలన ఎలా సాగిందో గుర్తు చేసుకోవాలని హరీష్ రావుకు సూచించారు. ఫామ్‌హౌస్ రాజకీయాలు చేసి ప్రజలకు దూరంగా ఉన్న నాయకులు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత హరీష్ రావుకు లేదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు రోడ్లపై ధాన్యం కుప్పలు వేసుకుని రోజుల తరబడి ఎదురుచూసిన సంఘటనలను తెలంగాణ ప్రజలు మర్చిపోలేదన్నారు. రైతులు వర్షంలో తడుస్తూ, కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడిన పరిస్థితులు బీఆర్ఎస్ పాలనలోనే జరిగాయని గుర్తు చేశారు.ఎస్ఐఆర్ పేరుతో సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. ఆ పార్టీలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ముగ్గురే ప్రచార ముఖచిత్రాలుగా మిగిలిపోయారని, ఇతర నేతలకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. "బీఆర్ఎస్‌లో మిగతా నాయకులు లేరా? ప్రతి సభకు అదే ముగ్గురే ఎందుకు ముఖ్య అతిథులు అవుతున్నారు?" అని నిలదీశారు.ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకుని, గత పదేళ్ల పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులకు సుదర్శన్ గౌడ్ సూచించారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు నిజానిజాలను గమనిస్తున్నారని ఆయన అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనుప కృష్ణయ్య, మండల అధ్యక్షుడు ఎడ్ల చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ నాయకుడు బాలు యాదవ్,అన్మన్గండ్ల వెంకటేష్,కిష్టారం చిరంజీవి,సుతారి ఆంజనేయులు, పండ్ల శ్రీనివాసులు,కావలి పవన్,బూర్గుపల్లి పోలెశివ బండమీది భరత్, కిష్టారం బాగం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు

## జిల్లా వ్యవసాయ అధికారి రిటైర్మెంట్ సన్మాన సభ



లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ జిల్లాకేంద్రంలో తేజ ఫంక్షన్ హాల్ నందు జిల్లా వ్యవసాయ అధికారిరిటైర్మెంట్ సందర్భంగా ఘన సన్మాన సభ నిర్వహించిన రిటైర్మెంట్ సన్మాన సభలో దీర్ఘకాలం పాటు అంకితభావంతో సేవలందించిన శ్రీ రాజారత్నం జిల్లా వ్యవసాయ అధికారి గారిని ఘనంగా సత్కరించారు.సభకు ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకటాచారి మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి సేవలను కొనియాడి, వారి క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సహోద్యోగులు, అధికారులు తమ అనుభవాలను పంచుకొని, వారి సేవలను స్మరించుకున్నారు.అనంతరం శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ పొందిన శ్రీ రాజా రత్నం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, తన సేవాకాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహోద్యోగులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో పాల్గొంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాస్; అడిషనల్ డిఆర్డిఏ సత్తయ్య ;డిపిఓ జయసుధ డిపిఆర్ఓ చెన్నమ్మ నూతన జిల్లా వ్యవసాయ అధికారి కవిత ఏవో పర్వీన్ ఖాతూమ్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు మరియు పలువురు ఆహ్వానితులు పాల్గొని పదవీ విరమణ పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల గొం.తు ముగపోయింది పాట బ్రతకాలి.



లోకల్ గైడ్. ఖమ్మం.తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ ప్రజా కళాకారుడు అమరుడు సాయిచంద్ వర్ధంతి సభ అమరవీరుల స్తూపం వద్ద జరిగింది. ఈ వర్ధంతి సభ కు ప్రజా కళాకారుడు పాగి వెంకన్న అధ్యకత వహించారు. ముఖ్య అతిథిగా అడ్వకేట్ ఝుఛ జిల్లా కన్వీనర్ బిచ్చల తిరుమలరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను సాయిగొంతుతో చైతన్యం చేశాడని. ఉద్యమానికి లక్షలాది మంది ప్రజలను పోరాట స్ఫూర్తిని నింపాడని చెప్పారు. మన ఇండియాలో కోస్తే బీసీ ఎస్సీ ఎస్టీ అనబడే బహుజన కులాల్లో ఉన్న ఆవేదన నుంచి తన కుటుంబాలు ఎవరైతే ఈ సమాజం కోసం నువ్వు నిండు సభలో సభను స్వీకరించిన నీ వైపు తిప్పుకున్నా సాయన్నా రాసిన పాటలు మేము కళాకారులం ప్రజా కళాకారులు కలయే మా జీవితం కలలకు మేమంకితం మా జీవన సూత్రంగా బ్రతుకుతం మేము మా కలలు జీవితాంతం బ్రతికుంటయని కలలు నమ్ముకున్న సాయన్నకు పాటతో కన్నీటి నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి ఖమ్మం జిల్లా సీనియర్ జర్నలిస్టు చిత్రా రవి బహుజన నాయకులు కత్తి నెహ్రూ పూలే ఐడియాలజీ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ బహుజన నాయకులు కామేశ్వరరావు తెలంగాణ మరుదశ ఉద్యమకారులు తెలంగాణ శ్రీనివాస్ మరియు శేషు పాగా యోనా ఉద్యమ గాయకులు పమ్మి రవి బొమ్మెర ముత్యం వెంగళ సుధా కుమారి మేడ ముత్తయ్య ప్రజా కళాకారులు దాసరి రాము విడియాల లక్ష్మణ్ మిమిక్రీ భద్ర నకిరికంటి వెంకటేశ్వర్లు ప్రజా ఉద్యమ నాయకులు కళాకారులు మేధావులు ప్రజలందరూ పాల్గొని పాటతో కన్నీటి నివాళులు సాయి చందుకు అర్పించినారు

## ఇంటింటికి అందజేసే గణన ఫారాలను తప్పనిసరిగా పూరించి బూత్ స్థాయి అధికారులకు అందించాలి: జిల్లా కలెక్టర్ హైమావతి

జూలై 24లోగా ఫారాల సమర్పణకు పిలుపు -- గణన ఫారాలు సమర్పించిన వారి వివరాలనే ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చనున్నట్లు వెల్లడి




సిద్దిపేట లోకల్ గైడ్ జూన్ 30: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి అందజేస్తున్న గణన ఫారాలను ప్రతి నమోదిత ఓటరు తప్పనిసరిగా పూరించి తిరిగి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి కోరారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ గణన ఫారాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించి, తాజా ఫోటోను అతికించి పూర్తి చేసిన ఫారాన్ని సంబంధిత అధికారికి అందజేయాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా కూడా ఫారాలు సమర్పించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.ఓటర్ల సౌకర్యార్థం జిల్లా స్థాయితో పాటు ప్రతి శాసనసభ నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసి, పాత ఓటరు జాబితాలు, అవసరమైన సమాచారం అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.సేకరించిన గణన ఫారాల ఆధారంగా జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. గణన ఫారాలు సమర్పించిన వారి వివరాలనే ముసాయిదా ఓటరు జాబితాలో చేర్చనున్నందున, ప్రతి ఓటరు నిర్దేశిత గడువులోపు ఫారాన్ని పూర్తి చేసి బూత్ స్థాయి అధికారికి అందజేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి విజ్ఞప్తి చేశారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రతి కార్యకర్త దగ్గరుండి విజయవంతం చేయాలి. -ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపు..



ఏటూరునాగారం, లోకల్ గైడ్ ప్రతినిధి :- ములుగు జిల్లాలో ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ముమ్మర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ – సార్ ) కార్యక్రమంలో భాగంగా, ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను పార్టీ కార్యకర్తలు, నాయకులు అత్యంత బాధ్యతగా క్షేత్రస్థాయిలో ఉండి నిర్వహించాలని ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు పిలుపునిచ్చారు.ఈ రోజు జిల్లాలోని పలు ప్రాంతాలలో బూత్ స్థాయి నాయకులతో కలిసి ఓటర్ల జాబితా పరిశీలన, ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడికీ ఓటు హక్కు కల్పించేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.కార్యకర్తలకు ముఖ్య సూచనలు గ్రామాల్లో, వార్డుల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకుడిని గుర్తించి, కొత్త ఓటరుగా నమోదు చేయించాలి ఓటరు కార్డులలో తప్పులు, మార్పులు చేర్పులు ఉన్నట్లయితే వాటిని బిఎల్ ఓ లతో కలిసి దగ్గరుండి సవరించాలి అలాగే మరియు మరణించిన వారి వివరాలను, ఊర్లో లేని వారి (డూప్లికేట్) ఓట్లను నిబంధనల ప్రకారం తొలగించేలా క్రమబద్ధీకరించాలి.ప్రతి బూత్ పరిధిలో కార్యకర్తలు చురుగ్గా కదిలి, ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందేలా పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణ, బైకాని ఓదేలు, జంగాలపల్లి సర్పంచ్ ముదతనపల్లి మోహన్, కాకులమర్రి ప్రదీప్ రావు, ఎండి వలి బాబా, కాసిందేపేట సర్పంచ్ అమర్ సింగ్, అనుముల సురేష్, శ్రీనివాసరెడ్డి, కవంపల్లి బాబు, పులుసం పురుషోత్తం, సత్యనారాయణ, నవీన్, నగేష్, యలవర్తి శ్రీనివాస్ రావు తదితర బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య, వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించం: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

చిన్నకోడూరు పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు -- మధ్యాహ్న భోజనం నాణ్యత, వైద్య సేవలపై ఆరా



లోకల్ గైడ్ సిద్దిపేట జూన్ 30:చిన్నకోడూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్య, వైద్య సేవల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముందుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం సాంబారు తయారు చేయకపోవడంపై ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణ ఆహార పట్టికను తప్పనిసరిగా అమలు చేయాలని పలుమార్లు సూచించినా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఫోన్‌లో ఆదేశించారు. ప్రతిరోజూ నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం విద్యార్థులకు సరిపడా, నాణ్యమైన భోజనం అందించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించబోమని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యత, రుచిపై వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన తయారీ, వడ్డింపు ప్రక్రియను ఒక ఉపాధ్యాయుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం చిన్నకోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, బయటి రోగుల నమోదు పుస్తకం, హాజరు నమోదు పుస్తకాన్ని పరిశీలించారు. వైద్యాధికారి, ఆరోగ్య పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో పోలియో చుక్కల కార్యక్రమంలో ఉన్నట్లు సిబ్బంది తెలపడంతో వారితో దృశ్యమాధ్యమం ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లే ముందు తప్పనిసరిగా ఆరోగ్య కేంద్రానికి వచ్చి హాజరు నమోదు పుస్తకంలో సంతకం చేసి, క్షేత్ర పర్యటన వివరాలను కూడా నమోదు చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు.సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు, వైద్య పరికరాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు.

## నేరాల నియంత్రణ, ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి: పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్

గజ్వేల్ గ్రామీణ వలయ కార్యాలయ వార్షిక తనిఖీ -- నాణ్యమైన దర్యాప్తు, కనిపించే పోలీసింగ్, నిఘా వ్యవస్థ బలోపేతానికి ఆదేశాలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 30:గజ్వేల్ గ్రామీణ వలయ కార్యాలయాన్ని పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి కార్యాలయ నిర్వహణ, రికార్డులు, భద్రతా చర్యలు, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి, నేరాల నియంత్రణ, ప్రజా భద్రత, కనిపించే పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.వలయ పరిధిలో నమోదవుతున్న తీవ్రమైన నేరాల కేసులను పరిశీలించిన ఆమె, ముఖ్యంగా బాలలపై లైంగిక నేరాల కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు.



నిర్దేశిత విధి విధానాల ప్రకారం దర్యాప్తు నిర్వహిస్తూ కేసుల విచారణలో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వలయ పరిధిలోని పోలీసు స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, రౌడీషీటర్లు, చరిత్ర కలిగిన నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని ఆదేశించారు. ప్రతి నెల వారి తాజా వివరాలను నమోదు చేయాలని సూచించారు.సామాజిక పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు సైబర్ నేరాలు, రహదారి భద్రత, సామాజిక అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని, అలాగే సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో నిఘా కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ మాదకద్రవ్యాల నిర్మూలన, రహదారి భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గజ్వేల్ గ్రామీణ వలయ కార్యాలయ ఆవరణలో పోలీసు కమిషనర్ మొక్కలు నాటారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆరు నిఘా కెమెరాలు, వాహనాల పార్కింగ్ షెడ్డు ప్రారంభించారు. కార్యక్రమంలో గజ్వేల్ సహాయ పోలీసు కమిషనర్ నర్సింలు, వలయ అధికారి రవిరాజు, ఉప పరిశీలకులు ఆరోగ్యం, రఘుపతి, కృష్ణారెడ్డి, యూనుస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని మందమర్రి మున్సిపల్ పరిధిలోని చత్లాపూర్ గ్రామంలోని డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు,ఇతర అధికారులతో కలిసి సందర్శించి డంపింగ్ యార్డ్,ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,ప్రతిరోజు తడి,పొడి చెత్తను ఇంటింటి నుండి తప్పనిసరిగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని,వ్యర్థాల నిర్వహణలో మెరుగైన చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఇటీవల అకౌంట్స్ విభాగంలో పొంగిన ప్రాంతాన్ని పరిశీలించారు.ఇలాంటి సంఘటనలు పునరాభరణం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని,కార్యాలయ భద్రత,నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.కార్యాలయ ఆవరణలో మీ సేవ కేంద్రాన్ని సందర్శించి సేవలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వివిధ ప్రభుత్వ సేవలు నిమిత్తం మీ సేవా కేంద్రానికి వచ్చే ప్రజలకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ వసంత్,పర్యావరణ ఇంజనీర్ గోపికృష్ణ,రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్,మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అవసరాలకు అనుగుణంగా చేనేత ఉత్పత్తులు పెంచు కోవాలి కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూన్ 30:(లోకల్ గైడ్)అవసరాలకు అనుగుణంగా చేనేత ఉత్పత్తులను పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.సెంటర్ ఆఫ్ హ్యాండ్లూమ్ ఎక్సలెన్స్ ద్వారా నిర్వహిస్తున్న అడ్వాన్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పురోగతిపై మంగళవారం జిల్లా కలెక్టరేట్లో వి.సి.హల్ లో సమీక్ష నిర్వహించారు.చేనేత ఉత్పత్తుల నాణ్యత పెంపు, నూతన డిజైన్ల అభివృద్ధి, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తుల తయారీపై చర్చించారు.హ్యాండ్లూమ్ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను విస్తరించేందుకు రాష్ట్ర, జాతీయ స్థాయి హ్యాండ్లూమ్ ఎక్స్‌పోలు, ప్రదర్శనలు మరియు ఇతర విక్రయ వేదికల్లో పాల్గొనే అవకాశాలపై వివరించారు.వీవర్లు మరియు మాస్టర్ వీవర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా ముడి పదార్థాల లభ్యత, మార్కెటింగ్, ఉపాధి, డిజైన్ అభివృద్ధి, నైపుణ్య శిక్షణ మరియు ఆర్థిక సహాయం వంటి అంశాలపై చర్చించారు.జిల్లా కలెక్టర్ వీవర్ల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.అదనపు హ్యాండ్లూమ్ డైరెక్టర్ ద్వారక , డీఓ రాజేష్, డీఆర్‌డీఏ వెంకట్ రాములు, పీడీ ప్రభుత్వ పథకాలు, శిక్షణ కార్యక్రమాలు మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించారు.

## ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ దరఖాస్తుకు గడువు పొడిగింపు

నారాయణపేట జూన్ 30(లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ సంక్షేమ శాఖ నిర్వహించిన చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం స్ప్రింగ్ సీజన్ 2026 క్రింద, విదేశాలలో ఉన్నత విద్య చదువుతున్న మైనారిటీస్ విద్యార్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులను ఈ నెల 15 వరకు గడువు పొడిగించి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అమెరికా, యుకె, ఆస్ట్రియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స న్యూజిలాండ్ వంటి విదేశీ దేశాల గుర్తింపు పొందిన విశ్వవిద్యాల యాలలో (01.01.2026 నుండి 30.06.2026 వరకు) పోస్ట్ గ్రాడ్యుయేట్ లేదా పిహెచ్ అధ్యయనాలలో ప్రవేశం పొందిన ప్రభుత్వ అర్హత నియమాలన్నింటినీ నెరవేర్చిన అర్హతగల అభ్యర్థులు తమ దరఖాస్తులను వెబ్సైట్లో (ఆఆఆ.వఙశ్రీఖఅ-స్ఖఆఖవజూఖఎం.ఎన్రస్త్ర.ద్రశీజ.ఱఅ) సమర్పించవచ్చని ఆయన అన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను 30.06.2026 సాయంత్రం 5:00 గంటల లోపు ఆన్లైన్లో సమర్పించాలని గతంలో సూచించగా, ఇప్పుడు ఆ చివరి తేదీని జులై 15 వరకు పొడిగించారని ఎం. ఏ. రషీద్ తెలిపారు. తరువాత, దరఖాస్తు దారుని హార్డ్ కాపీ అవసరమైన పత్రాలు,ధృవపత్రాలను ఈ నెల 31సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా మైనార్టీ శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ పథకం క్రింద ఎంపికైన విద్యార్థులకు రూ. 20 లక్షలు మరియు రూ. 60,000 వన్-వే విమాన ఛార్జీఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. పత్రాల పరిశీలన సమయంలో నకిలీ సర్టిఫికెట్లు ఉంటే అభ్యర్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వయస్సు, విద్యార్హత, వార్షిక ఆదాయం మరియు ఇతర ముఖ్యమైన వివరాలతో సహా పథకం యొక్క అన్ని వివరాల కోసం, వెబ్సైట్ను సందర్శించాలని, అర్హులైన మైనారిటీస్ విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం -- లక్ష్యాన్ని మించి చిన్నారులకు పోలియో చుక్కలు

మూడు రోజుల్లో 95,577 మంది చిన్నారులకు పోలియో చుక్కలు -- 101.33 శాతం లక్ష్య సాధన: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 30:జిల్లాలో గత మూడు రోజులుగా నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు.మూడవ రోజు ఆరోగ్య సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ



గతంలో పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి చుక్కలు వేశారు. అలాగే వలస కార్మికులు, ఇటుక బట్టీలు, క్వారీలు, రహదారుల వెంట ఉన్న చిన్నారులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రాకపోకల ప్రాంతాల్లో ప్రత్యేక బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయించినట్లు తెలిపారు.మూడవ రోజు జిల్లాలో 2,54,220 గృహాలను సందర్శించగా, ఇంటింటి ప్రచారం ద్వారా 636 మంది, రాకపోకల కేంద్రాల్లో 22 మంది, సంచార బృందాల ద్వారా 21 మంది, రహదారులపై గుర్తించిన 45 మంది చిన్నారులతో కలిపి మొత్తం 724 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.జిల్లాలో 94,321 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ఉండగా, మూడు రోజుల వ్యవధిలో మొత్తం 95,577 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 101.33 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు డాక్టర్ ధనరాజ్ తెలిపారు.ఈ విజయానికి కృషి చేసిన కార్యక్రమ అధికారులకు, వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, విద్యాశాఖ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ముద్రిత మరియు ప్రసార మాధ్యమాల ప్రతినిధులందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు

సుదీర్ఘ సేవలను కొనియాడిన పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్ -- సన్మాన పత్రాలు, జ్ఞాపికలు అందజేత



**లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 30: సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి మంగళవారం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయ సూపరింటెండెంట్ వై. వెంకటేశ్వరరావు, సహాయ ఉప పోలీసు పరిశీలకులు ఎడ్ల రాంమూర్తి, వరికోటి నవీన్ కుమార్, ప్రధాన కానిస్టేబుల్ మామిడిపల్లి పెంటయ్యలను పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ శాలువాతో సత్కరించి సన్మాన పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీసు శాఖలో అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందడం గర్వకారణమని అన్నారు. సిద్దిపేట పోలీసు విభాగానికి వారు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా పోలీసు కుటుంబంలో సభ్యులుగానే ఉంటారని, ఎలాంటి అవసరం వచ్చినా పోలీసు కమిషనరేట్‌ను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్ (పరిపాలన) కుశాల్కర్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.**

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న నైపుణ్య అభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే చర్యలలో భాగంగా చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండల కేంద్రంలో



చేపట్టిన100పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను సందర్శించారు.ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తు ప్రజలకు మరింత వేగవంతమైన,మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుందని,ఈ క్రమంలో చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన100పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు.ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని,గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ తో కలిసి మునిసిపల్ పరిధిలో అమృత్ 2.0పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణం,పైప్ లైన్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు,వంటశాల,రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు.అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు,విద్యుత్,మూత్రశాలలు,ఇతర అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారం అందించనున్నట్లు తెలిపారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఫిజిక్స్ సబ్జెక్టులో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.అనంతరం చెన్నూరు మున్సిపల్ పరిధిలోని 3,4,11వార్డులలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి పరిశీలించారు.జూలై 24వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హులైన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి,పూరించిన తర్వాత సేకరించాలని,ఫారాల పంపిణీ ప్రక్రియను జూలై1నాటికి పూర్తి చేసి ప్రతి రోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని తెలిపారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఏటూరునాగారం ఏ.ఎస్పీ మనన్ బట్ ఐ.పి.ఎస్..



-వాజేడు, లోకల్ గైడ్ తెలంగాణ ప్రతినిధి :-ములుగు జిల్లా వాజేడు మండలం లోని ముంపు ప్రాంతాలను ఏటూరునాగారం ఏ ఎస్పీ మనన్ బట్ ఐ పిఎస్ ముంపుకు గురి అవుతున్న ప్రాంతాలు పేరూరు మర్రివాగు, టేకులగూడెం వద్ద రెగుమాకు వాగు సతీష్ ఘడ్ సరిహద్దు ప్రాంతం లో పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా ప్రజా లందరు సురక్షతంగా ఉండాలని కోరారు.ఈ సందర్బంగా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రమేష్, మరియు పేరూరు ఎసై జి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు..

## లక్ష్యాన్ని మించి పల్స్ పోలియో చుక్కలు.. జిల్లాలో విజయవంతంగా ముగిసిన మూడు రోజుల కార్యక్రమం

95,577 మంది చిన్నారులకు పోలియో చుక్కలు.. 101.33 శాతం లక్ష్య సాధన: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 30: జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో లక్ష్యాన్ని మించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయగలిగామని పేర్కొన్నారు.మూడవ రోజు ఆరోగ్య సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ గతంలో పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి చుక్కలు వేశారు. అలాగే సంచార బృందాల ద్వారా వలస కుటుంబాలు, ఇటుక బట్టీలు, క్వారీలు, రహదారుల వెంట ఉన్న చిన్నారులతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వంటి రాకపోకల ప్రాంతాల్లో గుర్తించిన పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేశారు.మూడవ రోజు జిల్లాలో మొత్తం 2,54,220 గృహాలను సందర్శించారు. ఇంటింటి సర్వే ద్వారా 636 మంది, రాకపోకల కేంద్రాల్లో 22 మంది, సంచార బృందాల ద్వారా 21 మంది, రహదారులపై గుర్తించిన 45 మంది చిన్నారులతో కలిపి మొత్తం 724 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.జిల్లాలో 94,321 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ఉండగా, మూడు రోజుల కార్యక్రమం ముగిసే నాటికి మొత్తం 95,577 మంది చిన్నారులకు చుక్కలు వేసి 101.33 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు డాక్టర్ ధనరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యక్రమ అధికారులకు, వైద్యాధికారులు, మధ్యస్థ ఆరోగ్య సేవల ప్రదాతలు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, విద్యాశాఖ, ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ముద్రిత మరియు ప్రసార మాధ్యమాల ప్రతినిధులందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడే 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం - ప్రయాణికులు 9959226252 సద్వినియోగం చేసుకోవాలి

వికారాబాద్ డిపో మేనేజర్ నమ్రత



లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ జిల్లాలో ప్రయాణికుల ఆర్టీసీ సౌకర్యం వినియోగించుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ నమ్రత ఒక ప్రకటనలో తెలిపారు నేడే 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు.బుధవారంఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డిపో మేనేజర్ ఫోన్ నెంబర్ 9959226252ప్రయాణికుల సమస్యలు, సూచనలు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించడంఈ కార్యక్రమంలో ప్రయాణికులు బస్సు సౌకర్యాలు, టైమింగ్స్, సిబ్బంది ప్రవర్తన, డిపో పరిధిలోని ఇతర సమస్యలపై నేరుగా డిపో మేనేజర్‌కు తెలియజేయవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైంది.
## - అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చాలి.

- ప్రతి గడపకు ఎన్యుమరేషన్ ఫామ్ అందజేయాలి.
- బిఎల్ఓలకు "సర్" నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తం ఆదేశం.



లోకల్ గైడ్ తాండూర్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైందని సర్ తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు పేర్కొన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి, ఓమ్లా నాయక్ తండా,జైరాం తండా, అడ్కిచెర్ల, పాషాపూర్ గ్రామాల్లో పర్యటించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (г×=) బిఎల్ఓ, బిఎల్ఏ ల పనితీరును పరిశీలించారు. ఈ క్రమంలో తట్టేపల్లి గ్రామంలోని బూత్ నంబర్ 6--9, ఓమ్లా నాయక్ తండా గ్రామంలోని బూత్ నంబర్ 05, అడ్కిచెర్ల గ్రామంలోని బూత్ నంబర్ 02, పాషాపూర్ గ్రామంలోని బూత్ నంబర్ 03, జైరాం తండా బూత్ నంబర్ 04 అలాగే పెద్దేముల్ మండల కేంద్రంలోని బూత్ నంబర్ 25--29 బూత్‌లలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించి, సంబంధిత అధికారుల ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్లకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓటరు జాబితాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో నింపి బిఎల్ఓ లకు సమర్పించాలని అన్నారు.,18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ రియాజ్, పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గోపాల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, సురేష్ ,డివై నర్సిములు, స్థానిక సర్పంచులు, పెద్దేముల్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ్ నగర్ కాలనీలో ఇంటింటి ఓటరు సర్వే నిర్వహణ



లోకల్ గైడ్ఆమనగల్లు, జూన్ 30:రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ఉదయ్ నగర్ కాలనీలో బూత్ నంబర్ 187 పరిధిలో మంగళవారం ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ హాజరై బీఎల్వోలు, బీఎల్ఏలకు సర్వే పత్రాలను అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చెక్కల లక్ష్మణ్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో ముఖ్యమని అన్నారు. ఓటరు వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సవరణలు, మార్పులు, చేర్పులు, తొలగింపులు సకాలంలో పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు.సర్వేలో భాగంగా బీఎల్వోలు, బీఎల్ఏలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. కొత్తగా అర్హత పొందిన వారి వివరాలను నమోదు చేయడంతో పాటు, ఓటరు జాబితాలో అవసరమైన మార్పులపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఏ సాయి, కాలనీ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 70 రోజుల ఉచిత పోలీస్ శిక్షణకు ముగింపు
## ఉద్యోగ సాధనకు నైపుణ్యాలే పునాది: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



లోకల్ గైడ్:ఆమనగల్లు, జూన్ 30 నిరుద్యోగ యువత ఉద్యోగ సాధనలో విజయం సాధించేందుకు నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఎంతో కీలకమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 70 రోజులుగా నిర్వహించిన ఉచిత పోలీస్ ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులను అభినందించిన ఆయన, రాబోయే పోలీస్ నియామక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగం కేవలం ఉపాధి మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన చదువు, శారీరక దృఢత్వం, సమయపాలన, నిరంతర సాధన అవసరమని




సూచించారు. అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా ప్రతి ప్రయత్నాన్ని విజయానికి మెట్టుగా మలుచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలోని "స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా కృత్రిమ మేధ (ఏఐ), ఐటీ, భాషా నైపుణ్యాలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి కల్వకుర్తి నియోజకవర్గ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. "ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగి" అనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ, ఉచితంగా నాణ్యమైన శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ అందించి తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ ప్రభుత్వ ఉద్యోగ లక్ష్య సాధనలో ఎంతో దోహదపడిందని, గ్రామీణ యువతకు ఇలాంటి అవకాశాలు మరింత విస్తరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విశ్వనాథ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యాదయ్య, విజయ్ కుమార్, శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం, వృద్ధాశ్రమం ఆకస్మిక తనిఖీ -
## ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్



నారాయణపేట జూన్ 30: నారాయణపేట పట్టణంలోని బారం బావి వద్ద ఉన్న వృద్ధాశ్రమం, బాలసదనాన్ని మంగళవారం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సాయి మనోజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టికను పరిశీలించి, హోమ్‌లో ఎంతమంది వృద్ధులు, చిన్నారులు ఉన్నారో ఆరా తీశారు. మెనూ ప్రకారం భోజనంపెడుతున్నారా లేదా అని తనిఖీ చేశారు. రోజూ తాజా కూరగాయలు, నాణ్యమైన బియ్యంతో వంట చేయాలని, తాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, మూవ్‌మెంట్ రిజిస్టర్, అడ్మిషన్ రిజిస్టర్, డైలీ డైరీలతో పాటు సీసీటీవీ ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యాలయ ఆర్డర్ల ప్రకారమే అడ్మిషన్లు తీసుకుంటున్నారా, సంబంధిత వ్యక్తులకు పిల్లలను, వృద్ధులను అప్పగిస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. హోమ్‌లో నిల్వ ఉంచిన మందులు, టాబ్లెట్లు, సిరప్‌ల ఎక్స్‌పైరీ మందులు వెంటనే తొలగించాలని సూచించారు.అనంతరం వృద్ధులు, చిన్నారులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు, ఇతర అవసరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి బిస్కెట్లు పంపిణీ చేసి, బంధువుల వివరాలు ఆరా తీశారు. బెడ్ రూమ్‌లు, బాత్‌రూమ్‌లు, వాష్‌రూమ్‌లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, లైట్లు, ఫ్యాన్లు పనిచేసేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లులు తీసుకొని రిజిస్టర్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జడ్జి బి. సాయి మనోజ్ ఆదేశించారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేకే ఎమ్మెల్యేపై అపనిందలు..
## కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్మంచిర్యాల నియోజకవర్గంలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాల ఎమ్మెల్యే కోకిరాల ప్రేమ్ సాగర్ రావు అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుంటే తమ ఉనికి కోల్పోతాం అనుకుంటున్న బిజెపి నాయకులు కార్పొరేటర్లు తమ ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మేయర్ ధర్ని మధుకర్,పలువురు కార్పొరేటర్లు ఆరోపించారు.మంగళవారం వారు మంచిర్యాల కాలేజ్ రోడ్ లోని మహాప్రస్థానంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు.మంచిర్యాల శాసనసభ్యులు నియోజకవర్గంలో విద్యా,వైద్యం,నగర అభివృద్ధిని బీజేపీ నాయకులు కార్పొరేటర్లు ఓర్వలేకపోతున్నారని అందుకనే మున్సిపల్ అజెండా పూర్తి కాకముందు బైకాట్ చేసి గొడవ సృష్టించారని అన్నారు.కేంద్ర నిధులతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొంటున్న బిజెపి తీరు హాస్యాస్పదమన్నారు.దేశంలో రాష్ట్రాల అభివృద్ధికి ఎందుకు సమన్వయం పాటించడం లేదని ప్రశ్నించారు.కార్పొరేషన్ అభివృద్ధిలో వివక్ష లేదన్నారు.మంచిర్యాల కాలేజీ రోడ్డులోని మహా ప్రస్థానంలో దోపిడి జరుగుతుందని తప్పుడు ఆరోపణ చేసిన బీజేపీ నాయకులు తక్షణమే ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు స్రవంతి,హరికృష్ణ,పట్టణ మహిళా అధ్యక్షురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం కార్యక్రమంలో భాగంగా
## పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో
## మొక్కలు నాటిన సంఘ చైర్మన్ మండల అధికారులు...



లోకల్ గైడ్ బయ్యారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి , తహసీల్దార్ నాగరాజు వ్యవసాయ శాఖ అధికారి రాజు కుమార్ , సంఘ డైరెక్టర్లు సిబ్బంది కలిసి మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. హరితహారం కార్యక్రమం ఎంతో కీలకమైనదని, ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులు వేల్పుల శ్రీనువాస్, గంధంపల్లి సర్పంచ్ ప్రవీణ్ నాయక్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## వికారాబాద్ నియోజకవర్గంలో
## రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.



లోకల్ గైడ్, వికారాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రౌడీయిజం, గుండాయిజం పెరిగిపోతోందంటూ స్థానిక బిజెపి నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల కరీంపూర్ గేట్ సమీపంలో జరిగిన ఒక ఘటనను గురించి, గ్రామానికి సర్పంచ్‌గా ఉన్న బీర్ల రాజు పైనే కొందరు రౌడీ షీటర్లు కత్తులతో దాడికి తెగబడ్డారని బిజెపి నాయకుడు ఆరోపించారు. బాధిత సర్పంచ్ బీర్ల రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు కొందరు పాత వీడియోలను అడ్డం పెట్టుకుని మండల నాయకులపై ఒత్తిడి తెస్తున్నారని, తనపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించేందుకు కుట్రలు పన్నారని ఆరోపించారు. అంతేకాకుండా, తాను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన సమయంలో కూడా కాంగ్రెస్ నాయకుల నుంచి పోలీసులకు ఫోన్ కాల్స్ వస్తూనే ఉన్నాయని, దీనివల్ల పోలీసులు తన ఫిర్యాదును సక్రమంగా తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు.?తనపై జరిగిన దాడిని తారుమారు చేసి, తానే కత్తులు తెచ్చినట్లుగా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి రౌడీలను, గుండాలను ప్రోత్సహిస్తే అది ఆ పార్టీకే నష్టమని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో వికారాబాద్ బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు,వికారాబాద్ బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు కె మాధవ రెడ్డి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి ,బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి ధారూర్ బిజెపి మండల అధ్యక్షులు రాజు నాయక్ వికారాబాద్ టౌన్ అధ్యక్షురాలు యాష్కీ శిరీష ,నర్సాపూర్ సర్పంచ్ బీర్ల రాజు,మాజీ సర్పంచ్ ఆనంద్, ఉప సర్పంచ్ మొగులయ్య,వికారాబాద్ బీజేపీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మల్ల రెడ్డి,బీజేపీ టౌన్ జీఎస్ వెంకట్ ,అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## "జై తెలంగాణ అనని నీకు మాట్లాడే హక్కు లేదు"

సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ఆగ్రహం.. మిడ్జిల్‌లో బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన

సబ్ హెడ్డింగ్‌లు:వెంకట్‌రెడ్డి విగ్రహావిష్కరణతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం

"పాలమూరుకు కాంగ్రెస్ చేసింది శూన్యం.. ప్రజలకు సమాధానం చెప్పాలి"

వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ.. బాణాసంచాతో హోరెత్తిన మిడ్జిల్



మిడ్జిల్, జూన్ 30 (లోకల్ గైడ్ ):మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రం మంగళవారం గులాబీ జెండాలతో కిక్కిరిసింది. మాజీ సర్పంచ్ మన్యం రాధిక భర్త, దివంగత మన్యం వెంకట్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు స్వంత నిధులతో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమం భారీ రాజకీయ సభగా మారింది. వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తరలిరావడంతో మండల కేంద్రం గులాబీమయమైంది. భారీ ర్యాలీ, బాణాసంచా, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహాన్ని ప్రదర్శించారు.బీఆర్ఎస్ ఎల్పీ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, మాజీ చైర్మన్లు అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, రజనీ సాయిచంద్ తదితరులు వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.సభలో మాట్లాడిన హరీష్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "జై తెలంగాణ అనని నీకు తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. తెలంగాణ అమరులకు ఎన్నడైనా నివాళులర్పించావా? ఉద్యమంలో పాల్గొనని నీవు తెలంగాణ పేరుతో రాజకీయాలు చేయడం విడ్డూరం" అని మండిపడ్డారు."తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ పెట్టిన చరిత్ర రేవంత్‌ది. వెన్నుపోటు రాజకీయాలు, మాయమాటలు, అబద్ధపు హామీలతో సీఎం అయ్యాడు. ఇప్పుడు ఉద్యమకారులనే విమర్శించడం సిగ్గుచేటు" అని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు జిల్లాను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. "మూడేళ్ల పాలనలో ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టారా? మూడు గజాల కాలువ అయినా తవ్వారా? కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రకు మళ్లిస్తూ పాలమూరును ఎండబెడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు.మిడ్జిల్ మండలానికి కేఎల్ఐ ద్వారా సాగునీరు తీసుకొచ్చింది మాజీ మంత్రి లక్ష్మారెడ్డేనని, దుందుభి నదిపై ఆక్విడెక్ట్ నిర్మాణం కోసం రాత్రింబవళ్లు కష్టపడి పనులు పూర్తి చేశారని గుర్తు చేశారు. "ప్రజల కోసం పనిచేసిన వారిని చరిత్ర గుర్తుంచుకుంటుంది.. ప్రజలను మోసం చేసిన వారిని చరిత్ర క్షమించదు" అని వ్యాఖ్యానించారు.మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, కార్యకర్తలు తమ సొంత డబ్బులతో వెంకట్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమని అన్నారు. వ్యక్తి చనిపోయినా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడిగా వెంకట్‌రెడ్డి పేరు నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుచూరి శ్రీనివాస్‌రెడ్డి, సుధాబాల్‌రెడ్డి పాండు, సుదర్శన్, బాలు, గంజి కృష్ణ, గిరినాయక్, జంగారెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, మతీన్, గోపాల్‌రెడ్డి, నామని శ్రీనివాసులు, శ్రీనివాస్ గౌడ్, చంద్రయ్య గౌడ్, దేవేందర్‌రెడ్డి, భీంరాజ్, బంగారు, జగన్ గౌడ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు మిడ్జిల్ ముస్తాబు

జూలై 4 సభపై జిల్లా యంత్రాంగం ఫుల్ ఫోకస్‌్న క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు పనులు వేగవంతం చేయాలని ఆదేశంఅంబేద్కర్, ద్యాపా గోపాల్ రెడ్డి విగ్రహాల ఏర్పాట్ల పరిశీలనభద్రత, ట్రాఫిక్, పార్కింగ్, విద్యుత్, తాగునీటి ఏర్పాట్లపై అధికారులకు కీలక సూచనలునిర్ణీత గడువులో అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశం



మిడ్జిల్ జూన్ 30(లోకల్ గైడ్ ):జూలై 4న మిడ్జిల్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం మిడ్జిల్‌లో విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన సూచనలు చేశారు.ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దివంగత ద్యాపా గోపాల్ రెడ్డి విగ్రహాల ఏర్పాట్లను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అనంతరం సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, వీఐపీ గ్యాలరీ, ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. శాఖల మధ్య సమన్వయం పెంచి ఎలాంటి లోపాలు లేకుండా అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగేందుకు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటనకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, ఆర్డీవో నవీన్, జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


## విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్
## ఆఫీస్ ప్రాంగణంలో జాతిపిత మహాత్మ గాంధీ,




ఖమ్మం :లోకల్ గైడ్ :విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ ఆఫీస్ ప్రాంగణంలో జాతిపిత మహాత్మ గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ దీ.=.అంబేద్కర్ గార్ల విగ్రహాల పున ప్రతిష్ట కార్యక్రమం గౌరవ డైరెక్టర్ ప్రొడక్ష్, వరంగల్ వంగూరు మోహన్ రావు గారి చేతుల మీదుగా, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారి అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు, అసోసియేన్ నాయకులు, యూనియన్ మరియు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తోటి ఉద్యోగులైన సోదర సోదరీమణులు పాల్గొన్నారు.గత 18 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయ బడిన ఈ పాత విగ్రహాలు చూడడానికి రంగు కోల్పోయి అందవిహీనంగా ఉన్న కారణంగా తోటి యూనియన్, వెల్ఫేర్ అసోసియేషన్, ఇంజనీర్స్ ,అకౌంట్ స్టాఫ్ అధికారుల అందరు సహకారముతో ఈ పాత విగ్రహాల స్థానంలో కొత్త విగ్రహాలను ఈరోజు ఏర్పాటు చేసుకోవడం జరిగినది. అనంతరము సూపరింటెండెంట్ ఇంజనీర్, ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారి అధ్యక్షతన కార్యక్రమం జరిగినది. ఖమ్మం జిల్లాలో వినియోగదారులకు అవసరమయ్యే విధంగా గౌరవ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్ణాటక వరుణ్ రెడ్డి గారి సూచనల మేరకు ప్రణాళిక బద్ధంగా కొత్త విద్యుత్ సబ్స్టేషన్ల నిర్మాణము, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగ విద్యుత్ శాఖ అధికారులు ,సిబ్బంది ముందుకు వెళుతున్నట్టు తెలియజేసినారు డైరెక్టర్ (ప్రాజెక్ట్ )వంగూరి మోహన్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో ఉన్న లోపాలు మెరుగుపరచుకొని ప్రమాదాల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని కచ్చితంగా భద్రత నియమాలను పాటించాలని కోరినారు. సమావేశంలో అందరి చేత ప్రమాదాల నివారణకు, సంస్థ రక్షణకు ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు బాబురావు, నాగేశ్వరరావు ,బద్రుపవార్, రాములు ,రామారావు, శ్రీనివాసరావు , టి.వెంకటేశ్వర్లు, సివిల్ వెంకటేశ్వర్లు ఈఈ ,రమేష్ కుమార్ అకౌంట్ అధికారి శ్రీధర్ , తిరుపతి మరియు యూనియన్ లీడర్లు 1104 శేషగిరిరావు, 327సత్యనారాయణ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం యు శ్రీనివాసరావు, సిఐటియు . ఎం ప్రసాద్, తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ వై వి ఆనంద్ కుమార్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రమేష్ కుమార్, తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు నాగమల్లేశ్వరరావు తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ విక్రమ్. తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ బివిఎస్ మూర్తి, విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జి కృపాకర్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ .సిహెచ్ నాగార్జున, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏ కిరణ్ చక్రవర్తి ,తెలంగాణ స్టేట్ ఎస్టీ విద్యుత్తు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కో క్యా నాయక్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఓసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జి నరేష్ కుమార్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జయశంకర్ ,తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ముస్లిం మైనారిటీ అసోసియేషన్ ఖాదర్ బాబా, తెలంగాణ ఎలక్ట్రిసిటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బి వీరభద్రం తదితరులు హాజరై జాతిపిత మహాత్మా గాంధీ, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గార్లు దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ వారి అడుగుజాడల్లో మనమందరము నడవవలెనని ప్రసంగించినారు.

## పాడి రైతులకు భరోసా..
## లంపి టీకాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

మిడ్జిల్‌లో టీకాల కార్యక్రమం పరిశీలన.. కొత్త పశువైద్య ఉపకేంద్రాల ఏర్పాటుపై సమీక్ష



మిడ్జిల్, జూన్ 30(లోకల్ గైడ్ ):పాడి పశు వులను లంపి స్కిన్ వ్యాధి నుంచి రక్షించేందుకు చేపట్టిన ఉచిత టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం మిడ్జిల్ మండలంలో పరిశీలించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందితో మాట్లాడి టీకాల పురోగతిని సమీక్షించారు. మండలంలో అధిక సంఖ్యలో రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడుతున్న నేపథ్యంలో కొత్త పశువైద్య ఉపకేంద్రాల ఏర్పాటు అవసరంపై ఆరా తీసి, సంబంధిత ప్రతిపాదనల పురోగతిని అధికారులను అడిగి



తెలుసుకున్నారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ అనూప్ శివరాజ్ నుంచి పశువైద్య సేవలు, పాల ఉత్పత్తి పెంపునకు చేపడుతున్న చర్యలు, పశుసంవర్ధక రంగం పరిస్థితిపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు.ఉచిత లంపి టీకాల కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్, మల్లాపూర్, వేముల గ్రామాల్లో మూడు నెలలు దాటిన ప్రతి పాడి, దుక్కి పశువుకు టీకాలు వేయగా, ఒక్కరోజే 564 పశువులకు టీకాలు అందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు లంపి స్కిన్ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ, మూడు నెలలు దాటిన దూడలు, పెద్ద పశువులకు ప్రతి ఏడాది తప్పనిసరిగా నిరోధక టీకా వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, మండల పశువైద్యాధికారి డాక్టర్ అనూప్ శివరాజ్, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

## పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

రూ. 1.71 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 30: నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 171 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద రూ.1,71,19,836 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు



మహమ్మద్ షబ్బీర్ అలీ , వీరితోపాటు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. 118 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ పథకం కింద 1కోటి 18 లక్షల 13,688, 53 మంది లబ్ధినిజామాబాద్ అర్బన్ 30-06-2026పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసారూ. 1.71 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీనిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 171 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద రూ.1,71,19,836 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు, పాల్గొన్నారు వీరితోపాటు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గారు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారం కాకూడదనే లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా 118 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ పథకం కింద 1,18,13,688 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద 53 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.53,06,148 చొప్పున మొత్తం రూ.1,71,19,836 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే అనేక కీలక హామీలను అమలు చేసిందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తాళ్ల గురిజాలలో బడిబాట విజయవంతం.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని తాళ్ళగురిజాల గ్రామ సర్పంచ్ వంగ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం విజయవంతమైంది.ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 30మంది విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా100శాతం ఫలితాలతో ముందుకు సాగుతున్న తాళ్ళగురిజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్య,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,ఉత్తమ బోధనతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రభుత్వ పాఠశాలలో ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ విద్యను ఆదరించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్,ఉపసర్పంచ్ డాకూరి సురేష్,వార్డు సభ్యులు గొట్టిపర్తి కోటయ్య,గాజుల వెంకటేష్,మొలుగురి సురేందర్,యూత్ ప్రెసిడెంట్ తోట నరేష్,ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ చిలుముల సాయికుమార్,బాల నాందేవ్,సింగం బక్కన్న,ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలి.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని బలాహన్ పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు.సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం సంతకాల సేకరణ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుపిల్లలకు కనీస ప్రాథమిక విద్యను కూడా అందించలేని స్థితిలో సామాజిక అసమానతలు ఎందుకు అని,గత ప్రభుత్వం బంగారు తెలంగాణ అని ప్రస్తుత ప్రభుత్వ పాలన రైజింగ్ తెలంగాణ 2047అని బడ్జెట్ పెట్టి కోట్లాది రూపాయలు వారికి అవసరమైన వాటి కోసం వెచ్చిస్తున్నారు తప్ప పేద విద్యార్థుల చదువులకు పాఠశాల మాత్రం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నేడు ప్రభుత్వ పెద్దల విగ్రహాలు పెడతామని ప్రకటిస్తున్నారు తప్ప విద్యార్థులకు ఒక పాఠశాల ఏర్పాటు చేయలేక పోతున్నారు అని,పేద గిరిజన ఆదివాసి విద్యార్థులకు పాఠశాల లేక పసిప్రాయంలోనే బాల కార్మికులుగా మారుతున్నారని,పాఠశాల లేకపోతే చదువుకొనే హక్కు లేనట్లే కదా అని ఆయన అన్నారు.ఇక్కడ విద్యార్థులకు పాఠశాల లేక పోనురాను 6కిలోమీటర్ల దూరం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ నడుచుకుంటు వేరే గ్రామానికి వెళ్లి చదువుకోవలసి వస్తుందని,విద్య హక్కు చట్టం 2009ప్రకారం రానుపోను 5 కిలోమీటర్ల పరిధిలో పాఠశాల ఉండాలి,రాజ్యాంగ సవరణ 86ద్వారా ప్రతి విద్యార్థికి 14ఏళు వయస్సు వరకు ఉచిత విద్యకు ప్రభుత్వం ఉచిత యూనిఫామ్స్,పుస్తకాలు అందించి విద్యను అందించడం చట్టం చేసింది కానీ రాష్ట్రంలో దాన్ని సర్కార్ ఉల్లంఘించి రాజ్యాంగం కల్పించిన చదువుకునే హక్కు లేకుండా చేస్తుందని,విద్యను సామాజిక న్యాయం సాధనంగా చూడాల్సిన ప్రభుత్వం దాన్ని మార్కెట్ శక్తులకు అప్పగించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పం లేకపోవడం,ఉన్న వనరులను సక్రమంగా వినియోగించకపోవడం ప్రణాళిక లోపాలు బలా హన్ పూర్ గ్రామం వంటి ప్రాంతాల్లో విద్య సంక్షోభాన్ని మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయని ఇప్పటికైనా ప్రజల ప్రయోజనాల కోసం పనిచేయాలని ప్రభుత్వ పాఠశాలను అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని వెంటనే పాఠశాల మంజూరు అయ్యేలా కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నరాల ప్రహ్లాద్,కొండు సాయి కుమార్,మాలం తిరుపతి,రాలి లక్ష్మి,తుంగెడ మధునక్క,దూలం పద్మ,రాలి మల్లేశ్వరి,ఎలిగేటి మధునమ్మ,రాలి దివ్య,మడే గంగమ్మ,బత్తిని సాలక్క,ఆత్రం అంజలి,దూలం మొండక్క,దూలం లక్ష్మి,దూలం కమల,దూలం సుమలత,దూలం రేణుక,దూలం సీతమ్మ,మడే శ్రీలత,మడే గంగక్క,జపం సంతరి,జపం బొంద అక్క,మడే దేవేంద్ర,అగ్గిల కమల,మడే రాముబాయి,బుర్సా భీమక్క,ఎలిగేటి సాయి కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సాధారణ సమావేశం ప్రభుత్వ విప్ విజయరమణ రావు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 30 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం రోజున మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాల్గొని మున్సిపల్ అభివృద్ధికి




సంబందించిన పలు అంశాలపై చర్చించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ , వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యనాయకుల సమావేశనికి ఆహ్వానం తెలిపిన -ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్.



ములుగు, లోకల్ గైడ్ :- జులై 1వ తారీఖున అనగా బుధవారం రోజున ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మధ్యాహ్నం 03.00 గంటలకు గాను ములుగు, మల్లంపల్లి, గోవిందరావ్ పేట, వెంకటాపూర్, కొత్తగూడ, గంగారాం మండలాలకు గాను, అదేవిధంగా సాయంత్రం 04.00 గంటలకు గాను మంగపేట, ఏటూరునాగారం, తాడ్వాయి, కన్నాయిగూడెం, మండలాల లోనీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఙ(బూత్ లెవల్ ఏజెంట్ ) ల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఙ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం శాసనసభ సభ్యులు తెల్లం వెంకట్రావ్, ములుగు జిల్లా (బి.ఎల్.ఏ) ఇంచార్జి ఐతే ప్రకాష్ రెడ్డి హాజరు కానున్న ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు ఙ అన్ని బూత్ ల ఏజెంట్ లు తప్పకుండ హాజరు కావాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఓ మీడియా కీ వెల్లడించడం జరిగింది.

## రైతుల నీటి సమస్య ను పరిస్కరించనున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి



తాడ్వాయి లోకల్ గైడ్ తెలంగాణ ప్రతినిధి :-ములుగు జిల్లా తాడ్వాయి మండలం కామారం గ్రామంలోని జిన్నెల చెరువు కింద సుమారు 600 ఎకరాల వ్యవసాయ సాగు భూములకు చేరువు ద్వారా నీటిని విడుదల చేసుకుంటూ పంటలు పండించే రైతులకు గత కొన్ని రోజులుగా చెరువు తూము చెడిపోగాజిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా అధికారులను పిలిపించి తూము శాశ్వత నిర్మాణానికి ఆదేశించారు వర్షా కాలం మొదలైనప్పటి అధికారులు జనవరిలో పనులను మొదలు పెట్టాలని వివరించగా జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణివారి సొంత ఖర్చులతో పంటలకు ఎటువంటి నష్టం కలుగకుండా పంటలకు చెరువు ద్వారా నీటిని విడుదల చేసుకునే విధంగా తాత్కాలిక మరమ్మతులు చేపిస్తున్నారు ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తమ గ్రామ రైతుల కోసం తీసుకున్న నిర్ణయానికి గ్రామ రైతులు అందరూ వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబిజిరామ్ జి బిల్లును రద్దు చేయాలి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

జూలై1న పంచాయతీ కార్యాలయాల ముందు నిరసన జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ, కార్యదర్శి కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూన్ 30 : పి వి జి రామ్ జి బిల్లు రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీ ణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి కృష్ణ కొండబోయిన నాగేశ్వరరావు లు డిమాండ్ చేశారు. మంగళవారం కేశగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2004లో యూపీఏ కేంద్ర ప్రభుత్వం వామపక్షాలు సాధించుకున్న మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తూ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పేదల నుండి ఉపాధి దూరం చేయుటకు విభిజి రాంజీ బిల్లును తీసుకువచ్చి జులై 1 నుండి అమలు చేయనున్నట్లు ప్రకటించిందని కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు భరాయించాల అనడం 125 రోజుల పని దినాలు కల్పిస్తున్న బడ్జెట్లో మూడున్నర లక్షల కోట్లు కేటాయించాలి కానీ కేవలం ఈ సంవత్సరం బడ్జెట్లో 90 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని రెండు పూటల ఫోటో విధానం తదితర అంశాలతో తీసుకువచ్చిన ఈ కొత్త బిల్లు పేదలను ఉపాధి పనికి దూరం చేయడమే అని వారు ఆవేదన వ్యక్తం చేశారు కొత్తగా తీసుకొచ్చిన విబిజిరామ్ జి పథకాన్ని రద్దు చేసి ఉపాధి హామీ గ్యారంటీ చట్టాన్ని కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు కొలతలతో సంబంధం లేకుండా రెండు వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి రూ 600 చెల్లించాలని కేంద్ర బీజేపీ విధానాన్ని నిరసిస్తూ ఈనెల1 తేదీన రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు వినతి పత్రాలు సమర్పించి ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమాలు సంఘం నాయకులు యనమనగండ్ల రవి , ఆమంచి అంజయ్య , కిన్నెర రామచంద్రయ్య , చింతపల్లి ప్రసాద్ , బలమల్ల యోహాన్ , ఇటుకల లెనిన్ , తూము సుధాకర్ , బాణాల శ్రీనివాసరావు ,చల్ల మల్లమ్మ , గుమ్మ నరసింహారావు , పాసిని నాగేశ్వరరావు , రామచంద్రయ్య , షేక్ సైదులు , దాసరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చర్లలోని గిరిజన పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో రాహుల్

ఉద్దీపకం వర్క్‌బుక్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశం



చర్ల : లోకల్ గైడ్ (భద్రాద్రి జిల్లా బ్యూరో):గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపీఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు పునాది స్థాయి నుంచే నాణ్యమైన విద్య అందించేందుకు ఉద్దీపకం వర్క్‌బుక్‌లోని అంశాలను ప్రతి విద్యార్థికి పూర్తిగా అర్థమయ్యేలా బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు



అధికారి బి. రాహుల్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం చర్ల మండలంలోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉన్న మారుమూల అటవీ ప్రాంతంలోని చెన్నాపురం, ఉయ్యాలమడుగు జీపీఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా విద్యార్థులతో మమేకమైన రాహుల్ కొంతసేపు ఉపాధ్యాయుడి పాత్రలో బోధించి, అనంతరం విద్యార్థుల నుంచి ఉద్దీపకం వర్క్‌బుక్‌లోని అంశాలపై ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వర్క్‌బుక్ అంశాలు, చతుర్వేద ప్రక్రియల్లో వెనుకబడి ఉన్నట్లు గుర్తించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థికి ఉద్దీపకం వర్క్‌బుక్‌లోని అంశాలు తప్పనిసరిగా తెలిసి ఉండేలా బోధించాలని, ప్రతిరోజూ వర్క్‌బుక్ నిర్వహణ సక్రమంగా జరగాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరిచి పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిల్లలు ఉద్దీపకం వర్క్‌బుక్‌ను అర్థం చేసుకుని స్వయంగా రాసేలా ప్రోత్సహించాలని చెప్పారు. చెన్నాపురం పాఠశాలలో ప్రస్తుతం 55 మంది విద్యార్థులు చదువుతున్నందున అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని కోరగా, త్వరలోనే మరో ఉపాధ్యాయుడిని నియమిస్తామని పీవో హామీ ఇచ్చారు. అనంతరం ఐటిడిఏ పీవో ఆదేశాల మేరకు డిప్యూటీ డైరెక్టర్ (గిరిజన సంక్షేమం) చందన తిమ్మిరిగూడెం జీపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యా బోధన తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ చందన, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన గజెల్లి వెంకటయ్య.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ 10వేలు పెంచాలని పార్లమెంటులో గలం విప్పిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి ఆత్మీయ సన్మానం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెద్దపల్లి ఎంపీ సింగరేణి వ్యాప్తంగా కోలిండియా వ్యాప్తంగా పదవి విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని గత కొన్ని మాసాల క్రితం వినతి పత్రం ద్వారా తెలియజేసినట్లు పేర్కొన్నారు.అతి తక్కువ పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగుల జీవన విధానం అతి దుర్భరంగా ఉన్నదని విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ పెంచే విధంగా కోల్ ఇండియా యజమాన్యం,కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి పెన్షన్ పెంచే విధంగా కృషి చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసిన మేరకు సింగరేణి,కోల్ ఇండియా వ్యాప్తంగా అతి తక్కువ పెన్షన్ పొందుతున్న కోల్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 10వేల వరకు పెంచాలని పార్లమెంటులో తన గళం విప్పి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన పెద్దపెల్లి ఎంపీకి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పక్షాన విశ్రాంత ఉద్యోగుల కోల్ మైన్స్ పెన్షన్ పెంపుదల కోసం పోరాడుతున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



మంగపేట లోకల్ గైడ్ తెలంగాణ ప్రతినిధి:- ములుగు జిల్లా మంగపేట తిమ్మంపేట గ్రామంలో మంగళవారం. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.- అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్టకు 9 వేలు ఆర్థిక సాయం అందించిన తిమ్మంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో. భద్రాచలం ఆలయ ట్రస్ట్ డైరెక్టర్ పూజారి సురేంద్రబాబు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు. మాజీ జెడ్పిటిసి ఆక రాధాకృష్ణ. తిమ్మంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్న పెల్లి రాంబాబు. మల్లూరు ట్రస్ట్ డైరెక్టర్ బోడ బురయ్య. ఐ ఎన్ టి సి మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి. మండల నాయకులు జనగం రామచంద్ర రావు. బంబోతుల మురళిగుండు ప్రసాద్.బాసారి కాని హరికృష్ణ. బాసారి కాని నాగార్జున. లొంక రాజు. తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లా అఖిలభారత రైతుకూలీ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

జిల్లా అధ్యక్షునిగా కామ్రేడ్ బజ్జూరి వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి గా వై. ప్రకాష్



ఖమ్మం జిల్లా , కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూన్ 30 : అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా రఘునాధపాలెం గ్రామంలో జరిగిన పదవ మహాసభలో జిల్లా అధ్యక్షులుగా కామ్రేడ్ బజ్జూరి వెంకట్రామిరెడ్డి , ప్రధాన కార్యదర్శిగా వై. ప్రకాష్ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరితోపాటు ఉపాధ్యక్షులుగా శీలం సుదర్శన్ సహాయ కార్యదర్శిగా కలకొండ సురేష్ కోశాధికారిగా గొర్రెపాటి వీర స్వాముల తోపాటు మొత్తం 21 మందితో అఖిలభారత రైతు కూలిసంఘం ఏఐకే ఎమ్మెస్ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అనంతరం రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుశ్రీ అనుసరించుతున్న రైతు కూలి వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని సభలో ఈ క్రింది తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగింది.సీతారామ ప్రాజెక్టుకు వెంటనే నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టు పూర్తి చేయాలని వి బి జి రాంజీ పథకాన్ని రద్దుచేసి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఎం ఎస్ పి చట్టబద్రత హక్కు కల్పించాలని కల్తీ విత్తనాలు ఎరువులను అరికట్టాలని నకిలీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రైతాంగానికి సబ్సిడీపై ఎరువులు విత్తనాలు వ్యవసాయ పనిముట్లు అందించాలని యూరియా కపాస్ యాప్ ను రద్దుచేసి పాత పద్ధతిలోనే కొనసాగించాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నుండి భారత్ వై తొలగాలని భూభారతిలో పెండింగ్ లో ఉన్న రైతుల పట్టాదారు పాస్ బుక్కులను విడుదల చేయాలని బ్యాంకు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని తదితర తీర్మాలను మహాసభలో ప్రవేశపెట్టడం జరిగింది అనంతరం సభ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది భవిష్యత్తులో జరిగే ఆందోళన కార్యక్రమాలలోరైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలలో పోరాటాలలో భాగస్వాములు కావాలని మహాసభలో నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఉంటే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, నైపుణ్యాధారిత అభ్యాసం మరింత అభివృద్ధి చెందుతుంది- తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్, ఐఏఎస్ నవీన్ నికోలస్.

**సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదర్శ సైన్స్, నైపుణ్య ప్రయోగశాలలను ప్రారంభించిన పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, ఐ ఏ ఎస్ డాక్టర్ ఈ నవీన్ నీకోలాస్.**






రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఉంటే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం, నైపుణ్యాధారిత అభ్యాసం మరింత అభివృద్ధి చెందుతుందని తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్, ఐఏఎస్ నవీన్ నికోలస్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం సాహెబ్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో , ఏర్పాటు చేసిన ఆదర్శ ప్రయోగశాల సముదాయాన్ని అయన ప్రారంభించారు. ఇందులో భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, అపారెల్ (దుస్తుల తయారీ) ల్యాబ్, ఫుడ్ అండ్ బెవరేజెస్ ల్యాబ్‌లను పరిశీలించారు. ఈ ఆదర్శ ప్రయోగశాల సముదాయాన్ని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం ఆధ్వర్యంలో డైరెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో అభివృద్ధి చేశారు. భౌతిక శాస్త్ర ప్రయోగశాలను నార్డ్ అభయ సంస్థ భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవం అనంతరం డైరెక్టర్ ప్రయోగశాలలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. వారు నిర్వహిస్తున్న ప్రయోగాలను పరిశీలించి వారి ఆసక్తి, ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పనితీరును ప్రశంసించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, విద్యా వాతావరణం అత్యుత్తమంగా ఉన్నాయన్నారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ప్రయోగశాలలు, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు కలిసివస్తే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, నైపుణ్యాధారిత అభ్యాసం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ పనులను ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) శ్రీ ఎస్. ప్రదీప్ కుమార్ పర్యవేక్షణలో నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతను ప్రత్యేకంగా అభినందించిన డైరెక్టర్, రాష్ట్రంలోని ఇతర పాఠశాలలకు ఇది ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జూలై 2 విజయోత్సవ సభను విజయవంతం చేయండి -- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపు



లోకల్ గైడ్ ఆమనగల్లు జూన్ 30కల్వకుర్తి: ప్రజాపాలన ప్రగతి నివేదిక బస్సు యాత్ర ముగింపు సందర్భంగా జులై 2న కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్న విజయోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ సభకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు హాజరుకానున్నారు. ముఖ్యంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు చిక్కుడు వంశీకృష్ణ, డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, తుడి మేఘా రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. సభను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గాంధీ , అంబేద్కర్ ల లో మంచిని గ్రహించాలి ఖమ్మం విద్యుత్ శాఖ ఆఫీసు ప్రాంగణంలో విగ్రహాల పునః ప్రతిష్ఠ

**విద్యుత్ శాఖ లో ప్రమాదాలు నివారించుదాం : వరంగల్ డైరెక్టర్ వంగూరి మోహనరావు .**



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం విద్యుత్ సర్కిల్ ఆఫీసు ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల చెడిపోయిన కారణంగా వాటి స్థానములు కొత్తవి ప్రతిష్టాపన కార్యక్రమం జరిగినది . ఈ కార్యక్రమానికి డిపార్ట్మెంట్లో ఉన్న ఇంజనీర్లు , యూనియన్లు , ఇంజనీరింగ్ అసోసియేషన్లు , వెల్ఫేర్ అసోసియేషన్ లు అందరూ కాంట్రిబ్యూషన్ ద్వారా నూతన విగ్రహాలను ప్రతిష్టించారు . సూపరిండెంట్ ఇంజనీర్ ఈ శ్రీనివాస చారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగినది . ఖమ్మం జిల్లాలో వినియోగదారులకు అవసరమయ్యే విధంగా ప్రణాళికలు కొత్త విద్యుత్ సబ్స్టేషన్ల నిర్మించి మారుతున్న పరిస్థితులకు , వాతావరణాలకు అనుగుణంగా ఎంతో ఎన్నో మార్పులకు , ప్రభుత్వ , అధికారుల , విద్యుత్ శాఖ అధికారులు , సిబ్బందితో ముందుకు వెళుతున్నట్టు తెలియజేసినారు . డైరెక్టర్ (ప్రాజెక్ట్ ) వంగూరి మోహన్ అంబేద్కర్ , గాంధీ విగ్రహాలను ఆవిష్కరించి పూల మాల తో నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో ఉన్న లోపాలు మెరుగుపరచుకొని ప్రమాదాల నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని కచ్చితంగా భద్రత నియమాలను పాటించాలని కోరారు . సమావేశంలో అందరి చేత ప్రమాదాల నివారణకు , సంస్థ రక్షణకు ప్రతిజ్ఞ చేయించినారు . ఈ కార్యక్రమంలో యూనియన్ ఇంజనీర్లు బాబురావు , నాగేశ్వరరావు , బద్రుపవార్ , రాములు , రామారావు , శ్రీనివాసరావు , టి.వెంకటేశ్వర్లు , సివిల్ వెంకటేశ్వర్లు రమేష్ కుమార్ , అకౌంట్ అధికారి శ్రీధర్ , పి ఓ తిరుపతి వీరితో పాటు యూనియన్ లీడర్లు 1104 శేషగిరిరావు , 327 సత్యనారాయణ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం యు శ్రీనివాసరావు , సిఐటియు . ఎం ప్రసాద్ , తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ వై వి ఆనంద్ కుమార్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రమేష్ కుమార్ , తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు నాగమల్లేశ్వరరావు , తెలంగాణ స్టేట్



ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ విక్రమ్ , తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ బివిఎస్ మూర్తి , విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జి కృపాకర్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సిహెచ్ నాగార్జున , తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏ కిరణ్ చక్రవర్తి , తెలంగాణ స్టేట్ ఎస్టీ విద్యుత్తు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోక్యా నాయక్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఓసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జి నరేష్ కుమార్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జయశంకర్ , తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ముస్లిం మైనారిటీ అసోసియేషన్ ఖాదర్ బాబా , తెలంగాణ ఎలక్ట్రిసిటీ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బి వీరభద్రం తదితరులు హాజరై ప్రసంగించారు .

# నేటి నిర్మాణ వ్యర్థాలే రేపటి విలువైన వనరులు

**రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి. జనార్ధన్ రెడ్డి**




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్30(లోకల్ గైడ్ న్యూస్):నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణతో పర్యావరణ పరిరక్షణతో పాటు సహజ వనరుల సంరక్షణ సాధ్యం.జీడబ్ల్యూఎంసీ--ఆస్కీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవగాహన శిక్షణ కార్యక్రమంహనుమకొండ లో నిర్మాణ కూల్చివేత వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా శాస్త్రీయంగా నిర్వహిస్తే అవే రేపటి విలువైన వనరులుగా మారుతాయని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి. జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ), ఆస్కీ సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులకు ఒకరోజు నాయకత్వ అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, నిర్మాణ వ్యర్థాలను చెరువులు, కుంటలు, రహదారుల పక్కన లేదా ఖాళీ స్థలాల్లో పారవేయడం వల్ల పర్యావరణ, ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. వాటిని శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, వర్గీకరించి, ప్రాసెసింగ్ చేసి పునర్వినియోగంలోకి తీసుకురావడం ద్వారా సహజ వనరులను సంరక్షించడంతో పాటు నిర్మాణ వ్యయాన్ని కూడా తగ్గించవచ్చని తెలిపారు. కాంక్రీట్, ఇటుకలు, రాళ్లు, ఇసుక వంటి నిర్మాణ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి పేవర్ బ్లాకులు, కర్బ్ స్టోన్లు, రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనుల్లో వినియోగించవచ్చని వివరించారు. అధికారులు సమస్యలు వచ్చిన తర్వాత స్పందించే విధానానికి బదులుగా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ఆస్కీ ఆధ్వర్యంలో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై దేశంలోనే తొలిసారిగా వరంగల్‌లో సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలకు శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. 2012లో నిర్వహించిన శానిటేషన్ ఛాంపియన్‌షిప్ కార్యక్రమం ద్వారా దేశంలో క్లీన్ సిటీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రముఖ సినీ నటుడు అమీర్ ఖాన్ నిర్వహించిన సత్యమేవ జయతే కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను దేశవ్యాప్తంగా పరిచయం చేసినట్లు తెలిపారు. నిర్మాణ వ్యర్థాల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే వరంగల్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. వ్యర్థాలను ఒక సమస్యగా కాకుండా విలువైన వనరుగా చూడాలని, రీసైక్లింగ్ ద్వారా సుస్థిర అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నిర్మాణ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరులను సంరక్షించగలమని ఆయన వివరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ:నగరాల్లో నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో సీ అండ్ డీ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ అత్యవసరమని అన్నారు. నిర్మాణ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సేకరణ, రవాణా, రీసైక్లింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ:మాట్లాడుతూ, గ్రేటర్ వరంగల్‌లో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణ కోసం సుమారు ఏడు ఎకరాల విస్తీర్ణంలో రూ. 8.70 కోట్ల వ్యయంతో సీ అండ్ డీ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో విజయవంతంగా పనిచేస్తున్న సీ అండ్ డీ ప్లాంట్ల తరహాలో వరంగల్‌లోనూ ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టు అమలులో ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ తదితర శాఖలను ప్రారంభం నుంచే భాగస్వాములను చేశామని పేర్కొన్నారు. ఈ శిక్షణలో పొందిన అవగాహనను క్షేత్రస్థాయిలో అమలు చేసి నిర్మాణ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. వర్క్‌షాప్‌లో సీ అండ్ డీ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2025, వ్యర్థాల సేకరణ, రవాణా, శాస్త్రీయ నిర్వహణ, రీసైక్లింగ్, పునర్వినియోగం, అమలు విధానాలు, ఉత్తమ పద్ధతులపై నిపుణులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆస్కీ ప్రతినిధులు కోటేశ్వరరావు, శ్యామ్ రాథోడ్, రాష్ట్రంలోని 15 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి మండల పరిధిలోని



లోకల్ గైడ్ గోపన్నపల్లి తండా గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ విరాంజనేయ స్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కిరీట సమర్పణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. శంకరి లక్ష్మి, శంకరి అనంతయ్య దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పవిత్ర కిరీటాన్ని సమర్పించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ కిరీట సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయానికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ శంకరి లక్ష్మి--అనంతయ్య దంపతులను దేవస్థాన కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వామివారి ప్రసాదం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి గోపన్నపల్లి తండాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ విరాంజనేయ స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు, భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు, శంకరి లక్ష్మి--అనంతయ్య కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యమకారుల కోసమే భూ పోరాటం -టీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్



పెద్దపల్లి, జూన్ 30: (లోకల్ గైడ్ )తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసమే జూలై 2న ఉప్పల్ బగాయత్‌లో టీఆర్ఎస్ భూ పోరాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఉద్యమకారులంతా భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న "చలో ఉప్పల్ బగాయత్" కార్యక్రమానికి ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవితక్క నాయకత్వంలో ఉద్యమకారులకు 250 గజాల స్థలం, నెలకు రూ. 25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు, వివిధ సంక్షేమ పథకాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ భూ పోరాటం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూ పంపిణీ పోరాటాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున ఉప్పల్ బగాయత్‌కు తరలిరావాలని సలేంద్ర కొమురయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొంగోని శంకరయ్య గౌడ్, మల్యాల కరుణాకర్, బొంకూరి సుభాష్, దేవనంది లక్ష్మయ్య, సీహెచ్ హనుమాన్లు, కల్వల రవీందర్, గంధం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్

**ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి**

**సాయి కృష్ణ బ్లాంకెట్ హాల్లోఫరూక్ నగర్ మండల బిఎల్ఏలు, ముఖ్య కార్యకర్తల సమావేశం**





( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంపై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలోని సాయి కృష్ణ బ్లాంకెట్ హాల్లో బీఎల్ఏలు, ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన సర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు. ఓటర్ల వివరాల పరిశీలన, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని, అసలైన ఓటర్లకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీఎల్ఏలపై పూర్తి బాధ్యత ఉందని, ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఫరూక్‌నగర్ మండల సర్ కార్యక్రమ ఇన్‌చార్జిలు బాదేపల్లి సిద్ధార్థ, కరుణాకర్, జితేందర్ పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాయక్, సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, మండల సంఘం అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, నెహ్రూ నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన 61 మంది బీఎల్ఏలు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై సర్ ప్రక్రియ విజయవంతానికి కృషి చేయాలని సంకల్పించారు..

# గర్భిణీ స్త్రీలకు విశ్వహితసేవ ట్రస్ట్ బాసట -పేదలకు ఉచితంగా ప్రసూతి సేవలు.. -పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజాసింగ్..



పెద్దపల్లి , జూన్ 30:(లోకల్ గైడ్ )సమాజంలో ప్రతి గర్భిణీకి నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉండటం అత్యవసరమని గోషామహల్ ఎమ్మెల్యే టైగర్ రాజాసింగ్ అన్నారు. విశ్వహిందూ పరిషత్ సారథ్యంలోని విశ్వహిత సేవా ట్రస్ట్, ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రసూతి సేవలు (డెలివరీ) సదుపాయాన్ని అందించే ప్రచార పోస్టరును ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా ప్రజలకు ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ తీసుకున్న నిర్ణయం గొప్పవరమని ఆనందం వ్యక్తం చేశారు. వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టిన ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్ మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా విశ్వహితసేవ ట్రస్ట్, ప్రియాంక మెటర్నిటీ క్లినిక్ ఉచిత ప్రసూతి సేవలను అందిస్తాయని తెలిపారు. అత్యంత ఖరీదుతో కూడిన డెలివరీ ప్రక్రియను పూర్తి ఉచితంగా అందించనున్నట్లు వివరించారు. అదేవిధంగా పుట్టిన శిశువు ఆరోగ్య పరిరక్షణకు సైతం ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. వైద్యసేవలు కావల్సిన గర్భిణీ స్త్రీలు 9492202108 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చునని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో విశ్వహిందూ పరిషత్ నేతలు, ట్రస్ట్ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ దేవత ఆశీస్సులతో ముందుకు సాగుదాం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

**దూసకల్ గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య శ్రీ గడ్డ మైసమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవం**



(లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో బాగం కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ గడ్డ మైసమ్మ దేవాలయం పునః ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆలయాలు గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను, భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తాయని అన్నారు. ఆలయ నిర్మాణం, పునః ప్రతిష్ట కోసం కృషి చేసిన బాగం కృష్ణయ్య యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించి, గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భాగం కుమార్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు చాట్ల రమేష్, పాపయ్య యాదవ్, బాలు, కావలి అశోక్ యాదవ్, శివ కుమార్, కె. విష్ణు, కుమ్మరి రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, బి. నర్సింలు, మల్లెల రవి, శంకరయ్య యాదవ్, శివ, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సీపీగా ఎన్.శ్వేత



హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్గా పనిచేస్తున్న సన్ ప్రీత్ సింగ్ సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో 2012 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేతను వరంగల్ కు కొత్త సీపీగా నియమించారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్ నార్త్ రేంజ్ జాయింట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు...

## కొత్త క్యాబినెట్‌లో అమిత్ షాకు కీలక బాధ్యతలు?




న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గంలో త్వరలో జరగబోయే విస్తరణలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాత్ర మరింత కీలకం కానున్నదనే చర్చ జోరందుకుంది. 2019 మే 30న తొలిసారి హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అమిత్ షా, 2025 ఆగస్టులో లాల్ కృష్ణ అద్వానీ పేరిట ఉన్న 2,256 రోజుల రికార్డును అధిగమించి, భారత చరిత్రలోనే అత్యంత సుదీర్ఘకాలం పనిచేసిన హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందుగా చేపడుతున్న ఈ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో, పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కొత్త తరాన్ని ప్రోత్సహించే యోచనలో బీజేపీ అధిష్ఠానం ఉండగా.. అమిత్ షా సాధించిన పరిపాలనా విజయాల కారణంగా ఆయన రాజకీయ ప్రాధాన్యత మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. అమిత్ షా తన ఏడేళ్ల హోంమంత్రిత్వ కాలంలో దేశ భద్రత, రాజకీయ వ్యూహాల్లో ఎన్నో కీలక మైలురాళ్లను అధిగమించారు. 2019లో జమ్మూ కాశ్మీర్ నుండి ఆర్టికల్ 370, 35ఏ రద్దు చేయడం, పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) ఆమోదం, 2023లో కొత్త నేర చట్టాలను తీసుకురావడం వంటివి ఆయన కెరీర్‌లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈశాన్య రాష్ట్రాలలో శాంతి స్థాపన కోసం 12కు పైగా చారిత్రాత్మక ఒప్పందాల ద్వారా దాదాపు 11,000 మంది తీవ్రవాదులను ప్రధాన స్రవంతిలోకి అమిత్ షా తీసుకువచ్చారు. అలాగే, 2026 మార్చి నాటికి దేశాన్ని నక్సలిజం నుండి విముక్తి చేశారు. రాజకీయ చాణక్యుడిగా పేరొందిన అమిత్ షా, ఎంపీగా తన సొంత నియోజకవర్గమైన గాంధీనగర్‌లో నిరంతరం పర్యటిస్తూనే, పార్టీ మేనేజ్‌మెంట్‌లో సునీల్ బన్సల్, వినోద్ తావ్డే వంటి నేతలను తీర్చిదిద్దారు. 2026 మే నెలలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత, బంగ్లాదేశ్ నుండి వచ్చే చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దులో ఫెన్సింగ్ పనులను వేగవంతం చేశారు. అలాగే, 2026 జూన్‌లో హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల మధ్య చారిత్రాత్మక 'యమునా జలాల ఒప్పందం కుదర్చడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఈ బయోడేటా ఆధారంగానే మోదీ క్యాబినెట్‌లో ఆయనకు మరింత పెద్ద పీట వేసే అవకాశాలు కనిపిస్తున్నాయని నిపుణులు అంటున్నారు.ం

## 'వైఎస్ జగన్ పాదయాత్ర మొదలైతే.. కూటమి అంతిమ యాత్ర మొదలైనట్లే'



అమరావతి: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర మొదలైతే..కూటమి అంతిమ యాత్ర మొదలైనట్లేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. మేకప్ మంత్రి అంటూ తాను చేసిన కామెంట్స్‌కు మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చినట్లు తెలిపారు. మంగళవారం మహిళా కమిషన్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నేను మహిళలను అవమానించానని టీడీపీ నాపై తప్పుడు ప్రచారం చేసింది. నేను చేసిన కామెంట్ పొలిటికల్ సెటైర్ మాత్రమే. హోంమంత్రి అనిత మా పార్టీ నేతలపై అనేకసార్లు ఇష్టానుసారం మాట్లాడారు. వ్యవస్థలపై గౌరవంతోనే విచారణకు హాజరయ్యాను. నేను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నానని మహిళా కమిషన్‌కు చెప్పాను.టీడీపీ, కూటమి నేతలు ఊహించున్నవాటికి సమధానం చెప్పాల్సిన అవసరం లేదు. రాజకీయంగా మీరు వంద అంటున్నారు.. మేం ఒక్కటంటే బాధ వచ్చిందా..?. రాష్ట్రంలో మహిళలు,చిన్నారులపై హత్యలు, అత్యాచారాలపై హోంశాఖ ఎందుకు మాట్లాడటం లేదు. సాయికృష్ణ తల్లి బూడిద కోసం బాధపడుతుంటే ఎందుకు స్పందించరు. ఉప్పాల హారికపై దాడి జరిగితే ఎందుకు స్పందించరు?. జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దారుణాలపై ఎందుకు మాట్లాడరు..?.డిప్యూటీ స్పీకర్ మాటలు చూస్తుంటే ఇప్పుడున్న హోంమంత్రి పనికి రారా అనిపిస్తోంది. మహిళలపై దాడులు జరుగుతుంటే స్పందించని హోంమంత్రి పదవి ఉంటే ఎంత?.. ఊడితే ఎంత..? అని మండిపడ్డారు.మహిళలపై నాకు అపారమైన గౌరవం ఉంది. వైఎస్ జగన్ పాదయాత్ర మొదలైతే.. కూటమి అంతిమ యాత్ర మొదలైనట్లే.కూటమి నేతలకు మహిళలంటే గౌరవం లేదన్నారు.

## దేవుడంటే భక్తిలేని వ్యక్తి చంద్రబాబు.. అందుకే ఇలా..



తిరుపతి: దేవుడంటే భక్తిలేని వ్యక్తి చంద్రబాబు అంటూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. గతంలో తాము వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తో మాట??లాడి మల్లన్న కొండ మీద మైనింగ్ అనుమతులు రద్దు చేయించామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మైనింగ్ అనుమతులన్నీ నిలిపేశామని చెప్పారు. 2015లో చంద్రబాబు స్వయంగా లైసెన్సులు ఇచ్చారని అన్నారు. చంద్రబాబు ఎప్పుడు వచ్చినా దేవాలయాల ఆస్తులపై కన్ను వేస్తారని ఆరోపించారు. తిరుపతిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... "మల్లయ్య కొండలో ఇనుప ఖనిజం దోపిడీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పుడు భక్తుల మనోభావాలు దెబ్బ తినడంతో ఆ పాపాన్ని వైసీపీ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 20 కోట్ల రూపాయలు మల్లయ్య కొండ అభివృద్ధికి కృషి చేసింది. టీడీపీ పాలనలో ఒక్క పైసా అభివృద్ధి ఎందుకు చేయలేదు? గతంలో కాలిబాట కూడా సరిగ్గా లేని పరిస్థితి నుంచి ఆలయ జీర్ణోద్ధరణ చేసి, రోడ్లు వేసి, విద్యుత్ సరఫరా, మంచినీరు, ఇతర సదుపాయాలు అందించింది వైఎస్సార్సీపీ ప్రభుత్వం. 2022లో ఎర్రకొండలో మైనింగ్ కు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు వచ్చిన మాట వాస్తవమే. అయినా కూడా భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఎర్రకొండలో మైనింగ్ అనుమతులు ఉన్నా కూడా మేము ఆ ప్రక్రియ కొనసాగించలేదు. అనుమతులు వచ్చినా మైనింగ్ చేయకూడదు అని నిర్ణయించాం, పూర్తి గా నిలిపివేశాం. కానీ మేం ఆపేసిన ఎర్రకొండ అనుమతులు చూపించి, ఏకంగా ఆ శివుడు కొలువై ఉన్న సాధు కొండ, శివపురం లో మైనింగ్ కు కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. సాధు కొండలో మైనింగ్ గురించి 2004 జనవరి 1 నుంచి జియోమైసూర్ సర్వీసెస్ అనే సంస్థ ప్రభుత్వంతో అనేకమార్లు సంప్రదింపులు జరిపింది. అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే. ఆ తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సార్లు మళ్లీ జియో మైసూర్ సంస్థ అనేక లేఖలు ప్రభుత్వానికి రాసింది. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తంబళ్లపల్లె స్థానిక ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆ ప్రాంతంలో మైనింగ్ జరిగితే ప్రజలతో పాటుగా తాను వ్యతిరేకిస్తాను అని స్వయంగా అప్పటి మైనింగ్ మంత్రి గల్లా అరుణ కుమారి కి చెప్పారు. ఈ విషయం నేను చెప్పట్లేదు..... స్వయంగా గల్లా అరుణ కుమారి ఈ అంశాన్ని ఆమె పుస్తకంలో రాసుకున్నారు. 2015లో ప్రాస్పెక్టింగ్ లైసెన్స్.... అంటే ఖనిజాలు గుర్తించేందుకు లైసెన్స్ ఇచ్చారు. అప్పుడు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే. సాధుకొండకు కూటమి ప్రభుత్వం 2025 నవంబర్ 27న టెండర్ పిలిచింది. ఏపీఎండీసీ దాఖలు చేసిన టెండర్ కు ప్రిఫర్ బిడ్డర్ కింద 900 హెక్టార్లలో ఈ ఏడాది ఏప్రిల్ 23న ఎల్.సి జారీ ఎలా చేశారు? శివపురంలో 626 హెక్టార్లలో మైనింగ్ కోసం 2025 ఫిబ్రవరి 27, సెప్టెంబర్ 4న ఉన్నత స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించి కూటమి ప్రభుత్వమే" అని చెప్పారు.

### దొంగే 'దొంగ దొంగ..' అన్నట్లు ఉంది..

దొంగే దొంగ దొంగ అన్నట్టుగా చంద్రబాబు నాయుడి ప్రభుత్వం మైనింగ్ కు పూనుకుని మాపై విమర్శలు చేస్తుందని పెద్దిరెడ్డి విమర్శించారు . "తిరుమల 7 కొండలు లానే మల్లయ్య కొండ మూడు కొండలు పవిత్రమైనవి. మల్లయ్య కొండ జోలికి వెళితే భక్తులు ఊరుకోరు. రాష్ట్రంలో మామిడి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో ఒక్క కేంద్రం మంత్రి ఉన్నా అక్కడ మామిడికి 17 రూపాయల మద్దతు ధర ఉంది. చంద్రబాబుకు రైతులు అంటే ఎప్పుడూ ఇష్టం లేదు. రాష్ట్రంలో పాలన లేదు, కేవలం కేసులు పెట్టడం, టార్చర్ చేయడం, గోర్లు పీకేయడం, చంపేయడమే జరుగుతుంది" అని విమర్శించారు.

# మహాప్రయాణం



క్రీస్తు పూర్వం 8వ శతాబ్దానికి చెందిన గ్రీకు అంధకవి హోమర్ సృజనగా చెప్పే రెండు ఇతిహాస కావ్యాలు-- ఇలియడ్, ఒడిస్సీ. ఇవి పాశ్చాత్య ప్రపంచానికి మన రామాయణ, మహాభారతాల్లాంటివి. పైగా కొనసాగింపు కథలు. ట్రోజన్ యుద్ధం, హెలెన్--పారిస్ ప్రేమ, హెక్టర్ త్యాగం, అకిలీస్ పరాక్రమం, రక్తపాతం, వినాశనాన్ని ఇలియడ్ చూపిస్తే... ఆ యుద్ధం ముగిసిన తర్వాతి కథను ఒడిస్సీ చెప్తుంది. పదేళ్లపాటు జరిగిన ఆ యుద్ధంలో గెలిచిన గ్రీకు వీరుడు, ఇతకా రాజు అయిన ఒడిస్సీస్ (దీన్నే లాటిన్‌లో ఉలిసేస్ అని ఉచ్చరిస్తారు) తిరిగి తన భార్య పెనలోపి, కొడుకు తలామకస్ దగ్గరికి చేరుకోవడానికి పదేళ్లపాటు పడిన కష్టాలే ఈ కావ్యం. ఆ కష్టాల్లో కొన్ని విధివిలాసమైతే ఇంకొన్ని స్వయంకృతం. ఇలియడ్ బాహ్య యుద్ధమైతే, ఒడిస్సీ ఒక అంతర్మథనం. 'ధైర్యంగా ఉండు నా హృదయమా; నేనొక సైనికుడిని; ఇంతకంటే ఘోరమైన దృశ్యాలనే నేను చూశాను.' 'దేవుళ్లు మానవులకు కష్టాలను ఇస్తారు, తద్వారా రాబోయే తరాలకు చెప్పుకో వడానికి ఒక కథ మిగులుతుంది' అంటాడు హోమర్. ఒక నాయకుడు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, తనను తాను తెలుసుకుంటూ గమ్యాన్ని చేరడం అనే ఇతివృత్తానికి ఒడిస్సీ శ్రేష్ఠమైన నమూనా. ఒడిస్సీస్ కేవలం శారీరక బలం గలవాడే కాదు, దుర్భేధ్య మైన ట్రాయ్‌ని, కొయ్యగుర్రం (ట్రోజన్ హార్స్) పొట్టలో సైనికులను రహస్యంగా పంపి, జిత్తులతో గెలిచినవాడు. అకిలీస్ శౌర్యం కోసం బతికితే, ఒడిస్సీస్‌కు బతకడమే ప్రధానం. వరాలు, శాపాలు, మాయలు, మంత్రాలతో సాగినప్పటికీ ఒడిస్సీలోని పాత్రలు కేవలం పురాణ బొమ్మలు కావు, అవి మానవ నైజానికి ప్రతీకలు. ఇందులో ఒంటికన్ను రాక్షసుడు పాలిఫేమస్ మన బకాసురుడిని గుర్తుకుతెస్తాడు. కొడుకు పసివాడుగా ఉన్నప్పుడు యుద్ధానికి వెళ్లిపోయిన భర్త కోసం ఇరవై ఏళ్లు వేచి చూసే పెనలోపి పాత్రలో లక్ష్మణుడి భార్య ఊర్మిళను పోల్చుకోవచ్చు. తండ్రి పెంపకం కరవైనప్పటికీ, తల్లికి తోడుగా నిలిచి, చివరకు తండ్రితో కలిసి శత్రుసంహారం చేసే మంచి కొడుకు పాత్ర తలామకస్‌ది. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ ఒడిస్సీస్ లాంటివాళ్లే. ఆధునిక మానవుడు కెరీర్ అనే సంద్రంలో చిక్కుకుని, ఇంటి (ప్రశాంతత) కోసం వెతుక్కుంటున్నాడు. ఇప్పటికీ ఒడిస్సీ ప్రాసంగితకు అదే కారణం. 'ఒక మనిషికి తన సొంత దేశం, తన తల్లిదండ్రుల కంటే మధురమైనది ఏదీ లేదు. పరాయి దేశంలో, కన్నవారికి దూరంగా ఎంతటి విలాసవంతమైన భవనంలో నివసించినప్పటికీ అవి దీనికి సాటిరావు'. ఒడిస్సీకి ఆంగ్లంలోనే అరవైకి పైగా అనువాదాలు వచ్చాయని ఒక లెక్క. దాన్ని ప్రేరణగా తీసుకుని వచ్చిన సృజన మరింత విస్తారమైనది. జేమ్స్ జాయిస్ రాసిన చైతన్య స్రవంతి నవల 'ఉలిసేస్' మామూలు మనుషుల మహాప్రస్థానాన్ని చెబుతుంది. 'భువన సుందరి'గా ఇలియడ్, 'రూపధరుడి యాత్రలు'గా ఒడిస్సీ తెలుగులోకీ వచ్చాయి. తాజాగా ఒడిస్సీని తెలుగు పాఠకులకు చేరువ చేయడానికి వేమూరి వేంకటేశ్వర రావు, వెంకట్ సిద్ధారెడ్డి కూడా ప్రయత్నించారు. ఒడిస్సీ, ఇలియడ్ ఇంతకుముందు చాలాసార్లు తెరకెక్కాయి. ఎన్నిసార్లయినా అంతే ఆసక్తిని పుట్టించాయి. ఈ కాలపు వండర్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ లాంటివాడు దీనిమీద ఆసక్తి కనబరచాడంటే, ప్రపంచం అంతకంటే అమితాసక్తితో జూలై 17న విడుదల కానున్న హాలీవుడ్ ఒడిస్సీ కోసం ఎదురుచూస్తోంది. 'ఇంటర్‌స్టెల్లార్'లో అంతరిక్ష ప్రయాణాన్నీ, 'ఇన్సెప్షన్'లో కలల ప్రయాణాన్నీ చూపించిన నోలన్‌కు ఒడిస్సీకంటే నప్పే కథ మరొకటి ఉండదు. స్థలకాలాలతో ముడిపెట్టి దీన్ని ఎలా చూపిస్తాడనే కుతూహలం అంతటా నెలకొంది. ఇలియడ్ ఆధారంగా వచ్చిన ట్రాయ్ (2004) సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం నోలన్‌కు వచ్చిందట. కానీ అది కుదరలేదు. మళ్లీ ఇరవై ఏళ్ల తర్వాత ఆయన ఒడిస్సీ రూపంలో హోమర్‌కు దగ్గరయ్యాడు. తప్పిపోయిన ఇంటికి ఒడిస్సీస్ 20 ఏళ్ల తర్వాత చేరుకున్నట్టే, నోలన్ కూడా తనకు ఇష్టమైన ఈ సబ్జెక్టును చేపట్టడానికి 20 ఏళ్లు పట్టింది. ఆలస్యం అవడం అంటే ఒడిస్సీస్‌లా వయసు పెరగడమే; అంటే మరింత పైచూపుతో జీవితాన్ని చూడగలిగే పరిణతి రావడమే!

# 30 నెలల్లో రైతు సంక్షేమానికి రూ.1.75 లక్షల కోట్ల వ్యయం వెచ్చించాం

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



గచ్చిబౌలిలోని శిల్పకళా వేదికలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి.








రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 30 నెలల కాలంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాలకు రైతు భరోసా నిధులు జమ చేసే ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక కీలక నిర్ణయాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతు ఆత్మగౌరవంతో వ్యవసాయం చేసుకునే పరిస్థితులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గత రెండున్నరేళ్లలో వ్యవసాయం, సాగునీరు, ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం, పంటల కొనుగోళ్లు, రైతు బీమా తదితర కార్యక్రమాల కోసం సుమారు రూ.1.75 లక్షల కోట్లను ప్రభుత్వం వెచ్చించిందని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజలకు రైతాంగానికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. రైతు రుణభారాన్ని తగ్గించేందుకు రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసి, 25.35 లక్షల మంది రైతులకు రూ.20,677 కోట్ల మేర రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ఇది దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచిందన్నారు.రైతు భరోసా పథకం కింద వార్షిక పెట్టుబడి సహాయాన్ని రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని, ఇప్పటికే రూ.27 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. తాజా విడతలో మరో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు సాగు పెట్టుబడి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు.రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కోసం గత 30 నెలల్లో సుమారు రూ.30 వేల కోట్లు వ్యయం చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అదేవిధంగా వరి ధాన్యం కొనుగోళ్లు, రైతు బీమా, సన్న వడ్లకు బోనస్, వ్యవసాయ యాంత్రీకరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారు.గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి గురైనప్పటికీ తమ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తోందన్నారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు, పెన్షన్లు చెల్లించడంతో పాటు సంక్షేమ పథకాలను ఎక్కడా నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు.ధరణి స్థానంలో భూభారతి వ్యవస్థను ప్రవేశపెట్టి రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే చర్యలు చేపట్టామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భూ రికార్డులను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతుల హక్కులను పరిరక్షించే విధంగా కొత్త వ్యవస్థ పనిచేస్తోందన్నారు. ప్రజలకు సులభమైన, పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన, యువతకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల అమలు వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు.వ్యవసాయ రంగంలో మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలని కోరారు. నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాంకేతిక సలహాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, రైతులకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ పాలనకు మూల సూత్రాలని పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని క్రమబద్ధంగా అమలు చేస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ వంటి కార్యక్రమాల ద్వారా రైతాంగానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులకు స్థిరమైన ఆదాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా, పంటల కొనుగోళ్లు, పంటల వైవిధ్యీకరణ, ఆయిల్ పామ్ విస్తరణ, ఎరువుల డిజిటల్ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కేవలం తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్, వరి ధాన్యం కొనుగోళ్లు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. సన్న వరివంగడాలు సాగు చేసే రైతులకు బోనస్ అందజేస్తామని, సాగునీటి వనరులను మరింత బలోపేతం చేసి తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్, బలరాం నాయక్,ప్రభుత్వ విప్ లు, ఎంఎల్ఏలు, ఎంఎల్సీ లు, రాష్ట్ర రైతు సంఘం చైర్మన్ కోదండ రెడ్డి, వివిధ సంస్థల చైర్మన్లు చల్లా నర్సింహారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి చిలుక మధుసూదన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు కిరణ్మయి, చంద్రా రెడ్డి, ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్. ఖమ్మంసంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ఖమ్మం, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంతో పాటు అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత ఆర్ సీఓ లతో హాస్టళ్ల నిర్వహణ, మౌళిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టళ్లలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్,డార్మెటరీ, ఫర్నిచర్, వంటశాల, డైనింగ్ హాల్, భద్రతా ఏర్పాట్లు తదితర సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భవనాల స్థితిని పరిశీలించి, మరమ్మతులు అవసరమైన చోట వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.వసతి గృహాలను అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి లోపాలను వెంటనే గుర్తించి, నివేదిక సమర్పించాలని, తదనుగుణంగా ఆయా సంక్షేమ అధికారులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థకు జీరో విద్యుత్ బిల్లు వచ్చేలా విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కిచెన్, టాయిలెట్ వ్యర్థాలు, మురుగునీటి సమస్యలు తలెత్తకుండా ఇంకుడుగుంతల నిర్మాణాలు చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో పాఠశాలల పరిస్థితులను మెరుగ్గా తీర్చిదిద్దినట్లు, వసతిగృహాల మరమ్మతులకు నిధుల మంజూరికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రతి సంక్షేమ శాఖ లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున అధ్వాన్న స్థితిలో ఉన్న వసతి గృహాన్ని ఎంపికచేసి, పూర్తి స్థాయిలో తీర్చిదిద్దే విధంగా చర్యలకు నిధుల గురించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వర్షాకాలం కావున అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డోర్లు, కిటికీలు వైర్ మెష్ ఏర్పాట్లు, టాయిలెట్లమరమ్మత్తులు, నీటి నిల్వ లేకుండా చర్యలు వెంటనే చేయాలన్నారు. ఆహారం విషయంలో జిల్లాలో ఎక్కడ ఫుడ్ పాయిజన్ సమస్య ఉత్పన్నం కావడానికి వీలులేదని, ఎక్కడైనా సంఘటన జరిగితే కఠినచర్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు దగ్గరలోని వసతి గృహాలను మ్యాపింగ్ చేయాలన్నారు. వసతి గృహాల్లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత గ్రీవెన్స్ లలో అడ్మిషన్లు, బదిలీల కొరకు వచ్చిన దరఖాస్తులకు మిగులు సీట్లలో అవకాశం కల్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా బిసి, సాంఘీక సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, ఆయా శాఖల ఆర్ సీఓ లు, విద్యుత్ శాఖ ఏవో కె. శ్రీధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచాలి ....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచాలని,నకిలీ విత్తనాలని ఎరువులను అరికట్టే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నాయకులు గుమాస ప్రకాష్ అధ్యక్షతన సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి బండారి రవికుమార్ హాజరై మాట్లాడుతు వర్షాలు మొదలైన సందర్భంగా రైతులు చేలకలు దున్నుతు విత్తనాలు వేయడానికి సిద్ధమవుతున్నారని,వ్యవసాయ సహకార కార్యాలయం వద్ద ఎరువులు విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.అదేవిధంగా వరి వడ్లకు సంబంధించి ఐకెపి ద్వారా కొనుగోలు చేసిన బిల్లులు ఇంకా కూడా పెండింగ్లో ఉన్నాయని ఆ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పోడు వ్యవసాయం చేసుకున్న రైతులకు క్రాప్ లోన్లు పోడు పట్టాలు రాని ఆదివాసీలకు వెంటనే పట్టాలి ఇవ్వాలని ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా స్కూల్స్ ప్రారంభమై10రోజులు దాటినా కూడా పాఠ్యపుస్తకాలు పిల్లలకు అందుబాటులో లేకపోవడం అనేక స్కూళ్లలో మౌలిక సౌకర్యాలు కొరత ఉండడం కొన్ని స్కూల్లు ఇటీవల సిపిఎం సర్వే చేసిందని,పిల్లలకు కనీస బాత్రూంలు కూడా సరిపోను లేవని బ్లాక్ బోర్డ్స్ లేవని అందులో రూములలో డోర్లు పెచ్చులూడిపోయి శిథిలావస్థలో ఉన్న స్కూలు కూడా అనేకం ఉన్నాయని వాటి అన్నిటికి ప్రభుత్వం నిధులు కేటాయించి స్కూళ్లను అభివృద్ధి పరచాలని ప్రభుత్వాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఫైళ్ళ ఆశయ,జిల్లా కార్యదర్శి బొడేంకి చందు,జిల్లా వర్గ సభ్యులు కనికరపు అశోక్,ఎర్మ పున్నం,గుమస అశోక్,దుంపల రంజిత్ కుమార్,శ్యామల ఉమారాణి,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ శివనగర్ చెందిన శివరాత్రి వనమాల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది అందుకు అయిన వైద్య ఖర్చుల నిమిత్తం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60000=00 రూపాయలు మంజూరు చేయించి మంగళవారం రోజున అట్టి సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితురాలికి అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఆపద వచ్చిన వెంటనే సహాయం చేసేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు మరి ముఖ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ,నగర కాంగ్రెస్ నాయకులు శ్రీరాం రాజేష్ ,దేవర్ల జంప, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఓటరు జాబితా సవరణ (ఎస్ఐర్) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ....



లోకల్ గైడ్ మాదాపూర్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టలబేగంపేట్ లో మంగళవారం ఇంటింటికి తిరుగుతు ఓటరు నమోదు, సవరణ గణన ఫారాలను అందజేసిన బీఎల్ఓ అధికారులు అనంతరం ఆ పత్రంలో ఉన్న వివరాలను నమోదు చేసి మరుసటి రోజు అందజేయాలని ఓటర్లకు తెలియజేసిన బీఎల్ఎలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒకరు తమ ఓటు హక్కును సరిచూసుకోవాలని, అర్హులైన వారందరు ఓటరుగా నమోదయ్యేలా చూడాలని వారు అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఓటరు జాబితా నమోదు, సవరణ ప్రక్రియ నిర్వహించడంతో స్థానిక పార్టీ నాయకులతో కలిసి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది. ప్రజా స్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైనదని, ప్రతి ఓటరును చైతన్యపరచడం మన బాధ్యత అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఎల్ ఓ లు స్థానికు లు తో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.

# ఏఐసీటియు నుండి ఆటో ట్రాలీ డ్రైవర్స్ నాయకులు కార్యకర్తలు సీఐటీయు లో చేరిక

సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్...వెల్లడి




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూన్30(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లా లోని ఏఐసిటియు ఆటో, అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ నుండి సిఐటియు యూనియన్ లో మంగళవారం జిల్లా నాయకులు కార్యకర్తలు భారీగా చేరడం జరిగిందని తెలిపారు. ఏ ఐ సి టి యుఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు ఎండి మహబూబ్ పాషా వారి కమిటీ సభ్యులైన పలువురు 60 మంది నాయకులు కార్యకర్తలు సీఐటీయూలో చేరారు, మంగళవారం ఉరుసుగుట్ట రోడ్డులో గల రామ సురేందర్ భవన్లో జరిగిన సిఐటియు జిల్లా విస్తృత సమావేశం జిల్లా కోశాధికారి జన్ను ప్రకాష్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిలుగా, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రమేష్ గార్లు మహబూబ్ పాషా వారి నాయకత్వ నికి సిఐటియు కండువాలు కప్పి సీఐటీయులోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది,ఈ సందర్భంగా సిఐటియులో చేరడాన్ని ఎండి మహబూబ్ పాషా వారి నాయకత్వ బృందం సిఐటియు జిందాబాద్ ఆటో డ్రైవర్ల ఐక్యత వర్ధిల్లాలి పోరాడుదాం ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అని నినాదాలు చేస్తూ సిఐటియులో సిఐటియులో చేరడంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అరూరి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రమేష్ లు మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా దేశంలో రాష్ట్రంలో ట్రాన్స్పోర్ట్ రంగంపై తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నదని భారత దేశ వ్యాప్తంగా దేశ ఆర్థిక అభివృద్ధి లో ట్రాన్స్పోర్ట్ రంగం ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందని అలాంటి రంగాన్ని పూర్తిగా కార్పోరేట్ కంపెనీల చేతిలో పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని అందుకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారు ఈ సందర్భంగా ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 12,000 అభివృద్ధి కల్పిస్తానని వాగ్దానం చేసి ఇప్పటికీ అమలు చేయడం లేదని అదేవిధంగా ఇప్పటికీ దేశవ్యాప్తంగా పెరిగిన ధరల వల్ల పెట్రోలు డీజీలు గ్యాస్ రేట్లు 18 సార్లు పెంచారని, ఈ పరిస్థితులలో ఆటోలు నడిపే వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఒకపక్క ఫ్రీ బస్సు ప్రభావం, మరోపక్క పెరిగిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు ప్రభావంతో ఆటోలు నడపలేక అప్పుల పాలవుతున్నారు, అలాంటి పరిస్థితులలో ఆటో డ్రైవర్లు ఫైనాన్స్ చిట్టీలను ఆశ్రయిస్తూ అప్పుల తీర్చలేక అనేక అవస్థలు పడుతున్నారు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల వేధింపులు, ఆన్లైన్ ఫైన్ లు విపరీతంగా వేస్తున్నారని, ఇటీవల ఆన్లైన్ల ద్వార ర్యాపిడో,ఓలా, ఉబర్ లాంటి కార్పొరేట్ సంస్థలు ఆటో డ్రైవర్ల ను ముక్కు పిండి సొమ్ము చేసుకుంటున్నవి. ఇలాంటి సర్వీసులకు ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి ఆటో డ్రైవర్లను అన్యాయం చేసిందని దానివల్ల ప్రైవేట్ కంపెనీలకే అత్యధిక లాభాలు వస్తున్నాయని ఈ యాప్ల ద్వారా కంపెనీలకు కేవలం కమ్యూనికేషన్ చేస్తు కమిషన్లు భారీగా దండుకుంటున్నారనీ, ఆటో డ్రైవర్లకు మాత్రం తీవ్రమైన అన్యాయం, దోపిడి గురవుతున్నారని నేనే పద్యంలో ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించుకున్న కేంద్ర ప్రభుత్వం ప్రచార వినబడుతున్నదని తక్షణమే ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లకు తగిన విధంగా ఆదుకోవాలని, లేనిపక్షంలో ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు రానున్న రోజులలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎండి మహబూబ్ బాషా మాట్లాడుతూ సిఐటియు కార్మిక పక్షాన నిలిచి నిరంతరం పోరాటాలు చేస్తుందని దేశవ్యాప్తంగా కార్మిక ఐక్యత కోసం, పాలకుల విధానాలను ఎండగట్టడం కోసం చేస్తున్న కృషి కి ఆకర్షితులై తిరిగి తన మాతృ సంస్థ సిఐటియులో చేరడం జరిగిందని తెలిపారు,సీఐటీయూలో చేరిన వారిలో ఎండి మహబూబ్ పాషా జిల్లా కార్యదర్శి ఎఐసిటియు, వరంగల్ జిల్లా ఆటో రంగం విభాగం నుండి ఎస్.కె మదర్ ఎస్ కె లతీఫ్ రాందేవ్ గాంధీ జానీ దేవేందర్ ఎంఏ సలాం దస్తగిరి ఎస్ డి బాబా సదానందం పాష గౌస్ మహబూబ్ అంకుష్ రహమతుల్లా తదితరులు చేరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సింగారపు కృష్ణ, పులిమాటి శివ తదితరులు పాల్గొన్నారు

## యూరియా యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా యూరియా సరఫరా...


జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు.. వానాకాలం పంటసాగు కు కావలసిన యూరియా కు కొరత లేదు



లోకల్ గైడ్. చింతకాని చింతకాని మండలంలోని ఎరువుల గోడౌన్లు, విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ఖమ్మం, జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లలో, సేల్ పాయింట్లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాకు 18832.34 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోగా, పాత నిల్వలను కలుపుకొని 24903.7 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో వచ్చిందన్నారు. ఇప్పటి వరకు 6071.13 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకం అయినట్లు కలెక్టర్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం లోని నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల గిడ్డంగులు, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్లలో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఎరువుల బస్తాలు వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు, ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను వ్యవసాయశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా బుకింగ్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా రైతుల మొబైల్ ఫోన్ లో పరిశీలన చేసి యాప్ వల్ల సమకూరే ప్రయోజనాలను రైతులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, యూరియ లభ్యత పై రైతులు ఆందోళనకు గురి కావద్దని సూచించారు. మన రాష్ట్రంలో అమలు అవుతున్న యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఎరువుల పంపిణీ కోసం అమలు చేస్తున్నాయని, ఈ యాప్ వల్ల ఎలాంటి నష్టం లేదని, గత రబీ సీజన్లో కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఎరువులు పక్కదారి పట్టకుండా, పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా యూరియా పంపిణీకి బుకింగ్ యాప్ దోహదపడుతుందని, దీని విషయంలో రైతులు అపోహలకు గురి కావద్దని సూచించారు. జిల్లాతో పాటు మీ మండలంలో ఉన్న స్టాక్ వివరాలు కూడా యాప్ లో తెలుస్తాయని తెలిపారు. అదేవిధంగా యూరియా కు ప్రత్యామ్నాయ గా నానో యూరియా వాడకం వల్ల కలిగే లాభాలపై రైతులకు అవగాహన ఉండాలన్నారు. ప్రయోగాత్మకంగా కొంత పరిమాణంలో నానో యూరియాను వినియోగించి ఫలితాలను స్వయంగా పరిశీలించాలని రైతులకు సూచించారు. రైతులను నానో యూరియా కొనాలని డీలర్లు, బలవంతం చేయవద్దని, వారు కోరిన ఎరువులు మాత్రమే అందించాలని, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు పంటల అవసరంమేరకు మాత్రమే మోతాదుకు మించకుండా ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించే విధంగా, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గంగాధర్, చింతకాని మండల తహసీల్దార్ కిలారి బాబ్జీ, ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నార.

## గిరిజన యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం...జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి. సంగీత



పెద్దపల్లి ,జూన్ 30:(లోకల్ గైడ్ )తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 'ట్రైకార్' ఆధ్వర్యంలో, పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన, ఉత్సాహవంతులైన నిరుద్యోగ షెడ్యూల్డ్ తెగల యువతీ, యువకులకు పూర్తి సబ్సిడీతో కూడిన నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా వివిధ రంగాలలో ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను లాజిస్టిక్స్, టెలికాం రంగాలు,వ్యవసాయ రంగం ,దుస్తుల తయారీ, గృహోపకరణ రంగం, అందం , సంరక్షణ, రంగంఆటోమేటిక్, ఎలక్ట్రానిక్స్, హెల్త్ కేర్ ,రిటైల్, టూరిజం, హాస్పిటాలిటీ శిక్షణ అందించడం జరుగుతుందని, శిక్షణ పొందిన వారికి స్థిరమైన ఉపాధి పొందేలా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, జిల్లాలోని ఆసక్తి గల గిరిజన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణకు సంబంధించిన దరఖాస్తు ఫారమ్స్ కరీంనగర్లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, ఇతర వివరాలకు 9441174822 నంబర్ను సంప్రదించాలని గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# రైతు భరోసా పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



కామారెడ్డి జూన్ 30 (లోకల్ గైడ్) జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రామారెడ్డి మండలం లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, రైతులకు పెట్టుబడి




వ్యయభారం తగ్గించడం, సాగుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రైతు భరోసా పథకాన్ని ప్రారంభించడం రైతాంగానికి శుభపరిణామమని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సాయం జమ చేయడం వల్ల పారదర్శకతతో పాటు సకాలంలో పెట్టుబడి అందే అవకాశం కలుగుతుందని తెలిపారు.జిల్లాలో 2025--26 వానాకాలం సీజన్లో 10,851 మంది రైతులకు రూ.9,35,33,533 రైతు భరోసా నిధులు జమయ్యాయని, అలాగే 2025--26 యాసంగి సీజన్లో 10,950 మంది రైతులకు రూ.7,34,81,576 ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు.రెండు ఎకరాలు ఉన్న వారికి రైతుల ఖాతాలో ఇప్పుడు జమ అవుతాయని, మిగితా 9 రోజుల్లో జమ అవుతాయని అన్నారు.అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు రైతు భరోసా సాయం అందేలా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తులు, అర్హతల పరిశీలన, నిధుల జమ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ చీఎ గిరి, డిప్యూటీ ట్రయిని కలెక్టర్ రవితేజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుప్రవీణ్ గౌడ్, రామారెడ్డి సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, ఎంఈఓ ఆనంద్ రావు, ఏడిఏ సుధా మాధూరి, డి ఈ ఓ మోహన్, తహసీల్దార్ సుమలత, మండల వ్యవసాయ అధికారి భాను శ్రీ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం: వ్యవసాయాన్ని పండుగగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది :

హైదరాబాద్ శిల్పకళా వేదికగా రైతు భరోసా నిధులను విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

---వనపర్తి జిల్లా చిమనగుంటపల్లి రైతు వేదికలో రైతులతో కలిసి రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జూన్ 30:వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.వానాకాలం సీజన్కు సంబంధించి రైతు భరోసా నిధుల



విడుదల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర మంత్రులతో కలిసి ప్రారంభించారు. తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్ల పంపిణీలో భాగంగా తొలి విడతగా రెండు ఎకరాల లోపు భూమి కలిగిన రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2,482 కోట్ల పెట్టుబడి సాయాన్ని జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా వనపర్తి మండలం చిమనగుంటపల్లి రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, "రైతు భరోసా" పథకం రైతులకు నిజమైన భరోసా కల్పిస్తోందన్నారు. రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 73.32 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుండగా, తొలి విడతలో రెండు ఎకరాల వరకు భూమి కలిగిన 41.37 లక్షల మంది రైతులకు రూ.2,482 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. గత 30 నెలలుగా రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేశామని, రుణమాఫీ చేశామని తెలిపారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఎల్నినో ప్రభావం వల్ల ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగును తగ్గించి, మెట్ట పంటల సాగుపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు. వ్యవసాయం దండగ కాదని, పండుగగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సాగు పనులు ప్రారంభమయ్యే సమయానికే రైతు భరోసా సాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, ఇతర అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీల లెక్కింపు రామల సునీతకార్యనిర్వహణ అధికారి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్30(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచినశ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీల లెక్కింపు జరుపగారూ।। 85,03,997=00 (అక్షరాల ఎనభై ఐదు లక్షల మూడు వేల తొమ్మిది వందల తొంభై ఏడు రూపాయలు) ఆదాయం సమకూరింది అన్నారు. అట్టి ఆదాయము యూనియన్ బ్యాంక్, కె.ఎం.సి బ్రాంచినందు జమచేయనైనదని తెలిపారు. విదేశీ కరెన్సీ 200



యూ.ఎస్.ఏ డాలర్లు, 260 కెనడా డాలర్లు, 30 యూ.ఏ.ఈ దిరమ్స్, 30 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ పౌండ్స్, 300 సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్ కరెన్సీ మరియు 2 సింగపూర్ డాలర్లు లభించాయని అన్నారు. హుండీలో వెళ్ళినటువంటి మిశ్రమ బంగారం మరియు వెండి తిరిగి హుండీలో వేయనైనది అన్నారు. ఈ హుండీ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఉపకమీషనర్ కార్యాలయ పర్యవేక్షకులు ఈ. గౌరీశంకర్, దేవాలయ ఈ.ఓ అండ్ ఏ.సి రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు జి. నవీన్ ఆధ్వర్యంలో సభ్యులు 200 మంది, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

స్వానిధి మహోత్సవ్--2026లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్




హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్30(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,వీధి వ్యాపారుల ఆర్థిక స్వావలంబన, జీవనోపాధి భద్రత, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ), పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించిన స్వానిధి మహోత్సవ్--2026 కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వీధి వ్యాపారుల ఆర్థిక ప్రగతి, స్వయం ఉపాధి బలోపేతం, కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలే స్వానిధి మహోత్సవ్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన వీధి వ్యాపారి సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు.జీడబ్ల్యూఎంసీ పరిధిలో వీధి వ్యాపారులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీల సౌకర్యాలు, ఇతర సంక్షేమ పథకాలన్నింటినీ ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది వీధి వ్యాపారులు పాల్గొన్నారని చెప్పారు.పీఎం స్వనిధి పథకం కింద మొదటి, రెండో, మూడో విడత రుణాలను పెద్దఎత్తున అందిస్తున్నామని తెలిపారు.పీఎం స్వానిధి పథకం అమలులో గ్రేటర్ వరంగల్ మూడు విడతలలో రుణాల మంజూరులో దేశంలోనే మొదటి స్థానాన్ని సాధించడం విశేష విజయమని పేర్కొన్నారు. పథకంలో నమోదు కాని అర్హులైన వీధి వ్యాపారులకు ఈ మేళా ద్వారా నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు క్యూఆర్ కోడ్ సదుపాయం, బ్యాంకింగ్ సేవలు, ఆర్థిక సలహాలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు.వీధి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి అవసరమైన ఆర్థిక, సాంకేతిక, డిజిటల్ సేవలను చేరువ చేయడం ద్వారా స్వయం ఉపాధిని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.స్వానిధి మహోత్సవ్‌లో భాగంగా వీధి వ్యాపారులు, వారి కుటుంబ సభ్యులకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆయా పథకాల ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. డిజిటల్ చెల్లింపులను విస్తృతంగా వినియోగిస్తూ ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 48 వేల మంది స్ట్రీట్ వెండర్లు నమోదయ్యారని, కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారికి ఎప్పటికప్పుడు నమోదు అవకాశం కల్పిస్తూ, జాబితాను నిరంతరం నవీకరించాలని అధికారులకు సూచించారు.పీఎం స్వనిధి పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని, మొదటి విడతలో 30 వేల మందికి పైగా, రెండో విడతలో 20 వేల మందికి పైగా, మూడో విడతలో 10--11 వేల మందికి పైగా వీధి వ్యాపారులు రుణాలు పొందారని తెలిపారు. ప్రస్తుతం క్రెడిట్ కార్డుల ద్వారా రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు రుణ సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు.కామన్ ఇంటరెస్ట్ గ్రూప్ (జ×+)లల ఏర్పాటుతో వీధి వ్యాపారులు బ్యాంకుల నుంచి దశలవారీగా రూ.75 వేల నుంచి రూ.3 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందని, ఈ విధానం వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు.అంబెద్కర్ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీధి వ్యాపారులు, మహిళా సంఘాల వివిధ ప్రదర్శన స్టాల్స్‌ను కలెక్టర్ సందర్శించారు. వారు తయారు చేసి విక్రయిస్తున్న వస్తువులు, ఆహార పదార్థాలు, చిరుతిండి ఉత్పత్తులను పరిశీలించి, వాటి తయారీ విధానం, విక్రయాలు, ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఆహార పదార్థాలను రుచి చూసి వారి కృషిని అభినందించారు.కార్యక్రమంలో వీధి వ్యాపారుల పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వీధి వ్యాపారులు పీఎం స్వానిధి పథకం ద్వారా పొందిన ఆర్థిక సహాయం తమ జీవనోపాధికి ఎలా దోహదపడిందో వివరించారు. ఈ పథకం ద్వారా వ్యాపారాన్ని విస్తరించడంతో పాటు ఆదాయం పెరిగిందని, కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని తమ విజయగాథలను పంచుకున్నారు. ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో స్వయం ఉపాధిలో స్థిరపడగలిగామని వారు తెలిపారు.అనంతరం రుణాలు అందించిన బ్యాంకర్లు, వీధి వ్యాపారులకు శాలువలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజేశ్వర్, ఉప కమిషనర్ సమ్మయ్య, ఎల్ డిఎం మహేందర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నవీన్ కుమార్, డి ఎం సి రజిత రాణి, టి ఎం సి లు రమేష్ సంబంధిత అధికారులు, వీధి వ్యాపారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలి

-- షాద్నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వార్డుల బూత్ లో ,ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సందర్శించిన నాయకులు.షాద్‌నగర్ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఓటరు భారత ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ప్రతి గ్రామం, వార్డు, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని, తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారిని కూడా అవగాహన కల్పించి ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, 6వార్డు కౌన్సిలర్ రాజు నాయక్, కిషోర్ యాదవ్, అగ్గనూర్ రవితేజ సురేష్, పరమేశ్వర్, బి ఎల్ వో(దీూ), బి ఎల్ ఏ (దీూా)లు, తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్‌పేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్, ఐపీఎస్ మంగళవారం పెంచికల్‌పేట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు,రికార్డులు,కార్యాలయ నిర్వహణను పరిశీలించారు.స్టేషన్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని,రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు,పెండింగ్ కేసులు,దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి,సీడీ ఫైళ్లు,రౌడీ షీట్లు,సస్పెక్ట్ షీట్లు,బైండోవర్ కేసుల వివరాలను ఎస్సై అనిల్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేసి,నాణ్యమైన దర్యాప్తు ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నేరాల నియంత్రణలో పోలీసులు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని,నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు,బాధితులతో మర్యాదగా వ్యవహరించి,వారి సమస్యలను ఓర్పుతో విని చట్టప్రకారం త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని చెప్పారు.అనంతరం పోలీస్ సిబ్బంది కిట్‌ను పరిశీలించి,వారి శాఖాపరమైన అవసరాలు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.అలాగే వరద సహాయక చర్యల్లో ఉపయోగించే లైఫ్ జాకెట్లు,ఇతర సామగ్రిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వాహిదుద్దీన్,కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమారస్వామి,ఎస్ఐలు సందీప్ కుమార్,రమేష్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డికి ఘన సన్మానం.



లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ :తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం (ఏ ఐ టి యూ సి ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమితులైన వనంపల్లి జైపాల్ రెడ్డిని మున్సిపల్ కార్మికులు శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. మంగళవారం కాటేదాన్ లో ఈ నెల 23, 24 తేదీల్లో మున్సిపల్ సంఘం 4వ మహాసభలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ ప్రాంతానికి చెందిన కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కాటేదాన్ లోని టి.ఎల్.ఎం గార్డెన్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో రాజేంద్ర నగర్ ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి టి ఆనంద్, మున్సిపల్ సంఘ అధ్యక్షులు. వై సాయిలు, కార్యదర్శి, ఏ రాజు, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎస్ ఎఫ్ ఐ బి. మహేందర్, ప్రకాష్, కార్మికులు ఉషారాణి, శ్యామల, రేణుక, కృష్ణ, పెంటయ్య, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సదస్సుకు మెదక్ రైతులు




మెదక్ లోకల్ గైడ్ ప్రతినిధి (జులై 30 ) మెదక్ మండలం పరిధి నుంచి రైతులు శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించనున్న భరోసా సదస్సు కార్యక్రమానికి ఝఝ ప్రవీణ్ మరియు ఖవశీ రాజశేఖర్ గారి ఆధ్వర్యంలోమెదక్ మండలం నుండి దాదాపు యాభై మంది రైతులను వివిధ గ్రామాల నుండి తీసుకొని హైదరాబాద్ శిల్పా కళావేదిక కు తీసుకవెల్లాడం జరిగింది ఈకార్యక్రమంనికి మెదక్ మండల రైతులు గంగన్నగారి మహేందర్ రెడ్డి మంద శ్రీనివాస్ రెడ్డి నందస్ కృష్ణ బోయిని ఆంజనేయులు తో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

## మంచిరేవుల ప్రజా భవన్‌లో ఘనంగా 14,000 ఇందిరమ్మ చీరల పంపిణీ.



లోకల్ గైడ్, రాజేంద్ర నగర్ : మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం మంచిరేవుల ప్రజా భవన్‌లో మహిళలకు 14,000 మందికి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం చేస్తున్న కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలపై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్ -30:లోకల్ గైడ్ :సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంతో పాటు అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత ఆర్ సీఓ లతో హాస్టళ్ల నిర్వహణ, మౌళిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టళ్లలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్,డార్మెటరీ, ఫర్నిచర్, వంటశాల, డైనింగ్ హాల్, భద్రతా ఏర్పాట్లు తదితర సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భవనాల స్థితిని పరిశీలించి, మరమ్మతులు అవసరమైన చోట వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.వసతి గృహాలను అధికారులు



ఆకస్మిక తనిఖీ చేసి లోపాలను వెంటనే గుర్తించి, నివేదిక సమర్పించాలని, తదనుగుణంగా ఆయా సంక్షేమ అధికారులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థకు జీరో విద్యుత్ బిల్లు వచ్చేలా విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కిచెన్, టాయిలెట్ వ్యర్థాలు, మురుగునీటి సమస్యలు తలెత్తకుండా ఇంకుడుగుంతల నిర్మాణాలు చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో పాఠశాలల పరిస్థితులను మెరుగ్గా తీర్చిదిద్దినట్లు, వసతిగృహాల మరమ్మతులకు నిధుల మంజూరికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రతి సంక్షేమ శాఖ లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున అధ్వాన్న స్థితిలో ఉన్న వసతి గృహాన్ని ఎంపికచేసి, పూర్తి స్థాయిలో తీర్చిదిద్దే విధంగా చర్యలకు నిధుల గురించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. వర్షాకాలం కావున అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డోర్లు, కిటికీలు వైర్ మెష్ ఏర్పాట్లు, టాయిలెట్లమరమ్మత్తులు, నీటి నిల్వ లేకుండా చర్యలు వెంటనే చేయాలన్నారు. ఆహారం విషయంలో జిల్లాలో ఎక్కడ ఫుడ్ పాయిజన్ సమస్య ఉత్పన్నం కావడానికి వీలులేదని, ఎక్కడైనా సంఘటన జరిగితే కఠినచర్యలు వుంటాయని కలెక్టర్ అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు దగ్గరలోని వసతి గృహాలను మ్యాపింగ్ చేయాలన్నారు. వసతి గృహల్లో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత గ్రీవెన్స్ లలో అడ్మిషన్లు, బదిలీల కొరకు వచ్చిన దరఖాస్తులకు మిగులు సీట్లలో అవకాశం కల్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా బిసి, సాంఘీక సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ డిడి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, ఆయా శాఖల ఆర్ సీఓ లు, విద్యుత్ శాఖ ఏవో కె. శ్రీధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల పంపిణీ విజయవంతం



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 30 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు బూతు వద్ద వేయించని చిన్నారుల కోసం ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థినిలు, ఎన్ సి సి వాలంటీర్లు మంగళవారం ప్రతి ఇంటిని సందర్శించారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. బూతు వద్ద వేయించని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను పంపిణీ చేశారు. జిల్లాలో మొదటిరోజు మొత్తం1,91,883 అర్హులైన చిన్నారులకు గాను 1,80,596 మంది చిన్నారులకు 94% చిన్నారులకు పోలియో చుక్కలు అందించడం జరిగిందని తెలిపారు.రెండవ రోజు మిగిలిన మొత్తం 11,282 మంది చిన్నారులకు గాను 9264 మంది చిన్నారులకు 99% ఇవ్వడం జరిగిందన్నారు.మూడు రోజులు కలిపి మొత్తం లబ్ధిదారులు 1,91,883 కి గాను 1,92,470 అనగా 100.31% మంది చిన్నారులకు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు . మూడవరోజు శత శాతం పూర్తి చేసి, ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి సహకరించిన వైద్య సిబ్బంది,వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ఆశా కార్యకర్తలు,ఎన్ సి సి, నర్సింగ్ విద్యార్థులకు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థినీల భద్రతకు అండగా షీ టీమ్... మహిళలు,బాలికలు వేధింపులను సహించొద్దు... వెంటనే షీ టీమ్‌ను ఆశ్రయించండి...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సరైన నిర్ణయాల కోసం అవసరమైనప్పుడు ధైర్యంగా "నో" చెప్పడం నేర్చుకోవాలి : మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మంచిర్యాల షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి ఆధ్వర్యంలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్,మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు మహిళలు,విద్యార్థినుల భద్రత, ఆత్మవిశ్వాసం,గౌరవాన్ని పరిరక్షించడమే షీ టీమ్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే భయపడాల్సిన అవసరం లేదని,కేసు నమోదు చేస్తే భవిష్యత్తు దెబ్బతింటుందనే అపోహలను విడిచిపెట్టాలని సూచించారు.మహిళలు,విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా షీ టీమ్ దృష్టికి తీసుకురావాలని కోరారు.షీ టీమ్‌కు ఫిర్యాదు అందిన వెంటనే సభ్యులు బాధితురాలిని గోప్యంగా సంప్రదించి సమస్యను తెలుసుకుని,అవసరమైన విచారణ నిర్వహించి,తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.సామాజిక మాధ్యమాలు,ఫోన్ కాల్స్,సందేశాలు లేదా ప్రత్యక్షంగా ఎలాంటి వేధింపులు ఎదురైనా వాటిని సహించకుండా వెంటనే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు.పోనీలే అనే భావనతో వేధింపులను భరిస్తే అవి మరింత పెరిగే అవకాశం ఉంటుందని,అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోను మౌనంగా ఉండవద్దని విద్యార్థినులకు సూచించారు.విద్యాసంస్థలు,వసతి గృహాలు,నివాస ప్రాంతాలు,ఉద్యోగ ప్రదేశాలు లేదా ప్రయాణ సమయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా షీ టీమ్ సహాయం తీసుకోవాలని,మహిళల భద్రత కోసం షీ టీం 24గంటలు పనిచేసే ప్రత్యేక పోలీసు విభాగమని తెలిపారు.ప్రతి విద్యార్థిని తన సమస్యను తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా షీ టీమ్‌తో వెంటనే పంచుకోవాలని,సమస్యలను దాచిపెట్టకుండా ధైర్యంగా ముందుకు వస్తే పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని పేర్కొన్నారు.విద్యార్థులు జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలంటే అవసరమైనప్పుడు ధైర్యంగా"నో" చెప్పడం నేర్చుకోవాలని డిసిపి సూచించారు.ప్రతి విషయానికీ "ఎస్" చెప్పడం కంటే,తమకు ఇష్టం లేని,భవిష్యత్తుకు హాని కలిగించే విషయాలను ధైర్యంగా తిరస్కరించే వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు.పిల్లలకు చిన్నప్పటి నుండే నో చెప్పే ధైర్యాన్ని పెంపొందించాలని,జీవితంలో అనేక సమస్యలకు మూల కారణం ఇష్టం లేకపోయినా తిరస్కరించలేకపోవడమేనని వివరించారు.ఇతరులను చూసి చదువులు,వృత్తులను ఎంచుకోవడం కంటే,తమ ఆసక్తులు,ప్రతిభ,సామర్థ్యాలను గుర్తించి వాటికి అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు.ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుందని,ఆ ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.భవిష్యత్తులో చదువు,ఉద్యోగం,వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులు,ప్రలోభాల మధ్య సరైన నిర్ణయాలు తీసుకునేందుకు విశ్లేషణాత్మక ఆలోచనతో పాటు అవసరమైనప్పుడు "నో" చెప్పగల ధైర్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.సమస్యలను చూసి భయపడకుండా, ముందుగా వాటిని సరిగా అర్థం చేసుకుని,వాటి మూల కారణాన్ని గుర్తిస్తే పరిష్కారం సులభంగా దొరుకుతుందని తెలిపారు.గణిత సమస్యను పరిష్కరించినట్లే జీవితంలోని ప్రతి సమస్యను ప్రశాంతంగా విశ్లేషించి,సరైన ప్రణాళికతో ముందుకు సాగితే ఏ సవాలునైనా అధిగమించవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ,మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్ఐ ఉషారాణి,కళాశాల వైస్ ప్రిన్సిపల్ అనూష,అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా రైతు భరోసా నిధుల విడుదల

హర్షం వెలిబుచ్చిన అన్నదాతలు

నడిపల్లి రైతు వేదిక నుండి రైతులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 30 : రాష్ట్రంలో అన్నదాతకు ఆర్థిక తోడ్పాటును అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ప్రస్తుత ఖరీఫ్ సీజన్-2026 కు సంబంధించి నిధుల విడుదల కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులను మంగళవారం లాంఛనంగా విడుదల చేశారు. సుమారు 73.32 లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను తొమ్మిది రోజుల వ్యవధిలోనే జమ చేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం సదస్సులో మాట్లాడిన ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వర్చువల్ విధానం ద్వారా జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు వేదికల నుండి రైతులు ఎంతో ఆసక్తితో వీక్షించారు. ఇందులో భాగంగానే డిచ్పల్లి మండలం నడిపల్లి రైతు వేదిక నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి తదితరులు స్థానిక రైతులతో కలిసి పాల్గొన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల రైతులు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. రైతు భరోసా నిధులను విడుదల చేసి ఖరీఫ్ పంటల సాగుకు ప్రభుత్వం భరోసా అందించిందని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\